స్థాపితం 1925 రిజిస్టర్డు నెం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 13 సంచిక: 323 :: హైద్రాబాద్, 25-12-1960 ఆదివారం :: 8 పేజీలు: 10నయాపైసలు

నేపాల్‌లో పరాజిత నాయకుల ప్రభుత్వం

ఖాట్మాండు, డిసెం 24: నేపాల్ రాజు మహేంద్ర ఆధ్వర్యాన మంత్రాంగంలో లోపాలు సవరించేందుకు శాస్త్రాలిక శాసన ప్రభుత్వంగా గత ఎన్నికల్లో ఓడిపోయిన పక్షాల నాయకులంతా కలిసి ప్రయత్నించే అవకాశాలున్నట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు. మొత్తం ఐదుగురు నాయకులు- కె. పి. సింగో, టంకాప్రసాద్ ఆచార్య, ఆర్ ఎస్. శర్మ, డి ఆర్. రెగ్మి, ఐ.మిశ్రాలు- ఎవరూ కోరుకుండానే రాజుకు పరిపాలనా విషయాల్లో కొన్ని సలహాల్ని నేడు అందజేసినట్లు తెలుస్తున్నది. వీరంతా ఎన్నికల్లో కొయిరాలా పక్షంచే ఓడింపబడినవారే.

ఉల్బణము నకు
పెంటజ్ మ్యాజిక్
(రెడ్డో నా లేకుండా)
1. శీఘ్రతరు త్వరగా తగ్గించును.
2. వాడిన తర్వాత గుండెలో నుండి పోటువుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తీసివేయును.
అందరి డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (హైద్రాబాద్)
పోస్టు బాక్స్ నెం: 150
హైద్రాబాద్-1. (ఆం. ప్ర.)

ప్రజాస్వామ్యం పేరుతో సాగే ప్రవర్తనపట్ల ఉపరాష్ట్రపతి విమర్శ

నగరాలు, జిల్లాలకు సీట్ల నిష్పత్తి 3:7

తెలంగాణా ప్రాంతీయ సంఘ నిర్ణయం

హైద్రాబాద్, డిసెం 24

వృత్తివిద్య కళాశాలల్లో హైద్రాబాదు, సికింద్రాబాదు నగర విద్యార్థులకు, జిల్లాలనుండి వచ్చే విద్యార్థులకు 30:70 నిష్పత్తిలో సీట్లను కేటాయించాలని తెలంగాణా ప్రాంతీయ సంఘం నిర్ణయించింది.

ఈ నిర్ణయాన్ని ప్రాంతీయ సంఘంచే పునర్నిర్మింపబడిన ఉపసంఘం ప్రతిపాదనచేసింది.

ఇంకా యీ ఉప సంఘం చేసిన సూచనల్లో వెనుకబడిన, షెడ్యూల్డు కులాలవారికి కూడ వృత్తి కళాశాలల్లో చేర్చుకోటానికి కనీసం నిర్ణయించిన 25 శాతం మార్కుల్లో నైతేనేగాని చేర్చుకొనరాదని, వైస్ - ఛాన్సలర్ సూచించిన ప్రీ-ప్రొఫెషనల్, ప్రొఫెషనల్ కోర్సుల్లో 8 శాతం సీట్లు ఆటలలో గాని లేక యితర వ్యాసంగాలలో నిపుణులకుగాని కేటాయింపునకు కూడ ప్రాంతీయ సంఘం తమ సమ్మతిని తెలిపింది. నగరంలోని ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన ప్రభుత్వోద్యోగుల పిల్లల సీట్లకు ప్రతిగా ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణా విద్యార్థులకు సీట్లను కేటాయించే విధానాన్ని విద్యాశాఖ కార్యదర్శికి నివేదించుకున్నారు.

తెలంగాణా విద్యార్థులు ఆంధ్ర ప్రాంతపు కళాశాలల్లో జేరకోరేవారి నుండి తగురీతిన నెలకు కొంత డబ్బును వారి వద్ద నుండి వెల్లించు కోటానికి ప్రభుత్వానికి యీ సంఘం సిఫార్సు చేసింది.

ఉపకమిటీ సూచించిన సిఫార్సులను ప్రాంతీయ సంఘం ఆమోదించింది. ఆప్షనలు నిబ్బెక్టులలో వచ్చిన మార్కులను బట్టి ప్రొఫెషనలు, ప్రీ-ప్రొఫెషనలు కోర్సులలో విద్యార్థులను చేర్చుకోవాలని తెలియజేశారు.

తెలంగాణా నివాసులై, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టభద్రులైన పోస్టుగ్రాడ్యుయేట్లకు వృత్తికళాశాలల్లో ప్రవేశాన్ని పరిమితం చేయాలన్నారు. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు మొట్టమొదటగా తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులకు ప్రాముఖ్యం యిస్తారని, అప్పటికీ సీట్లు నిండకపోతే ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన వాళ్ళను కూడా చేర్చుకోవలెనని సూచించారు.

విశ్వభారతి ఛాన్సలర్‌గా తిరిగి నెహ్రూ ఎన్నిక

శాంతినికేతన్, డిసెంబర్ 24

విశ్వభారతి విశ్వవిద్యాలయ కోర్టు సమావేశంలో నిన్న ప్రధాని నెహ్రూ ఛాన్సలర్‌గా తిరిగి ఎన్నుకోబడినారు.

శ్రీ నెహ్రూ 1951 లో ఆ విశ్వవిద్యాలయం ప్రారంభించబడినప్పటి నుండి దాని ఛాన్సలర్‌గా ఉన్నారు.

విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. ఆర్. దాస్ అధ్యక్షతలో సమావేశమైన యీ సమావేశము ప్రొ॥ హుమయూన్ కబీర్, శ్రీసుపార్, శ్రీమతి ప్రతిమా టాగూర్ లను కోర్టుకు కోఆప్టు చేసుకొన్నది.

మద్యనిషేధాన్ని వెంటనే రద్దుచేయాలి

విజయవాడ ప్రజాపార్టీ అభ్యర్థన

విజయవాడ, డిసెం 23

ప్రస్తుత కాలపరిస్థితులనుబట్టి ప్రభుత్వంచే అమలు జరుపబడుతున్న మద్యనిషేధ చట్టంవల్ల లంచగొండితనం, అవినీతి పెచ్చుపెరిగిపోతున్నవి కనుక దీన్ని రద్దు చేయాలని విజయవాడ పట్టణ ప్రజా పార్టీ కార్యవర్గం శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన సమావేశమై తీర్మానం చేశారు.

మద్యనిషేధం భారతీయ సంప్రదాయాలకు అనుగుణమైనదే అయినా దీనివల్ల ఉద్యోగుల్లో, ప్రజల్లో అవినీతి, లంచగొండితనం పెరిగిపోయాయనీ, దీన్ని రాష్ట్రవ్యాపితం చేయకుండా ఆంధ్రప్రాంతానికోచట్టం, తెలంగాణ ప్రాంతానికోచట్టం చేయడం వలన యిది హాస్యాస్పదమై పోతోంది. ఇటువంటిదానిపై పెత్తనాన్ని పంచాయితీసమితులకు యివ్వడం సమంజసంగా లేదనీ, దీనివల్ల రాజకీయకక్షలు ఎక్కువకాగలవనీ అన్నారు. పరిపాలనా స్థాయిని పెంచాలని కోరారు. జనసామాన్యదృష్టితో ఆహారపదార్థాల ధరల స్థిరీకరణ జరగాలని కార్యవర్గం కోరింది.

గుమాస్తాలఅధికసౌకర్యాలకై ప్రభుత్వ కృషి

మంచిర్యాల గుమాస్తాసంఘ వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ మంత్రి శ్రీరామచంద్రారెడ్డి హామీ

మంచిర్యాల, డిసెం 24

మంచిర్యాలగుమాస్తాసంఘ ప్రథమ వార్షికోత్సవము జాతీయగీతముతో శ్రీ జి.వి. పీతాంబరరావు ఎం. ఎల్. ఏ. అధ్యక్షతలో ప్రారంభింపబడినది. జాతీయ పతాకోత్సవమును శ్రీ సి. మాధవరెడ్డి జరిపిరి. ఆహూతులకు శ్రీ ఎస్ ఎల్ కాంతం అధ్యక్షులు (గుమాస్తా సంఘం) నిర్వి రామ కార్యక్రమములో పీలుకలిగించుకొని ప్రథమవార్షికోత్సవాన్ని ప్రారంభించుటకు అంగీకరించిన వ్యవసాయ, కార్మికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించుటకు ఆమోదించిన శ్రీ పీతాంబరరావు జాతీయపతాకోత్సవం జరుపుటకు అంగీకరించిన శ్రీ సి. మాధవరెడ్డిగారు తగిన పెద్దలు స్వాగతం పల్కిరి.

వార్షికోత్సవాన్ని ప్రారంభించుచూ శ్రీ రామచంద్రారెడ్డి గుమాస్తాలకు ప్రస్తుతం తగినంత సౌకర్యములు లేవని అట్టి సౌకర్యాలకు తగినంత సహాయం చేయించుటకు సాధ్యమైనంతవరకు కృషిచేస్తానని యింకా ప్రావిడెంటుఫండు పని గంటలవేళలు సక్రమంగా క్రమబద్ధపరచుటకు గుమాస్తాలను యజమానులు ప్రేమపూర్వక ఆదరాభిమానాలతో చూడాలని ఉపన్యసించిరి. అనంతరం మంత్రిగారికిమిగతా పెద్దల గౌరవార్థం తేనీటి విందు యేర్పాటు చేయబడింది.

తర్వాత శ్రీ పీతాంబరరావు తన అధ్యక్షోపన్యాసములో గుమాస్తా సంఘమువారు ఆహ్వానించినందులకు కృతజ్ఞతలు తెలుపుతూ గుమాస్తా సంఘం యింకా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇంకా శ్రీ యన్. రాజన్న గుమాస్తా సంఘంలీగల్ అడ్వైజరు శ్రీ గుండా రాములు (కార్యదర్శి మండల కాంగ్రెసు) శ్రీ కె.వి. రమణయ్య ఎ లక్ష్మయ్య (పెద్దపల్లి గుమాస్తా సంఘ అధ్యక్షులు) శ్రీ బ్రిజలాల్ మాల్వాని (మర్చంటు అసోసియేషన్ అధ్యక్షులు) ఎం.అర్జున్ రావు డి. సి సి. కార్యదర్శి ఆరూరి రఘురాములు గార్లు వార్షిక సమావేశములో గుమాస్తాల అభివృద్ధికై తమ తమ అభిప్రాయములనువ్యక్తపరచిరి

మధ్యాహ్నం తిరిగి సర్వసభ్యసమావేశము జరిగినది. అందులో శ్రీ జి.శశిధర్ (గుమాస్తాసంఘకార్యదర్శి) కార్యదర్శినివేదికనుచదివివినిపించారు. ఏకగ్రీవముగా అందరు ఆమోదించిరి. ప్రావిడెంటుఫండు ముగ్గురు వున్న పాపులకు వర్తింప జేయాలని కనీస వేతనం చట్టాన్ని వెంటనే చేయాలని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్‌లో క్రమబద్ధ గుమాస్తా సంఘాలకు ప్రాతినిధ్యం కలిగించాలని ప్రభుత్వ కార్మిక సలహా సంఘములో కూడా ప్రాతినిధ్యం ఉండేటట్లు చూడాలని గుమాస్తాలకు తగిన సౌకర్యము లభించుటకు ప్రతి వ్యాపార గ్రామములో ప్రభుత్వ సిబ్బందిని నెలకొల్పవలెననితీర్మానాలు చేసిరి.

తర్వాత నూతన సంవత్సరమునకు ఈ దిగువ కార్యవర్గమును ఎన్నుకొనిరి. అధ్యక్షులుగా జి. శశిధర్ గారు ఉపాధ్యక్షులుగా జి నర్సయ్యగారు కార్యదర్శిగా కె. జి. రెడ్డిగారు సహాయ కార్యదర్శిగా బద్రి నారాయణగారు కోశాధిపతిగా వి. విశ్వనాథంగారు ఇంకా పది మంది కార్యవర్గ సభ్యులను తీసుకొనుటకు అధ్యక్షులకు అధికారము ఇవ్వబడినది నూతన అధ్యక్షులు జి. శశిధర్ గారి అభివందనములతో తేనీటిందు అనంతరం ఫోటో తీయబడిన పిదప ప్రథమ వార్షిక సమావేశము ముగిసెను.

(మా. వి.)

హెచ్. ఎస్. సి. (మల్టిపర్పస్) పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెం 24 తెలంగాణ ప్రాంతానికి గత అక్టోబర్ నవంబర్ నెలలో జరిగిన పరీక్షలో ఈక్రింది నెంబర్లు గలవారు కృతార్థులయినారు:

మొత్తం 1614 గురు హాజరుకాగా ప్రథమశ్రేణిలో యిద్దరు, ద్వితీయ శ్రేణి 41, తృతీయశ్రేణి 818 మొత్తం 861 మంది కృతార్థులయినారు. అనగా శాతం 22.4.

ప్రథమశ్రేణి:

1038 మరియు 1585.

ద్వితీయశ్రేణి:

6 7 24 44 169 250 261 529 562 565 567 597 607 638 643 647 651 695 795 833 839 902 904.

1040 1106 12 22 25 46 49 51 1264 1423 78 1602 34 42 56 68 75 99.

తృతీయ శ్రేణి:

41 46 78 173 249 251 252 253 255 257 260 266 462 554 555 559 564 574 575 576 596 602 603 604 605 610 631 632 640 642 656 659 665 668 800 805 827 841 897 899 901 903 911.

1008 1099 1119 1129 1185 1214 1215 1265 1288 1289 1393 1419 1420 1421 1424 1427 1433 1434 1473 1477 1482 1484 1535 1546 1551 1554 1559 1608 1621 1626 1629 1637 1638 1639 1641 1643 1645 1651 1657 1662 1663 1664 1666 1669 1671 1673 1674 1733 1743 1744 1748.

(వివరపేజి చూడుడు)

సమన్వయం, నిగ్రహం లేనందుకు విచారం

"ప్రజలముందు ఉత్తమలక్ష్య మేదీ లేనందు వల్లనే నాయీపరిస్థితి" అని ప్రశ్న

ఉజ్జయిని, డిసెం 24

భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ యీవేళ విక్రం విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసమిస్తూ మనదేశంలో పెచ్చు రేగుతున్న భిన్నతత్వాలదృష్ట్యా మన ప్రజాస్వామ్య స్థాయిని తీవ్రంగా విమర్శించారు. మనల్ని మనం అదుపులో ఉంచుకొని నిగ్రహం చూపజాలకపోతే మనం ప్రజాస్వామ్యపరుల మనడానికి వీలులేదని ఆయన మందలించారు.

"మనది పార్లమెంటరీ ప్రజాస్వామ్యమని చెప్పుకుంటాం. ఆమాటకు అర్థం మనకు తెలుసా? తెలిసినట్లే ప్రవర్తిస్తున్నామా? అభిప్రాయ భేదాలుంటున్నప్పుడు ఓర్మి వహించి యితరుల దృక్పథాన్ని అవగాహన చేసుకోడానికి సిద్ధపడుతున్నామా? దేశంలోని సంఘటనలు మనపై మనకే అదుపులేదని స్పష్టపరుస్తున్నాయి. నిగ్రహమే లేకుంటే మనం ప్రజాస్వామ్యపరులమనే వీలులేదు" అని డా॥ రాధాకృష్ణ హెచ్చరించారు.

అంతర్జాతీయ రంగంలో రెండు కూటములున్నాయి. అందులో ఎవరు రైటు, ఎవరు తప్పు అన్న విషయంలోకి ఇండియాపోకుండా సమన్వయ పద్ధతినినడుస్తున్నది. దారిద్ర్యం, ఆకలి, విషమాహారం, నిరుద్యోగం మున్నగు వాటితో బాధపడే దేశానికి శాస్త్రజ్ఞానం అవసరం. ఆంతమాత్రజ్ఞానమతాన్ని దూరంచేయరాదు. శాస్త్రజ్ఞానం ఆధ్యాత్మికత కలిసి పయనించాలి మానవమేధస్సు బుద్ధి స్థాయి నుండి తేజస్థాయిని అందుకోవాలి అని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఉద్బోధించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్, ఛాన్సెలర్ అగు శ్రీ హెచ్. వి. పాటస్కర్ ప్రస్తుతం యూనివర్సిటీవిద్య ఒక క్లిష్ట యుగంలో పడిందన్నారు.

డా॥ రాధాకృష్ణ దేశ ప్రజలలో స్వాతంత్ర్యాన్నుపూర్వంగలశక్తి, త్యాగబుద్ధి, కష్టాలకోర్వగల నిశ్చలత యీనాడు లోపిస్తున్నందుకు విచారము వ్యక్తపరిచారు. ఐక్యతా మనం సాధించవలసిన ఉత్తమ లక్ష్యము ఏమీ లేకపోవడంవల్లనే అస్థితి ఏర్పడుతున్నదేమోనని ఆయన అనుమానించారు.

వాతావరణమంతా భిన్న తత్వాలతో నిండిపోతున్నది. ప్రజలు యీ భిన్న తత్వాల నెదుర్కోడములోనే అలసిపోతున్నారు అని డా॥ రాధాకృష్ణ అన్నారు. సైన్స్ - మతం, సామ్యవాదం- స్వేచ్ఛావాదం, పాత-కొత్త భూత- భవిష్యత్తులు - అన్నీ భిన్న తత్వాలై ఎదురౌతున్నాయి. అయితే మనకు సమన్వయాత్మక విధానం కాబట్టి అలాగే యీ భిన్న తత్వాలు కూడా సమన్వయ రూపంలో అమలులోకి రావాలని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

శ్రీ అచ్యుతరెడ్డి విమర్శలకు శ్రీ రాజమల్లు విచారం

విభేదాన్ని బహిర్రంగ వివాదంగా మార్చడం మంచిదికాదని ప్రకటన

హైద్రాబాద్, డిసెం 24

తెలంగాణ రక్షణలను హక్కులను పరిరక్షించే సమస్య పరస్పర సమాలోచనలవల్లను అవసరమైతే కేంద్ర నాయకుల సహాయంతోను పరిష్కరించుకోవాల్సిందేగాని పత్రికల్లో విమర్శిస్తూ ప్రకటనలు చేయవలసిందికాదని కాంగ్రెసు శాసన సభ్యుడు కార్మిక నాయకుడు అగు శ్రీ కె. రాజమల్లు నేడు తెలిపారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘాధ్యక్షులు శ్రీ కె. అచ్యుతరెడ్డి నిన్న కావించిన విమర్శలపట్ల శ్రీ రాజమల్లు విచారం వెల్లడిస్తూ ఆవిమర్శలు గ్రూపు విభేదాలు, ప్రభుత్వంపట్ల వ్యక్తిగత విభేదాలు ఆధారంగా ఉద్దేశ పూర్వకంగా కావించినవని అభిప్రాయం వెల్లడించారు కూడా. శ్రీ అచ్యుతరెడ్డి బాధ్యతగల కాంగ్రెసువాదిగా విభేద విషయాల్ని ముఖ్య మంత్రితోను ఉప ముఖ్యమంత్రితోను ముఖ్యంగా చర్చించి పరిష్కరిస్తే బాగుండేదని శ్రీ రాజమల్లు అన్నారు. తెలంగాణ నాయకుల్లో ఒకరుగా శ్రీ అచ్యుతరెడ్డికి తెలంగాణప్రజల హక్కుల్ని పరిరక్షించేందుకు అనేక పద్ధతులు ఉండగలవంటూ ఇలా బహిరంగ వివాదంగా సమస్యను రూపొందించడం వల్ల విభేదాలు పెరుగుతాయేగాని తగ్గి పోర్డిక తీసికరణావకాశం కలుగదని శ్రీ రాజమల్లు భావించారు.

ఇథోఫియా విప్లవ నాయకుని అరెస్టు

అడిస్అబాబా, డిసెం 24

ఇథోపియా రాజు హైలీసెలాసీని పదవీభ్రష్టుణ్ణి చేయడానికి విప్లవం లేపిన నాయకుడు జనరల్ మంఖుస్టూ సీఫ్ యీ వేళ ఇక్కడికి 50 మైళ్ల దూరానగలతోటోవద్ద అరెస్టయ్యాడు

ధనబాద్ గని పరిశోధనాలయం

పూర్తికావడానికి సమితిచే 695 వేల డాలర్ల సహాయం

ఐక్యరాజ్యసమితి, డిసెం 24

ధనబాద్‌లోని గని పరిశోధనాలయం పూర్తికావడానికి దోహదంచేసేందుకు 1,400,000 డాలర్ల ప్రత్యేకనిధికై కుదుర్చుకొన్న ఒప్పందంపై నేడు భారతప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు సంతకాలు చేశారు.

రెండేండ్లకాలం పరిశోధన ఎలా జరగాలో ఆఒప్పందంలో నియమాలను రూపొందించారు.

ప్రత్యేకనిధినుండి 6,95,000 డాలర్ల సహాయం లభిస్తుంది. మిగిలినదాన్ని భారతప్రభుత్వం భరించాలి.

ఆపరిశోధనా కేంద్రం పని ఐదేండ్ల క్రితం ప్రారంభమైనది. 1963 సంవత్సరాంతానికది పూర్తిగా ఉపయోగానికి వస్తుంది

సింహళ ప్రధాని గయ ప్రయాణం వాయిదా

కుమారుని అస్వస్థత కారణముగా

మద్రాసు, డిసెం 24

తన కుమారుడు అస్వస్థుడు కావడం వలన నేటి ఉదయం గయకు బయలుదేరి వెళ్ళవలసి ఉన్న సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారు నాయకే తన ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నది.

ఆమె రేపు గయకు బయలుదేరవచ్చును.

శాస్త్ర విద్యాబోధనలో సంస్కరణలు అవసరం

ప్రొ॥ ధాకర్ అభిభాషణ

అలహాబాద్, డిసెంబర్ 24

కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలశాఖ కార్యదర్శి ప్రొ॥ ఎం. ఎస్. ధాకర్ నేడిక్కడ అలహాబాద్ విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తూ పాఠశాలలలో శాస్త్రాన్ని బోధించడంలో విప్లవాత్మకమైన సంస్కరణలు రావాలనీ, విశ్వవిద్యాలయ అధ్యాపకులు యిది తమకు పట్టనట్లుగా కూర్చుండరాదనీ అన్నారు.

భవిష్యత్ పండితులు, శాస్త్రవేత్తలు పరిశోధకులకు శిక్షణా స్థలిగా పరిశోధనా శాఖల్ని పెంపొందించుకోవలసిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై గలదని ఆయనన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణా రాహిత్య తీవ్రత

మేడ్చల్‌లో యువక్ సమాజ్ శిబిర ప్రారంభోత్సవములో హోంమంత్రి హెచ్చరిక

హైద్రాబాదు, డిసెం 24

హైద్రాబాదు జిల్లా మేడ్చల్‌లో విద్యార్థుల సమాజ సేవా శిబిరమును నేటి ఉదయంప్రారంభించేస్తూ, విద్యార్థులలో హెచ్చు మీరుచున్న క్రమశిక్షణా రాహిత్యాన్ని వెంటనే అరికట్టకపోతే జాతి భవిష్యత్తుకే ప్రమాదం కలుగగలదనీ, యిటీవల మహబూబాబాదులో తనసహోపాధ్యాయుల గౌరవప్రతిష్ఠలనుకాపాడుటకై ఆత్మహత్యకు కడంగిన ప్రధానోపాధ్యాయుని ఉదంతం అచటి విద్యార్థుల తీవ్ర క్రమశిక్షణోల్లంఘనకు ప్రత్యక్ష నిదర్శనమనీ సమాజం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే అది దుష్పరిణామాలకు దారితీయగలదని హోంమంత్రి శ్రీ మందుములనరసింగరావు హెచ్చరించారు.

అక్రమ మార్గములద్వారా ఆహార పదార్థములు, మందులు మొదలగు దైనందిన వాడుక పదార్థములనుకల్తీ చేస్తూ అమ్మే వ్యాపారస్థులు సమాజ జీవితాన్ని కలుషితం చేసి దేశానికే తీరని అవమానం కలిగిస్తున్నారనీ యువకులు అట్టి ప్రజాద్రోహచర్యలను అరికట్టుటకు తక్షణం సన్నద్ధులుకావాలనీ కూడా ఆయన కోరారు. సచ్ఛీలం, ఆత్మ శిక్షణ, స్వావలంబనము, సమాజ దృక్పథం ఐకమత్యభావము మొదలగు ఆదర్శ గుణములను కలుగచేసి, వ్యక్తి, సంఘ నైతిక స్థాయిలను పెంపొందించి, దేశంలో నైతికవిప్లవం కలిగించిజాతిని పునరుద్దీపింపచేయడమే విద్యార్థుల సమాజ శిబిరాల ప్రధాన లక్ష్యాలని హోంమంత్రి వక్కాణించారు.

హైద్రాబాదు జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య సభకు అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కార్యదర్శి శ్రీ వి. నారాయణకరన్ రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి శ్రీ ప్రహ్లాద అవధాని భారత యువక సమాజ్ రాష్ట్రంలో చేసినకృషిని నివేదించారు

జిల్లాకలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు హోంమంత్రికి స్వాగతంచెబుతూ హైద్రాబాదు రాష్ట్ర విమోచనోద్యమంలో శ్రీమందుముల నరసింగరావు ప్రదర్శించిన అపార సేవాత్యాగములను ప్రశంసిస్తూ రాష్ట్రంలో భారత సేవాసమాజ్ ఉద్యమానికి తొలినుండి కావించిన అవిరళ కృషిని ప్రస్తుతించారు. సుమారు 20 సంస్థల తరపున హోంమంత్రికి పూలమాలలు సమర్పింపబడినవి. పంచాయతిసమితి అధ్యక్షులు శ్రీ వెంకట్రామారెడ్డి (రాజలోట) కార్యక్రమాంతమున మందనసమర్పణము లొనరించిరి. జిల్లా పరిషత్ బాలికల మాధ్యమిక పాఠశాలల బాలికలు జాతీయగేయమును పాడిరి. అతిథులందరకు తహశీల్ కార్యాలయంలో అల్పాహారవిందు జరిగినది.

మెదక్ శిబిరము 10 రోజులపాటు జరుగనున్నది. రైల్వేలెవెల్ క్రాసింగ్ నుండి శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయందాకు ఒక రోడ్డు విద్యార్థులచే నిర్వహింపబడనున్నది. (పృ. 7)

భారతదేశంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

విదేశీ సహాయంతో నెలకొల్పే ప్రతిపాదనపై చర్చలకు కమిటీ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెం 24

భారతదేశంలో భారీ యుద్ధ వాహనాలు, టాంకులు ఉత్పత్తి చేయడానికి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని విదేశీ సహాయంతో నెలకొల్పే విషయమైగల అవకాశాల పరిశీలనకు భారత సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ ఎల్. పి. సేన్ నాయకత్వములో ముగ్గురు సభ్యుల కమిటీ పశ్చిమ జర్మనీ, బ్రిటన్‌లకు ప్రయాణమైనది.

ఈ కమిటీ ఒక విస్తృత ప్రణాళికను తయారు చేసిందట భారతరక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ న్యూయార్క్ నుండి భారతదేశానికి తిరిగివస్తూ నేడు లండన్‌లో యీ కమిటీని కలసి చర్చల సరళిని గురించి చర్చలు జరుపుతారట.

అధికోత్పత్తి జరిపే పరిశ్రమలకు అవార్డులు

న్యూఢిల్లీ, డిసెం 24

కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు తమ ఉత్పత్తి అంచనాలను మించి ఫలితాల్ని సాధించేటట్లు ప్రోత్సహించడానికై రాష్ట్రపతిచే వార్షిక అవార్డుల్ని ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం నిర్ణయించినది.

ప్రధాని కోరికపై యీ ఏర్పాటు జరిగింది.

ఆంధ్ర-మద్రాసు హైద్రాబాదు జట్ల సమస్థాయి

బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ నిర్ణయానికై సోమవారం ప్రత్యేక ఆటలు

హైద్రాబాద్, డిసెం 24

నేడిక్కడ వై. ఎం. సి. ఎ. స్టేడియమ్‌లో జరిగిన 6 వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్పు పోటీలలో 6 వరోజు ఆటలో జూనియర్ పోటీలలో ఆంధ్రప్రథమస్థానంపొందింది మైసూరుకు రెండవ స్థానం వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ బహుమతి ప్రదానము చేశారు. సీనియర్ పోటీలలో ఛాంపియన్ షిప్‌కు ఆంధ్ర, హైద్రాబాద్, మద్రాసు జట్టులు సమ ఉజ్జీలుగా నిలిచాయి. ఈ మూడు జట్టులో ఛాంపియన్ షిప్ ప్రథమ ద్వితీయస్థానాలను నిర్ణయించే నిమిత్తం బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సోమవారంనాడు ప్రత్యేకముగా పోటీలు జరుపుటకు నిర్ణయించింది. ఈ మూడు జట్లు కూడా 10 ఆటలు ఆడి 8 ఆటలు గెలుచుచున్నాయి.

స్త్రీల పోటీలలో మైసూరు అగ్రస్థానములో ఉన్నది.

లావోస్ రాజధానిలోని భారతీయులు

స్త్రీలు, పిల్లలు పొరుగు దేశాలకు తరలిపోయారట

న్యూఢిల్లీ, డిసెం 24

లావోస్ రాజధాని వియంటేన్‌లోని భారతీయులు క్షేమంగా ఉన్నారనీ, స్త్రీలు, పిల్లలు పొరుగుదేశాలకు తరలిపోయారనీ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు

...—

ఏలూరు మున్సిపాల్టీ నీటిసరఫరా పథకం

రు. 5 లక్షల ఖర్చుతో విస్తరణ కార్యక్రమం మంజూరి

ఏలూరు, డిసెం 24

ఏలూరు మునిసిపాలిటీకి నీటి సరఫరా పథకాన్ని మంజూరు చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 8 లక్షల గ్యాలన్ల ఫిల్టర్ బెడ్ నిర్మాణం యీ పథకంలో భాగం. రామచంద్రరావు పేటలో ఒక రిజర్వాయర్ నిర్మించబడుతుంది. మొత్తం పథకానికి రు. 5 లక్షల ఖర్చవుతుంది.

—...

పర్గి తాలూకా వెనుకబడిన తరగతుల సంఘం

మెదక్, డిసెం 24

పర్గి తాలూకా వెనుకబడిన తరగతుల కార్యకర్తల సమావేశం శ్రీ ఆర్. బుచ్చయ్య అధ్యక్షతలో మహ్మదాబాద్‌లో జరిగింది. సుమారు 500 మంది సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అఖిల వెనుకబడిన తరగతుల సంఘ కన్వీనర్ శ్రీ కె. భద్రప్ప, పర్గి తాలూకా వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భీమయ్య యీ సందర్భంలో ప్రసంగించారు.

తరువాత శ్రీ ఆర్. బుచ్చయ్య అధ్యక్షుడుగా నూతన కార్యవర్గం ఏర్పడింది.

6వ జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్
(ప్రథమ, ద్వితీయ స్థానాల నిర్ణయానికై ప్రత్యేక టోర్నమెంటు)
డిసెంబరు 26, సోమవారము
వై. ఎం. సి. ఎ. హైద్రాబాదు
ఉదయం 7-00 మద్రాసు జట్టు - ఆంధ్ర
సాయంత్రం 3-30 హైద్రాబాదు వై. ఎం. సి. ఎ. - మైసూరు
విజయం పొందిన జట్టు
ప్రతి సెషన్‌కు వేర్వేరుగా ప్రవేశరుసుములు: స్టాండ్ 50-50 పై. గ్రా. రు. 1.00
(సీజన్ టికెట్లు కాంప్లిమెంటరీలు రద్దు చేయబడ్డవి)

ఉచితము

మా డిలక్స్ అమెరికన్ బాల్ కాలాతేల్ నెం. 555ను ఉపయోగించిన మీ కేశములు ఎప్పటికి నల్లగావుంచును. ఈనూనె బట్టతల వారు వాడిన వెంట్రుకలు నల్లగా పొడవుగా పెరిగి వంపులు తిరిగి, ప్రకాశవంతముగా వుండును. ఒక సీసా వెల రు. 2/50 పోస్టేజి రు. 1/50 అదనము. పూర్తికోర్సు 3 సీసాల ఖరీదు రు. 7/- పోస్టేజి ఉచితము.

మా బాల్ కాలాతేల్ ప్రభ్యాతి కొరకు ఒక సీసాకు అందమైన గడియారము, 5 సం॥ గ్యారంటీగలది మరియు ఒక బంగారు వుంగరము ఉచితముగా యివ్వబడును. 3సీసాలకు 8 గడియారములు 4 వుంగరములు యివ్వబడును.

నోటు:- మీ అడ్రసును ఇంగ్లీషులో పెద్దఅక్షరములతో వ్రాయవలెను.

Navjivan Pharmacy
(G.P.H)
Adarsh nagar.
Azadpur Delhi

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

ఛార్టర్డ్ బ్యాంకుకు అనుబంధించబడినది.

అధికారము పొందిన మూలధనము
రు. 1,00,00,000

చందా మూలధనము
రు. 60,00,000

చెల్లించబడిన మూలధనము
రు. 45,50,000

రిజర్వుఫండ్-
రు. 1,08,00,000

హెడ్డాఫీసు: కలకత్తా

14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్
హైదరాబాద్ ఆఫీసు :-
జవహర్‌లాల్ నెహ్రూరోడ్,
విదేశీమారకపు వ్యాపారము నిర్వహించబడును.

ఎమ్. జి. మాక్‌లారెన్
జనరల్ మేనేజర్.

SABA

టెండర్ నోటీసు

1961 జనవరి 21, 22, 23 తేదీలలో ఫతేమైదాన్‌నందు జరుగనున్న సౌత్ జోన్ బైక్ పాకిస్తాన్ క్రికెట్ పందెములు జరుగు సందర్భమున రెస్టారెంట్స్ అండ్ సైకిల్ స్టాండుల ఏర్పాటుకు టెండర్లు కోరబడుచున్నవి.

రెస్టారెంట్లు మరియు సైకిల్ స్టాండులకు కావలసిన ప్రదేశమును మాత్రమే అసోసియేషన్ వారు కేటాయించెదరని టెండరు దార్లు గమనించవలెను నిర్మాణమునకు అవసరమయిన ఏర్పాటు వారే చేసుకోవలెను.

టెండర్లు 31-12-1960 లోపు దిగువ వారికి అందజేయవలెను. ఏ కారణములు చూపక కొంత భాగము అంగీకరించుట లేక ఏ టెండరునయిన నిరాకరించుటకు దిగువ సంతకముచేసిన వారు హక్కు కలిగియున్నారు

ఇతర వివరములకు సంప్రదించండి:

గౌరవ కార్యదర్శి
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్,
ఫతేమైదాన్, హైదరాబాద్.

నేడే చూడండి:

సువర్ణ సుందరి

(తెలుగు)

నాగేశ్వరావు, అంజలి.

నూర్‌మహల్
అంబర్‌పేట

ఆటలు: 2-30, 6-00, 9-30
(Nima)

వార్షిక సం॥ పుష్య శు॥ అష్టమి రా 7-42 ఉ॥ రా 9-0 ఉ॥ శే॥ 7-18 వరకు
(గురువారాత్మకం)
(శాలివాహన శకము: 4-10-1882)
1960 డిసెంబరు 25 ఆదివారము

వార్షిక సం॥ పుష్య శు॥ నవమి రా 7.36 రేవతి రా 8-30 ఉ॥ శే॥ 8-15 నెం॥ 9-53 వరకు
(శాలివాహన శకము: 5-10-1882)
1961 డిసెంబరు 26 సోమవారము

"పాపము జూదము వేటయు మానినియును భూపతులకు సుందర వినోద స్థానములగు నైనను దగవైన విధము దక్కం దగుల మాపన చెచ్చున్."

—భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1960 డిసెంబర్ 25

ఆదివారము

పోర్చుగీసు పలసలు

ప్రపంచములో అనేక సామ్రాజ్యాలు అంతరించు చున్నవి; వలసరాజ్య విధానము క్రమ క్రమముగా అంత మొందు చున్నది. రవి యస్తమించని సామ్రాజ్యమని పేరుగాంచిన ఇంగ్లండువంటిదేశాలు కాలప్రభావమును గమనించి, తమ వలస రాజ్యాలను వదలుకొనినవి. కాని సర్వవిధాల యీరాజ్యాల కన్న చిన్నదైన పోర్చుగల్ మాత్రము కాల పరివర్తనము గమనించక తన వలస రాజ్యాలను వదలు కొనక అంటి పెట్టుకొనుచు, శాశ్వతముగా పరిపాలించవలెనను ఉద్దేశముతో నున్నది. అంతేకాదు, పోర్చుగల్ తన వలస రాజ్య విధానానికి ఒక వింత వ్యాఖ్యానము గూడ చేయుచున్నది. తన వలసలు యే దేశములో నున్నప్పటికిని, అవి పోర్చుగల్ దేశముయొక్క అంతర్భాగాలేనని పోర్చుగల్ ఒక వితండ వాదమును లేవదీసినది. ఈ వితండ వాదమును ఎవ్వరును హర్షించజాలరని వేరుగా చెప్పవలసిన ఆవశ్యకత లేదు. ఐక్యరాజ్య సమితిలో పోర్చుగల్ పరిపాలిత ప్రాంతాలయందలి పరిస్థితులను పరిశీలించవలెనను తీర్మానము ప్రతిపాదించ బడినప్పుడు పోర్చుగల్ యీ విధమైన వితండ వాదము గావించిన సత్యమును పత్రికా పాఠకులు మరచియుండరు. గత వారము యీ విషయమై ఐక్యరాజ్యసమితి తిరిగి చర్చించి పోర్చుగల్ వితండవాదమును, కుయుక్తులను త్రోసిపుచ్చినది. విదేశాలలోని పోర్చుగల్ పరిపాలిత ప్రాంతము నిజానికి వలస రాజ్యాలే నని యు, వీనికి స్వయం పరిపాలనాధికారము లేనందున వీనిని, ఆ పట్టికలో చేర్చవలెననియు ఐక్యరాజ్యసమితి నిర్ణయించినది. ఈ నిర్ణయము తరువాత నైనను పోర్చుగల్‌కు జ్ఞానోదయము కలుగునో లేదో చూడవలసియున్నది. పోర్చుగల్ తన ప్రస్తుత విధానమును మార్చుకొనక పోయినచో అందువలన కలుగగల ఫలితాలను అనుభవించవలసియుండును. ఏ పరిస్థితులలో నైనప్పటికిని, యింకను యెక్కువకాలము పోర్చుగల్ యీ వలస రాజ్యాలను నిలుపు కొనజాలదని నిశ్చయముగా చెప్పవచ్చును.

పోర్చుగల్ పరిపాలిత ప్రాంతాలు భారత దేశములో కూడ యింకను కొన్ని గలవు. ఇందులో గోవా ముఖ్యమైనది. గడచిన పది సంవత్సరాలలో అక్కడ జరిగిన సంఘటనలు, ఆ సందర్భమున పోర్చుగల్ అవలంబించినహింసావిధానము, అమలు జేసిన కిరాతక చర్యలు అందరికి తెలిసియేయున్నవి. భారత దేశములోని దాద్రా, నాగరహవేలి అను రెండు ప్రాంతాల ప్రజలు విమోచనోద్యమమును విజయవంతముగా నిర్వహించి, అక్కడి నుండి పోర్చుగల్ పరిపాలనను తొలగించి యున్నారు. ప్రస్తుతము యీ ప్రాంతాల ప్రజలు అక్కడి పరిపాలనను తామే నిర్వహించుచున్నారు. ఇదిగాక ఆఫ్రికాఖండములో పోర్చుగల్ పరిపాలిత ప్రాంతాలు కొన్ని గలవు. ఈ ప్రాంతాలమీద ఒక యినప తెరనువేసి, ప్రపంచానికి యిక్కడ యేమి జరుగుచున్నదో తెలియకుండునట్లుగా పోర్చుగల్ ప్రభుత్వము గట్టి కట్టుదిట్టాలు గావించినది. ఈ సమస్యపైన ఐక్యరాజ్యసమితిలో కొంత చర్చ జరిగినది. వివిధ యేజన్సీలద్వారా అందిన సమాచారము ప్రకారము ఆఫ్రికాలోని పోర్చుగల్ పరిపాలిత ప్రాంతాలలో నిరంకుశప్రభుత్వము కొనసాగుచు, రాక్షస విధానాలనుఅవలంబించుచున్నట్లు తెలియుచున్నది. ఆఫ్రికా ఖండములో యీనాడు ఒక నూతన చైతన్యము గోచరించు చున్నది. క్రమ క్రమముగా వలసరాజ్యాలన్నియును పరదేశ పరిపాలన నుండి విమోచనము పొందు చున్నవి. ఆఫ్రికాలో జాతీయ శక్తులు మేలుకొనినవి. నేడు గాకపోయినను రేపైనప్పటికిని ఆఫ్రికా ఖండములోని వలస రాజ్యాలన్నియును విముక్తి పొందక తప్పదు. తత్ఫలితముగా పోర్చుగల్ అక్కడినుండి నిష్క్రమించక తప్పదు.

పార్లమెంటులో విదేశాంగ విధానముపై జరిగిన చర్చసందర్భమున శ్రీ నెహ్రూ భారత దేశములోని పోర్చుగీసు వలసలనుగూర్చిప్రస్తావించియున్నారు. ప్రజలచేత విముక్తి చేయబడిన, దాద్రా, నాగర్ హవేలీలు కొంచెము ముందుగనో, ఆలస్యముగనో భారత యూనియన్‌లో చేరక తప్పదనియు, యీ విషయమై యెటువంటి ప్రతిబంధకాలులేవనియు, అక్కడిపరిపాలన సక్రమముగా సరిగా జరుగుచున్నదనియు, పరోక్షముగా భారత ప్రభుత్వము అందులో శ్రద్ధతీసికొనుచున్నదనియు శ్రీ నెహ్రూ ఉద్ఘాటించినారు. గోవా విమోచనముగూడ అనివార్యముగా జరుగవలసి యుండుననియు యిందులో కొంత ఆలస్యము జరుగవచ్చునేమో కాని, కొంచెమాలస్యముగనైనప్పటికిని గోవాకు పరదేశ పరిపాలననుండి విముక్తి కలిగి, స్వదేశమైన భారత యూనియన్‌లో చేరగలదనియు శ్రీ నెహ్రూ స్పష్టీకరించియున్నారు. గోవా విమోచనము జరగనంతవరకు భారత దేశ స్వాతంత్ర్యము సంపూర్ణము కాజాలదని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పినమాటలు గమనించదగియున్నవి. సాధ్యమైనంత త్వరగా గోవా ప్రజలు విదేశ పరిపాలన నుండి విముక్తిపొంది, భారతపౌరులు కాగలరని విశ్వసించవచ్చును.

వెనుకబడిన వారికి ఉద్యోగాలరిజర్వేషన్

నిష్పత్తిని పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వు

హైద్రాబాద్, డిసెం 24

1960 డిసెంబర్ 19 నుండి అమలు జరిగే విధగా నిమ్న జాతులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులకు ఉద్యోగాల నిష్పత్తిలో రిజర్వేషన్‌లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మార్పు చేసింది.

లోగడ షెడ్యూలు కులాలకు 16 శాతం, వెనుకబడిన తరగతులకు 25 శాతం కేటాయించి మిగిలిన 59 శాతం బహిరంగ పోటీకి ఏర్పాటు చేయగా యిప్పుడు షెడ్యూలు కులాలు, ట్రైబ్స్‌కు 17 శాతం, వెనుకబడిన తరగతులకు 38 శాతం కేటాయించబడుతాయి.

1951 జనాభా లెక్కల ప్రాతిపదికపైయీమార్పు తలపెట్టబడింది. —

రాష్ట్ర తృతీయ ప్రణాళిక

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహం చాలినంతగాలేదని మంత్రి రంగారెడ్డి

హైద్రాబాద్, డిసెం 24

"కేంద్రం ఆధ్వర్యాన స్థాపించబడే పరిశ్రమలను కొన్నింటిని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవలసిందిగానూ, రాష్ట్రం కనిసావసరాలు తీరడానికి వీలుగా రాష్ట్ర తృతీయ ప్రణాళిక పెట్టబడిని పెంచించవలసిందిగాను మేము ప్రణాళిక సంఘానికీ, కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేశాం. ఐతే ఈ విజ్ఞప్తులవల్ల ఇప్పటివరకు కలిగిన ఫలితాలు, ఇదివరకే నేను రాష్ట్ర శాసనసభలో చెప్పినట్లు నాకు సంతృప్తికరంగా లేవు" అని ప్రణాళిక శాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి హైద్రాబాదులో డిసెంబరు 21 న జరిగిన రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘం తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ సంఘం వారు మంత్రి మండలి ఆమోదించిన రు. 805 కోట్ల తృతీయ ప్రణాళిక విభిన్నాంశాలపై మూడు గంటలు సాధారణ చర్చలు జరిపారు. రాష్ట్రములో అత్యవసర పథకాలు శీఘ్రగతిని అమలు జరగడానికి వీలుగా ప్రణాళిక పెట్టబడిని తగినంతగా పెంచించడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలనీ, ప్రణాళికా పథకాల అమలులో దుబారా జరుగకుండా వుంచి, అవి ఇతోధిక సామర్థ్యంతో నిర్వహింపబడుటకు అనువుగా ప్రభుత్వ శాఖాధిపతులతో వివిధ విషయాలు పరిష్కరించుకోడానికి చిన్న చిన్న ఉపసంఘాలు నియమించబడాలని యీ సమావేశంలో రెండు సూచనలు చేయబడినవి. ఇటువంటి అమూల్య సూచనలు చేసినందుకు ప్రణాళికా మంత్రి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి, చిన్న చిన్న ఉపసంఘాలను నియమించే విషయం పరిశీలించబడుతుందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం సహాయాన్ని అభ్యర్థించాల్సినఅవశ్యకతను సభ్యులు గుర్తుకు చెప్పినందున మంత్రి సభ్యులను అభినందించి ఇతర రాష్ట్రాలలోని పరిస్థితులతో సహా యీ విషయంలో ఇంకా ఎక్కువ సమాచారం సేకరించబడి కమిటీ ముందు ఉంచబడుతుందనీ, అందువల్ల యీ విషయంలో కచ్చితముగా ఏమైనా ప్రతిపాదనలు చేయడానికి వీలుంటుందని అన్నారు. —

ఆసిఫాబాదు సమాచార కేంద్రం

ఆసిఫాబాద్, డిసెం 24

ఆసిఫాబాద్ మునిసిపల్ విల్లింగులో ఆసిఫాబాద్ పంచాయతీ సమితివారు "సమాచార కేంద్రమును" నొకదానిని తెరచినారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరుగారైన శ్రీ వి. శ్రీనివాసాచారి గారు ప్రారంభోత్సవము చేసినారు. ఈ సందర్భమున ఏర్పరచబడ్డ సభకు ఆదిలాబాద్ సెషన్స్ జడ్జిగారైన శ్రీ సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరుగారైన శ్రీ వి. శ్రీనివాసాచారిగారు, శ్రీ రామచంద్రరావు అన్నాజీ (ఆసిఫాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు) శ్రీ డాక్టరు కె. నరసింహారావుగారు, శ్రీ రామచంద్రరావుపైకాజీగారలు వుపన్యసించారు. అల్పాహార విందు జరిగింది. తరువాత ఆటవిక జాతి వారి హాస్టలు విద్యార్థులుబుర్రకథ చెప్పారు.

.....

తిరుపతి యూనివర్సిటీ సిండికేటుకు మహిళ

హైద్రాబాద్, డిసెం 24

ఛాన్సలర్ శ్రీ భీంసేన్ సచార్ శ్రీ టి.ఎన్. రఘునందనరెడ్డి (మదనపల్లె) భార్య శ్రీమతి టి. అనసూయాదేవిని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ సిండికేట్ సభ్యురాలుగా నామినేటు చేశారు. శ్రీ వి. గోవింద కృష్ణయ్య రాజీనామా ఫలితంగా ఈ ఖాళీ ఏర్పడింది.

తుపాకీ కాల్పుల అభ్యాసం

షామీర్‌పేట రేంజిలో 26 వ తేదీనుండి

హైద్రాబాద్, డిసెం 24

భారత సైన్యానికి చెందిన ఒక రెజిమెంటు, హైద్రాబాదు జిల్లా, మేడ్చల్ తాలూకాలోని షామీర్‌పేట రేంజీలలో 1960 డిసెంబరు 26 వ తేదీనుండి 10-1-1961 వరకు ఉ. 7 గం.లు - సాయంత్రం 4గంటల మధ్య తుపాకీ కాల్పుల అభ్యాసం చేస్తుంది. ఏ గ్రామమూ ఖాళీచేయనక్కరలేదు.

కాల్పులు జరిగే సమయంలో పశువులు, మనుష్యులు ఎవ్వరూ ప్రమాద ప్రాంతంలోనికి ప్రవేశించరాదు. రేంజీలలో సైనికాధికారులు ఉపయోగించిన వస్తువులను వేటినీ ఎవ్వరూ ముట్టకూడదు. ప్రేలని గూటాలు ఏమైనా కనిపిస్తే వాటిని తాకకూడదు. అంతే గాకుండా వాటి దగ్గరకుకూడా వెళ్లకూడదు. అటువంటి గూటాలు కనిపించినప్పుడు ఆ సంగతిని గ్రామాధికార్లకు తక్షణమే తెలియచేయాలి.

కాల్పుల అభ్యాసం మూలముగా ఎవరైనావ్యక్తులకుగానీ, ఆస్తులకుగానీ ఏమైనా నష్టం సంభవిస్తే నష్టపరిహారం నిమిత్తమై నష్టం కలిగిన తేదీనుంచి వారం రోజుల లోపుగా సైనికాధికార్ల వెంటవున్న రెవిన్యూ అధికారికి దరఖాస్తులు దాఖలు చేయాలి.

సరిహద్దు రేఖపై యీ దిగువ గ్రామాలు ఉన్నాయి:-అంతాయిపల్లి, ఉప్పరపల్లి, బాజాగూడా, బొమ్మిసపేట, కీశర, పాన్నాల్, అర్రిసపల్లి, యాదగిరిపల్లి, యాకుతీపురా, కేశవాపూర్, అంకిరెడ్డిపల్లి, తిమ్మాయిపల్లి, ధర్మారం, గండినర్సంపల్లి.

—

తెలంగాణలో పశ్చాశాల విద్యావ్యాప్తికి కృషి

ప్రభుత్వానికి శ్రీ పి. వి. రాజేశ్వరరావు అభినందనలు

హైదరాబాదు, డిసెం 24

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభాపార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. రాజేశ్వరరావు, (ఎం. ఎల్. ఏ.) ఒక ప్రకటనలో సిద్ధిపేట, నిజామాబాద్ కళాశాలల్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నందుకు హర్షం వెలిబుచ్చారు. అయితేండ్లక్రితం శ్రీ బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రారంభమయిన యీ కృషిని పోత్సహించి తెలంగాణలోని ప్రయివేటు కళాశాలల్ని దశలవారీ కార్యక్రమం ప్రకారం స్వాధీన పరచుకొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం పూర్తయినదనీ, యీ సంస్థలు మరింత బలపడటంతో తెలంగాణ ప్రాంతంలో విశ్వవిద్యాలయ విద్యావ్యాప్తి మరింత త్వరిత గతిని జరుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

—

ఇప్పగూడెం రివెన్యూ సర్కిల్ గ్రామాల్లో కరవు

ఉపముఖ్య మంత్రి వద్దకు రాయబారం

(మా. వి.)

హైద్రాబాద్, డిసెం 23

"కరవు ప్రాంతాల పరిస్థితిని వెంటవెంట తెలుసుకోవటానికి ప్రభుత్వం ఆతురత పడుతున్నదనీ, ప్రజల నుండి అందే విజ్ఞాపన పత్రాల సత్వర పరిష్కారానికి, శిస్తుల వసూళ్ళ నిలుపుదలకు సత్వరముగా కరవు నివారణ పనులు జరుపుటకు ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు పంపబడుతున్నాయనీ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి శ్రీ కొండావెంకట రంగారెడ్డి తమను సందర్శించిన జనగామ తాలూకాలోని ఇప్పగూడెం రివెన్యూ సర్కిల్‌కు చెందిన పలుగ్రామాల ప్రజలకు చెప్పారు.

శ్రీ టి. హయగ్రీవాచారి నాయకత్వాన శ్రీయుతులు కె వెంకటేశ్వరరావు, సిహెచ్. లక్ష్మారెడ్డి (కొమాండ్ల) కె. రాంరెడ్డి (గోవర్ధనగిరి) ఆర్. వెంకటేశ్వరరావు (అశ్వరావుపల్లి) యం. మధుసూదనరావు (కంచనపల్లి) ఎల్. వెంకటయ్య(వెల్ది) డి. నర్సింహాచార్య (సర్‌పంచ్ రఘునాథపల్లి) ప్రభృతులు నేటి సాయంత్రం శ్రీ కె. వి. రంగారెడ్డిని సందర్శించి తమ ప్రాంతంలో ఏర్పడిన కరవు పరిస్థితుల విపులీకరిస్తూ మెమొరాండాన్ని సమర్పించారు.

క్రొనీడలు

అన్ని సమస్యలకు ఒకే ఒక సులుసూత్ర పరిష్కారం!

★

నేడు మనల్ని వేధించే అతి ప్రధాన సమస్య ఏమిటి? దేశపు వివిధ అభివృద్ధి ప్రణాళికలకై విదేశాలలో అప్పు సేకరణా? కాదు.....ఆహార సమస్యా? కాదు... దిన దినంపెరుగుతూవున్న నిరుద్యోగ సమస్యా? కాదు. ఆకాశాన్ని అంటుతున్న ధరలా? అంతకన్నా కాదు. మరేమిటి? పెరిగిపోతున్న జనాభా... అవును, మన నాయకులు కనిపెట్టారు! ఈ రహస్యాన్ని. పెరిగే జనాభాను నిరోధిస్తేనేకాని అన్ని సమస్యలకూ పరిష్కారం లభించదు. అప్పుడే దేశము ఎదుర్కొంటున్న అన్ని కష్టాలు తీరుతాయి.

మొదటి రెండు ప్రణాళికా కాలాల్లో జనాభా రేటు సాలీనా 1.2 శాతం నుండి 2 శాతానికి పెరిగింది. 1961 నాటికి ఈసంఖ్య 43.1 కోట్లకు 1966 నాటికి అనగా మూడవ ప్రణాళికాంతానికి 48 కోట్లకు పెరగగల ప్రమాదం ఉన్నది కావున సరైన సమయంలో మేల్కొని ఈజనాభా అధికోత్పత్తిని అరికట్టకపోతే మన ప్రణాళిక అంచనాలు, అన్ని స్కీములు తలక్రిందులవుతాయి.

జనాభా పెరుగుదలను నిరోధిస్తే చూడండి! దినదినం పెరుగుతూ ఉన్న నిరుద్యోగ సమస్యకు తమని బ్రేక్ పడ్డుంది విదేశాలనుండికోట్ల కొలది రూపాయలఆహారధాన్యాలు దిగుమతి చేసుకొనవలసిన అవసరం ఉండదు, వివిధ అభివృద్ధి ప్రణాళికలపేర విదేశీ ఋణాల సేకరించాల్సిన ఆవశ్యకతా ఏర్పడదు. జనాభా తగ్గి మార్కెట్‌లో వస్తువుల కొనేవారు లేకపోతే ధరలు చచ్చినట్టు తగ్గి తీరాల్సిందే కదా? రైళ్ళలో, ఆర్.టి.సి. బస్సుల్లో జనం రద్దీ పెచ్చడానికి, ఆస్పత్రుల్లో బెడ్‌లు లేకపోవడానికి, కాలేజీల్లో సీట్లు దొరక్కపోవడానికి కారణం ఏమిటి? జనాభా పెరుగుదలే... సినిమాహాళ్ళవద్ద మైళ్ళకొద్దీ క్యూ ఏర్పడి టికెట్లకై కొట్టుకోవడం దేనికి? జనాభా పెరగడమే.....

జనాభా తగ్గితే ఇన్ని రైళ్ళు, ఇన్ని ఆస్పత్రులు ఎందుకు? అన్నీ ఖాళీగా వుండవూ? కొత్త క్రొత్త ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం ఉండదు, క్రొత్తగా పాఠశాలలు కళాశాలలు పెట్టాల్సిన అగత్యంగూడా ఉండదు. కుటుంబాలో సభ్యులసంఖ్య పెరిగే కొద్దీ వచ్చే ఆదాయం చాలక గిజగిజ తన్నుకోవడం చూస్తునే ఉన్నాం కదా? సంసారములో సభ్యులు తగ్గినకొద్దీఆనందం పెచ్చుతుంది. చిలకాగోరెంకల్లా సుఖసంతృప్తుల్లో ఓలలాడవచ్చు అందుకే ప్రభుత్వం కుటుంబనియంత్రణాన్ని ప్రోత్సహిస్తున్నది. ఇందుకై 3 వ ప్రణాళికలో రు. 25 కోట్లు కేటాయింపబడినవి. ఇంత ప్రధాన సమస్యకు మనిషికి పడాడికి ఒక రూపాయచొప్పున చూచినా 240 కోట్ల రూపాయల కేటాయించడం అవసరం.

వచ్చే జనవరి 26 వ తేదీనుండి ఆరు రోజులపాటు హైద్రాబాద్ నగరములో కుటుంబ నియంత్రణ మహాసభలు జరుగనున్నాయి. ఆసందర్భములో ఈరంగంలో రాటుదేలిన నిపుణులు హేమాహేమీలు వందలాదిగా ఇచ్చట సమావేశము కానున్నారు. వారి పరిశీలనార్థం కొన్ని సూచనలను చేయడం అవసరం కాబోదు. మనది సమయోచిత తటస్థ విధానం,మన ఆయుధం సత్యం అహింసలు. కావున ఈ సమస్యా పరిష్కారానికై అహింసా ఆయుధాన్నే స్వీకరిద్దాం ఈ సమస్యా పరిష్కారంలో ఏమాత్రం నిర్బంధం కూడదుగా?

1. కుటుంబనియంత్రణకార్యక్రమాన్ని అతి వేగవంతంగా అమలుజరుపడానికై రాష్ట్ర స్థాయిలో, జిల్లాల స్థాయిలోఉన్న ఈసంఘాల గ్రామ స్థాయిలోను ఏర్పరచాలి.ప్రభుత్వం నాధిస్తున్న దేశాభివృద్ధి అనే వంటచేలను మిడుతల దండ్లలా జనాభా పెరుగుదల హరించి వేస్తున్నందున ఈ మహామారి నిర్మూలనకు విమానాల ద్వారా దేశమంతటా కుటుంబ నియంత్రణ పరికరాలను ఔషధాలను విరివిగా చల్లించాలి. ఈకార్యక్రమాన్ని ప్రతివారంరాకపోయినా నెలకొకసారైనా జరిపించడంవల్ల డి.డి.డి. స్ప్రేయింగ్ వలె సత్ఫలితాల సాధించవచ్చు.
2. ప్రతి గ్రామంలోను ఎన్ని కుటుంబాలున్నది, ఒక్కొక్క కుటుంబంలో ఎంతమంది సభ్యులున్నది సర్వే చేయించి ఎక్కువ సభ్యులున్న కుటుంబాలందు కుటుంబ నియంత్రణ సత్ఫలితాలన్ని కొనసాగించడానికి ఒక వాలంటీర్ దళాన్ని నిర్మించాలి. ఇట్టిదళాలు పట్టణాల్లో పల్లెల్లో వెలియాలి. ఇవి శాంతియుతమైన నినాదాలు సభలుసమావేశాలు ప్రదర్శనలతోపాటుఅవసరమైతేఅంతిమలక్ష్యసాధనకు సత్యాగ్రహాన్ని,నిరశనదీక్షలనుచేపట్టాలి.
3. జనాభా ఉత్పత్తిని తగ్గించని కుటుంబాలవద్దకువెళ్ళి వారి ఇండ్లముందు ఇట్టి వాలంటీర్ దళాలు శాంతియుతంగా సమావేశమవాలి. దేశభవిష్యత్తు సంక్షేమము దృష్ట్యా కుటుంబ నియంత్రణాన్ని అమలు జరపాలని విజ్ఞప్తి చేయాలి. అవిజ్ఞప్తి పని చేయకపోతే లైకాయింపు సమ్మెను ప్రారంభించాలి. అప్పటికి లాభంలేకపోతే ఆకుటుంబచర్యను ఖండిస్తూఅహింసాయుతమైన నినాదాలు చేయాలి. ఆతర్వాత నిరాహార దీక్షను, ఇంకా అవసరమైతే ఆమరణ నిరశనదీక్షను చేపట్టాలి. ఆవిధంగా హృదయపరివర్తనాన్ని సాధించవచ్చు తమని.
4. ఈ కార్యక్రమంలో మన అభివృద్ధి ప్రణాళికలకు గండ్లుపడవు; నిస్సందేహంగా ఆహార ధాన్యాలధరలు తగ్గుతాయి. అదేవిధంగా జీవన వ్యయ ప్రమాణం తగ్గి తీరుతుంది! దేశ అభివృద్ధి శరవేగంతో సాగి, జాతీయాదాయము పెరిగి, సుఖసంతృప్తులు శాంతి కోల్లలుగా లభిస్తవి.!!

[సిహెచ్]

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి

ప్రయివేటు రంగంపైనే ఎక్కువ ఆధారపడవలసి వచ్చిన పరిస్థితి

హైద్రాబాద్, డిసెం 24

తృతీయ పంచవర్ష ప్రణాళికలోని కేటాయింపు చాలతక్కువైనందున ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి ఎక్కువగా ప్రయివేటు రంగంపై ఆధారపడి ఉంటుంది. తృతీయ ప్రణాళికలో ఆంధ్ర పేపర్ మిల్స్ (రాజమండ్రి) అభివృద్ధికి రు. 4 కోట్లు, మిగిలిన వాటికి రు. 2 కోట్లు మాత్రమే కేటాయింపబడినవి.

పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పినా దాని పెట్టుబడి రు. 1 కోటి మాత్రమే అయినందున అది అంత సహాయం చేయలేదు.

ప్రాగా, ఆల్విన్స్, సింతటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ, స్టార్జుప్లాంట్, రేయన్ పల్ప్ ఫ్యాక్టరీల అభివృద్ధి కృషికూడ కొనసాగుతున్నదన్నారు.

భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ

భారీ ఎలక్ట్రికల్ పరిశ్రమకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం వచ్చే జనవరి మొదటి వారంలో హైద్రాబాద్ వస్తుంది.

ఆ జట్టు గత నెలలో హైద్రాబాద్ వచ్చి లింగంపల్లిలో ఆ ఫ్యాక్టరీని నెలకొల్పే అంశాన్ని పరిశీలించి వెళ్ళింది.

.....

తెలంగాణాలోని కమ్యూనిటీ రేడియోలు

కొత్త లైసెన్సులు సంస్థలే తీసుకోవాలి

హైద్రాబాద్, డిసెంబరు 24

1960వ సంవత్సరము వరకు తెలంగాణా ప్రాంతంలోని రాష్ట్ర ప్రభుత్వముచే నిర్వహించబడుచున్న కమ్యూనిటీ రేడియోలకు లైసెన్సులు పొందుట, వాటిని రిన్యూ చేయుట రాష్ట్ర సమాచార, పౌరసంబంధముల శాఖచే నిర్వహించబడుచుండెడిది 1961వ సంవత్సరమునుండి కొత్త లైసెన్సులు పొందుట, ఇప్పుడున్న లైసెన్సులు రిన్యూ చేయు బాధ్యత ఆయా సంస్థలకు యిచ్చుటకు రాష్ట్రప్రభుత్వము నిశ్చయించారు.

1960వ సంవత్సరమునకు తీసికొనిన లైసెన్సులు దగ్గరలో ఉన్న పోస్టాఫీసులలో దాఖలుచేసి, 1961వ సంవత్సరమునకు వలయు లైసెన్సులను అవసరమైన ఫీజును చెల్లించి 31-1-61 లోపల, ఆయా సంస్థలు పొందవలయును.

ఇందు నిమిత్తము. పాఠశాలలోని రేడియోలకు రు. 8లను, పంచాయతీ మొదలగు యితర సంస్థలలోని రేడియోలకు రు. 10 లున్నూ పోస్టాఫీసులలో చెల్లించ వలయును. ఇంతవరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధముల శాఖచే లైసెన్సు ఫీజు నిమిత్తం పంచాయతీ మొదలగు సంస్థల నుంచి వసూలు చేయబడుచున్నది. 10లు, పాఠశాలలనుంచి వసూలు చేయబడుచున్నది. 8లు, 1-1-1961 నుంచి వసూలు చేయబడును.

కొత్త లైసెన్సులు పొందుబాధ్యత కాని, ఇప్పుడున్న లైసెన్సుల రిన్యూ చేయు బాధ్యత కాని 1-1-1961నుండి ఆయా సంస్థలదే.

శ్రీ వి. కె. కృష్ణమీనన్

స్వదేశానికి ప్రయాణం

న్యూయార్క్, డిసెం 24

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి సాయంత్రం విమానంలో లండన్ మీదుగా స్వదేశానికి బయలుదేరారు.

కాంగో పార్లమెంటు సమావేశం కావాలనీ, రాజకీయ ఖైదీలను విడుదల చేయాలనీ భారతదేశం కోరుతున్నదనీ, అక్కడి భారత సైన్యం విషయమై భారత ప్రభుత్వం మొత్తం పరిస్థితిని పరిశీలించి ఒక నిర్ణయాన్ని గైకొంటుందనీ అన్నారు.

జాతీయ భవన నిర్మాణ కార్పొరేషను

రు. 2 కోట్ల మూల ధనంతో స్థాపన

న్యూఢిల్లీ, డిసెం 24

కేంద్ర ప్రభుత్వం తాలూకు భవన నిర్మాణ కార్యక్రమాన్ని ఇతర సివిలు పనులను నిర్వహించడానికి భారత ప్రభుత్వం వర్క్సు, భవననిర్మాణ సరఫరా మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన జాతీయభవననిర్మాణకార్పొరేషనును ఏర్పాటు చేసింది ఈకార్పొరేషను రాష్ట్రప్రభుత్వాలకు ఇతర స్వయంపాలిత కార్పొరేషన్లకు వాటి వాటి సివిలు ఇంజినీరింగు ప్రాజెక్టులు నిర్వహణలో కూడా తోడ్పడుతుంది. 1958వ సంవత్సరపు భార

గోలకొండ పత్రిక

వ్యాసానుబంధం

హైద్రాబాదు. 25 - 12 - 60 ఆదివారం

ప్రపంచ శాంతికై పరితపించిపోయిన గాంధేయ ఆర్థిక తత్వవేత్త

శ్రీ జె. సి. కుమరప్ప జీవితగాథ

శ్రీ జె. మునిస్వామి

డాక్టర్ జోసెఫ్ కార్నీలియస్ కుమరప్ప బహు కాలము నుంచి రుగ్మతావస్థలో బాధపడుతూ గత 30 జనవరి 1960 నాటివాత్రి మద్రాసు జనరల్ ఆసుపత్రి ఆవరణలో తమ చిరవాంఛిత పరమపదమందు కున్నారు. ముప్పయి ఏండ్లుగా గాంధీగారి సహచరత్వంతోటి స్వరాజ్యాందోళనలోనైతేనేమి, భారతీయ గ్రామపునర్నిర్మాణోద్యమంలో నైతేనేమి, పరిశుద్ధ లక్ష్యము తదాచరణలో నైతేనేమి జాతిపిత భుజముతో భుజము కలిపి పోరాడిన కార్యశూరుడు శ్రీ జె.సి. కుమరప్ప. ఆయన మనమధ్య నుంచి దాటుకునిపోవడం మన జాతీయ జీవితానికి తీరని దెబ్బకాదని ఎవరనగలరు. అహింసాయుధ సంరంభంలో అట్టుడికిపోతున్న ప్రపంచానికి అపచారం. జరుగలేదని యెలా చెప్పగలం.

ఇంతమంది గాంధీజీ అనుయాయులు నిండుకొని ఉండగా ఒక కుమరప్పగారిని గురించి చెబుతూ అసామాన్యుని వచించడంలో అతిశయోక్తి కనబడవచ్చును. కాని ఒక క్రిస్టియను పరివారంలో జన్మించి, పాశ్చాత్య వేషభాషల పాలు దాగివి, విదేశాలలో విస్తృతంగా పర్యటించి, యూనివర్సిటీ డిగ్రీలని పూనికతో సాధించి, బహువ్యాప్తమైన నాగరికతా జీవితములో మెసలుతూ తుదకు పేదతో అలికిన నేలమీద కూర్చొనడం నేర్చుకున్నారంటే, భారత గ్రామోన్నతికి పరితపించారంటే, గ్రామీణ జీవన పంథాను ఆదరించి అనుసరించారంటే నిజంగా ఇది అసామాన్యమే అవుతుంది. స్వదేశీ, స్వావలంబనము, గ్రామీణ స్వయం పరిపూర్ణత, కేంద్రీకరణ, వికేంద్రీకరణ, హింస, అహింస, ఇత్యాది శబ్దముల తత్త్వార్థములకు భక్తికవితా వ్యాఖ్యానమో అన్నట్లుగా ఈయన గ్రంథములను సంతరించి పెట్టారు. గాంధీజీ ప్రవచించే ఖాదీమోదయిన గ్రామీణ వృత్తులను స్వీకరించటం అంగీకారద్ధతో అనుసరించటంగాని, విజ్ఞాన యుగధర్మం నుంచి తిరుగుముఖము పెట్టడంగాని కాదని, అది అభ్యుదయ పథంలో పయనించే సునీతనైజ్ఞానిక దృక్పతిభావిశేషమని ఈయన గ్రాంథిక విషయాలు చెప్పులు నులిమి చెప్పినట్లుంటాయి. అర్థశాస్త్రే సర్వశుచిః అను ఆరోగ్యోక్తి ప్రకారం పరిశుద్ధమైన అర్థశాస్త్రముద్వారా జీవితమును సర్వవిధముల శుచి మంతము చేయు విధమును ప్రతిపాదించి, అర్థము పరమార్థమునకు సాధనమన్న వేద వాక్కును సార్థకపరచిన మహాపురుషుడు స్వర్గీయ శ్రీ జె. సి. కుమరప్ప. జనవరి 4 ఈయన జన్మ దినము. ఈ రోజున ఈయన జీవిత గాథా సంస్మరణము భారతీయులకు పుణ్య స్మరణము.

జననము:- 1982 జనవరి 4వ తేదీన తమిళ ప్రాంతమునకు చెందిన తంజావూరు పట్టణమందలి క్రిస్టియను పరివారంలో ధర్మపరాయణులైన పుణ్యదంపతుల గర్భమునుంచి శ్రీ జె. సి. కుమరప్ప జనన మొందినారు. వీరికి సంతానము పండ్రెండుగురు. ఇందులో శ్రీ కుమరప్పతో మిమ్మిదవ సంతు. ఈయన బాల్య నామము జోసెఫ్ చెల్లాదురై. తల్లిదండ్రులీ తనను చెల్లా అని ముద్దుగా పిలిచేవారు. తండ్రి యస్. జి. కార్నీలియస్ ప్రజా కార్య విభాగంలో ఒక మోస్తరు ఉద్యోగి. తల్లి కరుణామయి, దాన శీల. బాల్యము: పూవు పుట్టగానే పరిమళముతో గుబాళించడం దాని సహజ లక్షణం. పసిపాప చెల్లా పరిశోధనా దృష్టి, తత్వ జిజ్ఞాస, తత్వ నిష్ఠ మొదలయిన సుగుణములు తల్లిదండ్రులను ఆలరింపజేసేవి. ఒకతూరి కుమరప్ప నిత్యపరివారము తంజావూరునుంచి నీడమంగళానికి వనభోజన విహార యాత్రకని బయలుదేరి వెళ్లింది. తిరిగి వచ్చే సమయంలో చెల్లా తన పరిజనం నుంచి తప్పుకొని యెక్కడో గుంపున కలిసిపోయాడు. తుదకు వెనకకి పట్టితే రైలింజను దగ్గర కనబడినట్లు తెలిసింది రైలు ఇంజను ఎలా పని చేస్తుందో చూడటానికని చెళ్ళాడట. ఈ కిశోర యంత్ర పరిశోధకుడు మరొకతూరి తండ్రి బజారుకెళ్లి లాంతరు తెమ్మని ఆజ్ఞాపించాడు. ఆ సమయములో ఒక మిత్రుని కలుసుకొంటానని మాట ఇచ్చాడు. అందుచేత ఇప్పుడు తేలేదన చెల్లా వెళ్లిపోతాడు. ఇలాంటి సందర్భాలలో తండ్రి పుత్రోత్సాహంతో పొంగిపోయేవాడు. విద్యాభ్యాసము:- తమ సంతానానికి ముఖ్యంగా విద్యా ధనం సమకూర్చిపెట్టాలని తల్లిదండ్రుల ఉబలాటము. ముక్కు పచ్చలారని ముని ప్రాయంలోనే చెల్లా పాల్సు హైస్కూలులో మెట్రిక్యులేషన్ పరీక్ష ఇచ్చాడు. ఆనంతరం వెస్లెయాన్ మిషన్ కాలేజీలో ఇంజనీరింగు సబ్జెక్టుతో ప్రవేశించడానికి ప్రయత్నించాడు. కాని అది సుదరలేదు. ఆనంతరం స్నేహితుడైన స్కాటు మాష్టరు సలహా ననుసరించి 1913 లో వ్యాపారపు లెక్కల విషయము ఆకౌంటెన్సీ నేర్చడానికని లండన్ వెళ్ళాడు. అయిదు సంవత్సరముల అనుభవానంతరం పట్టభద్రుడై తిరిగి ఇల్లు చేరుకున్నాడు. భారత దేశం తిరిగి వచ్చిన తరువాత ఒక తెల్లవారి వ్యాపార సంఘము సంబంధముతో ఆయన అకౌంటెంటుగా ప్రాక్టీసు ప్రారంభించాడు. 1927 లో బొంబాయి కామర్స్ కాలేజీలో ప్రొఫెసరుగా చేరారు. 1927 వ సంవత్సరంలో అమెరికానుంచి బి. యస్. సి. డిగ్రీపొంది వచ్చాడు. 1928 న కొలంబియాలో యం. ఎ. పట్టభద్రుడయ్యాడు. ఈ సందర్భంలో ఈయన వ్రాసిన పబ్లిక్ ఫైనాన్స్ అవర్ ప్రాపర్టీ అను వ్యాసము ఈయన దేశభక్తిని, ప్రతిభా విశేషాలను జిగేలుమని మెరిపించి ప్రముఖుల కనులను మరిమిట్లు గొలిపింది.

గాంధీగారితో సంపర్కము:

పాశ్చాత్య వేష భాషలు, ఆచార వ్యవహారాలు రూపుగట్టినట్లుగా 1929 వ సంవత్సరం శ్రీ కుమరప్ప అమెరికానుంచి భారతదేశం వచ్చారు. గాంధీజీ బొంబాయిలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మీటింగులో పాల్గొనడానికని వచ్చి మణిభవన్‌లో విడిదిచేశాడు. మిత్రుల ప్రేరణ పొంది తన వ్యాసాన్ని గాంధీగారికి చూపాలనే ఉద్దేశంతో కుమరప్ప బొంబాయివచ్చి మణిభవన్‌లో ప్రవేశించాడు. కాని ఇంటర్వ్యూకు సమయంలేదని గాంధీజీ సెక్రెటరీ శ్రీ పారేలాల్ చెప్పటంతో మొదటి తూరి గాంధీజీతో కలియడం జరుగలేదు.

అనంతరం సధర్మతీర్థ ఆశ్రమంలో తన్ను కలుసుకోవలసిందని గాంధీజీ నుంచి సందేశం వచ్చింది. కుమరప్ప సత్యాగ్రహాశ్రమం వెళ్ళాడు. మధ్యాహ్నము గడియలకు గాంధీగారితో కలుసుకోవాలి. ఆక్రమంలో ఒక అతిథి గృహంలో ఆయనకు వసతి యిచ్చారు. అందులో ఒక మంచము, ఒక చిరుచాప మాత్రమే ఉండేవి. ఈ దారిద్ర్యం కుమరప్పకు ఆసహ్యమనిపించింది. తొందరగా పని ముగించుకుని పరుగెత్తిపోవాలనుకున్నాడు. తాను గాంధీజీని కలుసుకున్న సందర్భాన్ని శ్రీ కుమరప్ప స్వయంగా ఇలా వ్రాస్తున్నాడు: "ఎగుడుగా చెట్టుక్రింద ఆవు పేడతో పరిశుభ్రంగా అలికిన నేల మీద కూర్చొని ఆయన వ్రాస్తూ కూర్చున్న దయోన్ముఖుని చూచాను. అంతకుముందు ఎన్నడూ యీ రాట్నాన్ని నేను ఎరుగను. చేతి చెత్తం ఊతగా నిలబడ్డాను. నా వంతుకు యింకా పది నిమిషాలు మిగిలిఉంది. ఐదు నిమిషాలు తరువాత ఆ వృద్ధుడు మొగమెత్తి చూచాడు. బోసినోరు విప్పి మందస్మితము చేశాడు. కుమరప్పా, అని ప్రశ్నించాడు. ఎకాఎకిన చలించిపోయి ఆ ప్రశ్నించిన వ్యక్తి గాంధీగారేమో అన్న శంకతో, మీరు గాంధీగారా? అని ప్రశ్నించాను. ఆయన తల ఊపుతూ అవునని సూచించటంతోటే చేతి చెత్తము ఆవల పడవేసి, తటాలున పేడతో అలికిన ఆ నేలమీద చతికిలబడ్డాను నేల్కూర్చొజరు మడతలు ఏమైనాయో నాకు స్పృహ లేదు. నా దురవస్థను చూచి ఒకాయన ఇంట్లో నుంచి ఆదుర్దాగా కుర్చీ తీసుకుని వచ్చాడు. ఆయన మరెవరోగాదు, గుజరాతు విద్యాపీఠము ప్రిన్సిపాలు శ్రీ కాలేల్కర్ గారు. అప్పుడు గాంధీజీ లేచి కుర్చీమీద కూర్చోండని అనునయించారు. ఫరవాలేదు బాగానే వుంది. నేనిక్కడ కూర్చోవాలనే కూర్చుంటున్నానని నేను సమాధానం చెప్పాను.

గాంధీగారు శ్రీ కుమరప్ప వ్రాసిన పబ్లిక్ ఫైనాన్స్ అవర్ ప్రాపర్టీ అనే వ్యాసం చూశారు. తాను కావాలనుకుంటూన్న ఆర్థికశాస్త్రమిదేనన్నారు. నమూనాకు గుజరాతు ప్రాంతంలో ఒక తాలూకా ఆర్థిక పరిస్థితులను సర్వే చేయాలని కుమరప్పను కోరారు. అనంతము గుజరాతు విద్యాపీఠంలో నివసిస్తూ కాకా కాలేల్కర్ జీతో కూడా శ్రీ కుమరప్ప యీ పని ప్రారంభించాడు. ఈయనకు అప్పటికి గుజరాతీ భాషగాని, హిందీ భాషగాని తెలియవు. తమిళమైన తెలుగునని చెప్పడానికి సందేహమే. దీనికితోడు శ్రీ కుమరప్పగారి పాశ్చాత్య వేష భాషలు చూచి "ఈయన యేమిటి, మన విద్యాలయంలో గ్రామీణ అర్థశాస్త్ర పరిశోధన చేయడమేమిటి, అని కాకాజీ పూర్తిగా చల్లబడిపోయాడు. అనతి కాలంలోనే శ్రీ కుమరప్ప టోపీ, ఖద్దరు చొక్కాలను ధరించటము ప్రారంభించారు. ఈ వేషంలో కుమరప్ప అమాయకంగా కనబడేవారు. చుమత్కారంగా మాట్లాడటం, నవ్వులొలుకు విసరటం, పరిహసించటం, అపహసించటం మొదలయిన చేష్టలు శ్రీ కుమరప్ప జీవితంలో చిక్కదనం తెచ్చేవి.

భారత దేశంలో బ్రిటిషువారి ఆర్థిక సిద్ధాంతాలు అంకెలు గారడీలుగా ఉంటూ నమ్మదగినవి కాకుండేవి. గాంధీగారివిషయము శ్రీ కుమరప్పకు తెలియపరచి, సరైన ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడము ముఖ్యంగా చేయవలసిన పనిగా ప్రబోధించారు. ఈ ప్రకారమే మొట్టమొదట శ్రీ కుమరప్పగారు గుజరాత్‌లో మాతార్ ప్రాంతమును సర్వే చేసి, ఆ ప్రతిని గాంధీగారికి అప్పగించారు.

అర్థశాస్త్ర పరిశోధన:

అర్థశాస్త్ర పరిశోధనలో శ్రీ కుమరప్పగారి యోగ్యత అంజలు వేసికొంటూ ముందుకుపోయింది. భారత దేశ ఆర్థిక లోటును పరిశీలించడానికని భారత జాతీయ కాంగ్రెసువారు ఒక కమిటీని నియమించారు. దానికి కుమరప్పగారు సెక్రెటరీగా ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ రిపోర్టు భారత జాతీయ జీవనానికి ప్రాణతుల్యమని పేర్కొనవచ్చును. రిపోర్టు ప్రకటింపగానే కుమరప్పగారి కీర్తి పరిమళములు భారత జాతీయ మందిరాన్ని మధుర సువాసితంగా చేసివేశాయి. ఇక వీరినుంచి ఎంతో పొందగలమనే ఆశలు ప్రజానీకంలో పెల్లుబికి వచ్చాయి.

వైజ్ఞానిక ప్రగతి

ఎక్స్‌రేలవల్ల నేడంత ప్రమాదం లేదు

ఆధునిక యుగంలో వ్యాధి పరీక్షలనకీ, వ్యాధినిర్ణయాలనానికీ ఎక్స్‌రే చికిత్స ఎంతో ఉపయోగపడుతున్న సంగతిఅందరికీ తెలిసినదే. 1895వ సంవత్సరములో జర్మన్ శాస్త్రవేత్త కాన్‌రాడ్ రెయింట్‌జెన్ ఎక్స్‌రేలని కనిపెట్టిన నాటినుంచి నేటివరకూ, యీ రేడియేషన్ కిరణాలఫలితంగా లక్షలాది ప్రజల ప్రాణరక్షణకి ఒక అమూల్యమైన వైద్యసౌకర్యం ఏర్పడింది. ఈ ఎక్స్‌రేలు సక్రమంగా వాడినన్నాళ్లు మానవజాతి అభ్యుదయానికి అవిచ్ఛిన్నంగా ఉపయోగపడుతున్నా అశ్రద్ధచేతగాని, అజ్ఞానంచేతగాని, పొరపాటునగాని దుర్వినియోగం చేస్తే అవి ప్రాణాపాయకరమైనవన్న సంగతికూడా మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. ఆ జాగ్రత్తవల్ల ఎన్నో ప్రాణాలు వాటికి ఆహుతి అయాయి. అందుకనే ఎక్స్‌రేలతో వైద్యంచేసే వైద్యుల ప్రాణరక్షణకీ, ఎక్స్‌రే చేయవల్సిన రోగుల ప్రాణరక్షణకీ ఎంతో జాగ్రత్త, శ్రద్ధ తీసుకుని వారి భద్రతకి తగుచర్యలు తీసుకుంటారు.

ఎక్స్‌రేల సహాయంతో ఫొటోలు తప్పనిసరిగా తీయవల్సి వచ్చినప్పుడు వాటివల్ల ప్రాణభయం, ప్రమాదము లేకుండా చూడడంకోసం శాస్త్రజ్ఞులు, వైద్యులు చిరకాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్స్‌రేల ప్రమాదాలకి గురికాకుండా ఉండేటంత స్వల్పకాలంలో యీ ఫొటోలు తీయడానికి వారెన్నో చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఆకొంచెం కూడా ప్రాణాపాయం, తీవ్రప్రమాదాలు కలగజేయకపోయినా ఆరోగ్యానికి మంచిది కాదనే భావం చాలామంది శాస్త్రజ్ఞులు వ్యక్తపరిచారు. అందుచేత రోగులని ఎక్స్‌రేలకి గురిచేసే కాలపరిమితి ఇంకా తక్కువ చేయడానికి పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ మధ్యనే ఈశాన్య జర్మనీలోని ఎర్లాంజన్ విశ్వవిద్యాలయానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ విల్‌హెల్మ్ స్టర్‌మర్ ఒక కొత్తరకం ఎక్స్‌రే ఇమేజి - కన్‌వర్టర్ ఏమ్‌ప్లిఫయర్ కనిపెట్టాడనీ, దీనివల్ల రోగులని వైద్య అవసరాలకిగాని, ఫొటోలకోసంగాని, ఎక్స్‌రేలకి గురిచేయవల్సిన కాల పరిమితి ఇదివరకటి కాలపరిమితిలో నూటనాలుగవ వంతుకి తగ్గిపోతుందనీ, ముఖ్యమైన సంగతి విన్నాం. అంతేకాకుండా ఈకొత్త పరికరంవల్ల ఎక్స్‌రేలవల్ల కనబడే మామూలు యీ పరికరపు ఫ్లోరోసెంట్ తెరమీద కనిపించే చిత్రంకన్న ఆరు రెట్లు స్పష్టంగా కనిపిస్తుందనీ ఎక్స్‌రే ఫొటోలు ఇదివరకటికన్న రెండింతలు పెద్దవి తీయవచ్చునని తెలుస్తోంది.

ఈ కొత్త పరికరం పైకిచూస్తే ఇంతవరకూ ఎక్స్‌రే పరీక్షలకోసం ఉపయోగిస్తున్న "ఫ్లోరోస్కోప్" యంత్రంలాగే వుంటుంది. ఈ కొత్త పరికరాన్ని జర్మనీ ఆస్పత్రులలోనూ వైద్యశాలలలోనూ ప్రస్తుతం పరీక్షిస్తున్నారు.

దీనిలో లాభదాయకమైన మరో విషయం వుంది. ఈ యంత్రంతో తీసిన బొమ్మ అరగంటవరకూ చెదిరిపోకుండా పాడవకుండా ఉంటుంది. దీనివల్ల వైద్యపరీక్షకి ఇతోధికంగా సౌకర్యం కలగడం మాత్రమేకాక విజ్ఞానరంగంలో చాలా లాభదాయకమైన కొత్త యంత్రాలు కనిపెట్టడానికి దీనివల్ల అవకాశం ఏర్పడింది. ఈ యంత్రంలో అదనంగా మరో "ఎలక్ట్రాన్ బీమ్" ఏర్పాటుచేసి మరికొన్ని పరికరాలు చేరిస్తే యెత్తున ఎగిరే విమానం గడచిన అరగంటలోనూ ఎలా ప్రయాణంచేసిందో తెల్సుకోడానికి వీలయ్యే కొత్త రాడార్ యంత్రం తయారు చేయడానికి అవకాశాలు కనబడుతున్నాయి.

పోస్టు యంత్రాలు

జర్మనీలో యీమధ్య అతి కాంతివంతమైన ఒకరకం సిరాతో పోస్టు బిళ్ళలు ముద్రిస్తున్నారు. దీనివల్ల మనుష్యుల సహాయం లేకుండా ఎలక్ట్రానిక్ యంత్రాలే ఉత్తరాలను వేరుచేసి, ఎక్కడికి పంపవల్సిన ఉత్తరాలను అక్కడికి పంపడానికి వీలవుతుంది. ఈ బిళ్ళలనుంచి వెలువడే కాంతి కిరణాల సహాయముతో ఎలక్ట్రానిక్ యంత్రాలు త్వరితగతిలో పని చేయగలుగుతున్నాయి. వీటిని ఇప్పటికిప్పుడే డారన్‌స్టెడ్ మ్యూనిచ్ నగరాలలో ప్రవేశపెట్టారు. వీటివల్ల యెంతో లాభం చేకూరుతోంది.

—"ఇంట్రా"

సౌభ్రాత్రము

శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి

(అవి బందిపోటు దొంగల ముఠాలు వైజాగ్ లో ప్రబలియున్న రోజులు. వారి అత్యాచారాలకు బలి కానివారు అరుదు. ఒకనాడు ఫాహియాను తోడిసన్యాసులతో పరిపాలమునుకోయుచుండగా దొంగల గుంపు వారి పొలముపై పడెను. అప్పుడు ఫాహియాను ఇట్లుపలికెను:)

"సోదరులార సస్యములు చూఱగొనంగ శ్రమింపనేల? మ
ర్యాదగ నేను మీకిపుడు నాకలిదీరగ; ఏల దీనికై
యీదృశ మారణాయుధములిట్టి యమానుషపుం బ్రవర్తనల్
కాదన కెంతగావలయు గైకొనుడంతయుం చిత్తతృప్తిగా.

మిమ్ము గనుంగొనంగ మది మిక్కిలి జాలి జనించుచుండె; పూ
ర్వమ్మున జన్మమందిటులు పాపములెన్ని యొనర్చినారో, ఘో
రమ్మగు లేమి మీకిపుడె ప్రాప్తిలె; ఇప్పుడుగూడ నిట్టి పా
పమ్ముల పీడకున్న నెటు వచ్చును మీకిక మంచి పుట్టువుల్?.

మన కడుపింత నింపుకొను మార్గము తిన్న నిదింకలేదె? నె
మ్మనమున జాలిలేకిటులు మానవులం దెగటార్చి వారి వౌ
ధనములు మూట గట్టికొని "దార నుతోదర పోషణ"మ్ము సా
గిన నరకమ్మునం బడుటకే గద తోర్పగ; గ్రహింప బూనుడీ!.

మీ దౌర్జన్య పిశాచి నోటబడి స్తంభీభూత వైతన్యులై
ఏ దిక్కుం గనలేక ఎందరు జనుల్ హీనస్థితిం జెందిరో
ఆ దౌర్భాగ్యుల యార్తనాదముల దైన్యమ్మింయకం తేనియున్
మీ దృష్టిన్ బడలేద మీ యెడద స్పందింపంగ లేదా దయన్.

బలవంతముగ చెవుల్ బట్టి రక్తము గార్చి
గ్రహియించిట్టి జూంకాల జోడు
ఏ పాపపు ఉరుగని యెలనాగ మెడనుండి
పుటుకున ద్రెంచిన పుస్తె బిళ్ళ
ముసి మైనురచిన ముద్దిరు జడనుండి
కోసిన బంగారు కుచ్చు గంట
తీయని కలలలో తేలిపోయిన కాంత
ముక్కున ద్రుంచిన ముత్తియమ్ము
ఒక్కటొక్కటి విస్పష్ట వాక్కుతోడ
చెప్పు కన్నీటి గాథ నీ చెవుల బడకో
అనర్థులై యేడ్చువారి దీనారవంబు
శిలలనైన ద్రవింపంగా జేయుచుండ."

అని సౌభ్రాత్రము రూపముంగొనిన ఫాహ్యాన్ దివ్య వాచామృతమ్మును వర్షింపగ సౌశీలతామృతులయి నెమ్మెదుల్ నవజ్ఞావ దీప్తిని జెల్లగొందగ, చోరులెల్లరతిభక్తిన్ మ్రొక్కి సస్యమ్ములం గొనకే మిల్లిరి క్రొత్త జీవితపు నిగ్గుల్ దారి చూపింపగా.

వనస్పతిని గురించిన యదార్థము

వనస్పతి ఆరోగ్యమునకు మంచిదికాదని తప్పు అయిన మరియు దురభిప్రాయము కలిగించే ఎన్నో అభిప్రాయములు పత్రికలు మొదలైన వాటిలో వెలువడ్డాయి. అవి యదార్థములమీద కాని, శాస్త్రీయమైన నిరూపణల మీద కాని, ఆధారపడినవి కావు.

వనస్పతి లేక షార్టెనింగ్ మరియు హైడ్రోజెన్ తో పేర్కొన్న నూనెలు తయారవడము మరియు వానిని వాడడము 50 ఏళ్ల కంటె ఎక్కువ కాలమునుండి ప్రారంభమైనది. అప్పటినుండి భారతదేశపు మరియు విదేశీయ శాస్త్రజ్ఞులు అవి ఆరోగ్యకరమైనవని, పుష్టినిచ్చేవని ఎన్నో పరిశోధనలు జరిపి వారి నిశ్చయమైన అభిప్రాయములను తెలుపుతూ వచ్చేరు. ఈ విషయముమీద అభిప్రాయములను తెలియచేయుటకు అర్హతగల కొందరు శాస్త్రజ్ఞులు మరియు జననాయకులు వెలువరించిన అభిప్రాయములు యీ క్రింద పొందుపరచబడ్డాయి :

* * *

"వనస్పతి ఆరోగ్యకరమైన పదార్థము మరియు దాని వాడకము హెచ్చవుటలో పుష్టిని కలిగించుట దృష్ట్యా ఏమీ అభ్యంతరము లేదు."

— డా. డబ్ల్యు. ఆర్. ఎయ్‌క్‌రోయ్‌డ్, భారతదేశపు మాజీ డైరెక్టర్ ఆఫ్ న్యూట్రిషన్ రిసెర్చ్ కౌరియు ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ యొక్క డైరెక్టర్ ఆఫ్ న్యూట్రిషన్. (1946 సం॥)

* * *

"వనస్పతి ఆరోగ్యమునకు హాని కలిగించదు."

— 1947-49 సం॥లలో భారత ప్రభుత్వపు కోరికపైన జరపబడిన పరిశోధనలలో తేలిన విషయము.

* * *

"వనస్పతి ఆరోగ్యకరమైన మంచి ఆహారము కనుక దానిని వాడనీయాలని నా సలహా."

— డా. (సర్) ఎస్.ఎస్. భట్‌నాగర్, కె.టి., డి.ఎస్.సి., ఎఫ్.ఆర్.ఐ.సి., ఎఫ్.ఆర్.ఎస్., డైరెక్టర్ జెనరల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్. (1949 సం॥)

* * *

"వనస్పతిని వాడుట ఆరోగ్యమునకు హానికరము కాదనే సత్యము ప్రభుత్వమునకు విశదమైనది. శాస్త్రీయముగా మరియు వైద్యశాస్త్రరీత్యా జరపబడిన అనేక పరిశోధనలలో వనస్పతి లేక అటువంటి పదార్థములు ప్రపంచములో నాలుగింట మూడు పాళ్లలో వాడబడతాయని మరియు అందువలన ఎవరూ నష్టపడలేదని తేలుతోంది."

— భారత ప్రధాని పండిత్ నెహ్రూ పార్లమెంటులో 10వ. జూన్ 1952 సం॥లో పై విధముగా అన్నారు.

* * *

"హైడ్రోజెన్‌తో పేర్కొన్న నూనెల పరిణామములు పూర్తిగా పరిశోధింపబడినవి. ఈ పరిశోధనల ఫలితముగా వేరుశెనగ నూనె, నువ్వుల నూనె వంటి శాకనూనెలు మరియు 37°C ఉష్ణోగ్రతలో కరిగేలా వాటిని పేర్కొనేలా చేసి తయారుచేసిన వనస్పతి దాదాపు వెన్నవలె పోషకమైనవని నిరూపింపబడినది. హైడ్రోజెన్‌తో పేర్కొన్న నూనెలూ మామూలు నూనెవలె జీర్ణమగును. హైడ్రోజెన్‌తో పేర్కొనేలా చేయబడిన నూనెలుకూడ ఆహారపదార్థములలోని కేల్షియమ్‌వంటి పోషకములను దేహము యిముడ్చుకొనుటలో మామూలు శాకనూనెలు మరియు వెన్నవలె సహాయపడతాయి. ఇంకా, భారతదేశములో అమ్మబడుతున్న వెన్న మరియు పేర్కొన్న నూనెల నుండి విటమిను 'ఎ' దాగా అభివృద్ధిస్తుంది."

— కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మర్‌కర్ 11వ. డిశెంబరు 1959 నాడు లోక్ సభలో ప్రకటించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్‌యొక్క తీర్పు.

* * *

వనస్పతి ముఖ్యముగా ఎంతో పుష్టికరమైనది. దాని ప్రతి టన్ను 700 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'ఎ' మరియు 56 ఇంటర్‌నేషనల్ యూనిట్ల విటమిను 'డి'తో ఎక్కువ పుష్టికరము చేయబడినది. కనుక, వనస్పతి, వెన్న, నేయి మొ॥ వాటివలె పుష్టికరమైనది మరియు విటమినులు చేర్చబడని మామూలు నూనెల కంటె ఎక్కువ పుష్టికరమైనది.

కనుక భారతదేశములో 30 ఏళ్లకు పైగా వనస్పతి యిళ్లలో ప్రతి నిత్యమూ వాడబడుతూ ఉండడములో ఆశ్చర్యమేమీలేదు. గత 18 ఏళ్ల నుండి అది సైనికుల ఆహార పదార్థములలో వాడబడుతోంది. శరణార్థుల క్యాంపులు, హోటళ్లు, క్లబ్బులు, ఆస్పత్రులువంటి అన్నిచోట్లా వనస్పతి సత్యమూ వాడబడుతోంది.

ఎక్కువ వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి :

ది వనస్పతి మ్యాన్యుఫేక్చరర్స్ అస్సోసియేషన్ ఆఫ్ ఇండియా

ఇండియా హౌస్, ఫోర్ట్ స్ట్రీట్, బొంబాయి-1

JWT-VMA. 939

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాది లేహ్యము

లోహాభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతుబాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ వైద్య శాల
తాళ్లరేవు (పశ్చిమగోదావరి జిల్లా)

సీరియల్ | నీ | వే | ద | న | నవల

* శ్రీ పోరంకి దక్షిణామూర్తి *

11

అయినంటి ఆడపడచు శారదాదేవి అందలంలోనుంచి అరణాలతో దిగి అత్తవారింట్లో అడుగుపెట్టింది. పల్లెలో ఉన్నంతకాలమూ లక్ష్మీదేవి ఆమెను కాలు కదపనిచ్చేదికాదు. చివరకు ఆమె గోపాలరావుతో పట్నం వెళ్ళిపోయాక, శాంతమ్మగారుగూడా కొత్తకోడల్ని గదిదాటి బయటికి రానిచ్చేదికాదు. ఆడపిల్లనికనే అదృష్టం లేకపోయినందుకు కన్నబిడ్డకంటేకూడా శారదను ఎక్కువగా చూసుకునేది. అది శారద అదృష్టం! తలుపు చాటునుంచి తప్ప మామగారి ఎదుటికివచ్చి సమాధానం చెప్పడం ఎరగదు. ఆయనపై అంత గౌరవం.

దిన దినమూ పట్టుబట్టతో శాంతమ్మగారు ఉదయం పూజచేసేది. సాయంకాలాల్లో కోడలిచేత లక్ష్మీపూజ చేయించేది. ఆనొక నిర్ణీత విధానంలో నడచిపోతూ ఉండేది.

మళ్ళీ అంత కాలానికి ఆమెల్లు దిగుల్లూ, కన్నీళ్లూ లేకుండా పచ్చతోరణాలతో కలకళ్లాడుతూ లక్ష్మీనివాసమే అయింది.

శారదవంటి కోడలు లభ్యంకావడం తన అదృష్టం అనుకునేది శాంతమ్మగారు. కాకపోతే తమ అంతరమెంత, వాళ్ళ అంతరమెంత? ప్రస్తుత పరిస్థితిలో అటువంటి స్థితిగతులు కల వంశంలో పుట్టిన పిల్ల తన యింటికి వస్తుందని యెన్నడైనా కలగన్నదా? ఏదో దూరపు బంధుత్వం ఉంది. కాని అంతమాత్రాన బ్రతికి చెడిన వాళ్లింట్లో పిల్లని యిచ్చేదెవరు? అంతా ఘటన!

శంకరం ఉద్యోగంకోసం గట్టిప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. కాని రాబోయే ఉద్యోగానికి యీయబోయే జీతాన్ని పన్నెండుపెట్టి గుణించగా వచ్చిన సంఖ్య బహుమతిగా యిచ్చుకుంటే కాని ఏదీ రాగల అవకాశం కనిపించటంలేదు. కొత్తగా పెళ్ళి అయింది కదా కొంత కాలమైనా స్వేచ్ఛ యీయడం మంచిదని నరసింహంగారు కూడా ఆ విషయమై వొత్తిడి చెయ్యలేదు.

రామారావు ఎస్టేటు వ్యవహారాలన్నీ ప్రస్తుతం శారదా నాయనమ్మగారే చూసుకుంటున్నారు. ఆవిడకున్న ప్రపంచానుభవం అంతటిది. భర్త బ్రతికున్న కాలంలోకూడా అంతిమ నిర్ణయాలన్నీ ఆవిడ నోటంటనే వచ్చేవి. లెక్కం బాగా తెలుసు. ఏ పనికి ఎవరు ఎంతవరకూ ఉపయోగపడతారో యిట్టే గ్రహించి పురమాయింపులు చెయ్యగలదు. ఈనాడు మనవరాలు పెరిగి పెద్దది అయాక, తాను పుట్టిన దేశంనుంచే పిల్లవాణ్ణి ఏరుకుని డబ్బుతో నిమిత్తం లేకుండా సంప్రదాయం చూసుకుని ఆ ఎస్టేటుకి అల్లుణ్ణి చేసింది. అరవయ్యో పడిలో పడటం మూలాన మనవరాలి మొగుడు తనకి అండగానిల్చి తన బాధ్యతలన్నీ తొలగించగలడనే లోలోపల ఆశపడ్డది.

రామారావు ఎస్టేటునుంచి మనిషిరాగానే, శారదను పుట్టింటికి తీసికెళ్ళడానికే వచ్చాడనుకున్నారు నరసింహంగారు. కాని అతను తెచ్చిన లేఖలోని సారాంశం ఏమిటంటే శంకరరావు నాకరీ ప్రయత్నాలు చెయ్యకుండా అత్తవారింటికేవచ్చి అక్కడ ఎస్టేటు వ్యవహారాలు చూస్తూ ఉండాలని వారి కోరిక. దానితో తొక తొక్కిన త్రాచులాగ లేచారు నరసింహంగారు. కేవలం డబ్బుకోసం ఆయింటి పిల్లని కోడలిగా తెచ్చుకోలేదనిన్నీ, ఎంత గతి మాలినవాడయినా యిల్లరికం పోవడం తమ వంశాచారం కాదనిన్నీ, తన కంఠంలో ప్రాణం ఉండగా అలా జరగడానికి వీల్లేదనీ, వాడికి ధనయోగమన్నట్లయితే దానంతట అదే వస్తుందనీ కుండబద్దలు కొట్టినట్టు సమాధానం చెప్పారు.

ఈ పెడసరపు సమాధానాలకి జమీందారిణికి పౌరుషం వచ్చింది. రాకపోకలు మానుకున్నారు.

ఆకుకి అందకుండా, పోకకి పొందకుండా ఉంటున్నాడు శంకరం. చివరికి పదిసార్లు శాంతమ్మగారు పోరుపెట్టగా నబురిజిస్ట్రారు ఉద్యోగానికి దరఖాస్తు పేశాడు.

రామారావు ఎస్టేటుకు పేద వంశంలో పుట్టిన పిల్లవాడొకడు వారసుడయాడు. కేవలం తనకు ఉత్తరగతులకోసం తప్పితే ఆపిల్లవాడెలాగా తన వ్యవహారాల్లో ఉపయోగపడడని జమీందారిణికి తెలుసు. కాని గత్యంతరం లేక పెంచడానికి తెచ్చుకుంది. ఆ సంగతి తెలిసిన తరవాత కూడా నరసింహంగారేమీ వ్యాఖ్యానం చెయ్యలేదు.

ఇటి పరిస్థితిచూస్తే శాంతమ్మగారికి మతిపోతోంది. ఉన్న కొండ్రి శాస్త్రి ఆడపాదడపా అమ్మకుని తినడం తప్పితే కుటుంబానికి పైసే వచ్చే ఆదాయంలేదు. చిన్నవాడు ఉద్యోగం మీద ఎలాగాశ్రద్ధ చూపడంలేదు. ఇక పెద్దవాడికి వచ్చే ఆదాయంలో ఆ పట్నంలో వాడు తినేదంతయిక్కడికి పంపేదెంత? కలవారి బిడ్డను కోడలుగా తెచ్చుకుందన్న మాటేకాని, శారదకు తానేమి పెట్టగలిగింది? నేలపైన కాలు మోపినంత మాత్రానే కందిపోయే పాదాలు, యింట్లో చాకిరీతో రాటుదేరి కాయలు కాసినా తానేమి చేయగలుగుతుంది? అదొక దురదృష్టవంతురాలు! తాను బ్రతికి ఉండికూడా ఆ పిల్ల సుఖపడడానికి నోచుకోలేదు. రానురాను తనకి చూపు తగ్గుతోంది. రెప్పల్లో దుర్మాంసం బయలుదేరింది. భగవంతుడు యీ రెండు కళ్ళనీ గాజుకాయలుచేసేస్తే ఆ పిల్ల గతి ఏం కావాలి అప్పుడు? తన బాధ యెవరితోటనీ చెప్పుకుంటుంది?

రానురాను నరసింహంగారికి శరీర పటుత్వం తగ్గిపోగా మనోవ్యాధి కూడా పట్టుకుంది. ఈ యాభయియేళ్ళ జీవితంలోనూ తాను చేయగలిగిన మంచి పని ఏమిటి? చివరికి తనని గుప్పెడు బూడిద చేయడానికైనా తానుగా సంపాదించగలిగినది కొడుకులికి ఏమిటి యీయకల్గాడు? తనది పట్టి నికృష్టపు బ్రతుకు. ఏనాడో పాపం చేసుకున్నాడు. ఇప్పుడు కట్టి కుడుపుతూంది. కాకపోతే జీవిత మీద తాను పెట్టుకున్న ఆశలకి యిప్పుడు వచ్చిన ఫలితాలు ఏమిటి? ఒక్కొక్కప్పుడు అనిపిస్తుంది, జీవితంమీద పెద్ద ఆశలు పెట్టుకోవడం శుద్ధ తెలివి తక్కువతనం అని. జీవితంలో ఏ ఒక్క సిద్ధాంతమూ ఎప్పటికి యిమడదు. బ్రతక దల్చిన వాడు అడ్డబడిపోవడమే కాని ఆలోచనకు వ్యధి యియ్యకూడదు. తాను అతిగా ఆలోచించాడు. అందుకే యీ వృద్ధాప్యం తనని యీవాడు యిలా వెక్కిరిస్తున్నది!

ఎప్పుడో నెలకి ఒకసారికంటె గోపాల్రావు దగ్గిరనుంచి ఉత్తరాలు రావటంలేదు. వాటిలో ఆయినా తమ్ముడి ప్రస్తావన తీసుకురాడు. ఇ త డబ్బు ఖర్చుపెట్టి చదువుకున్నా యింకా వాడు సంపాదనలోకి దిగలేదని ఆతని కోపం.

రమణమూర్తి కబుర్లు తెలుస్తూనే ఉన్నాయి శంకరానికి. పెళ్లి సంబంధాలు చాలా వస్తున్నాయిట. ఏది ఒప్పుకోవాలో నిశ్చయించుకోలేక తికమక పడుతున్నాడట. తనకి బి. సి. యస్. పరీక్షకి చదవాలని ఉందట. వాళ్ళ వాళ్లు ఒప్పుకోటంలేదట. బ్రహ్మ సమాజం వాళ్లు వాళ్ల వూళ్ళో ఏదో స్కూలు పెడుతున్నారట తనని ఆ స్కూల్లో పని చెయ్యమని అడుగుతున్నారట. అయినా బి. సి. యస్. చదవాలనే ఉందట. నీ సలహా ఏమిటో వ్రాయమని శంకరానికి ఉత్తరం వ్రాశాడు. శంకరం ఏమీ వ్రాయలేదు.

ఎవడో మాజీ మిలటరీ మనిషిని పెళ్లి చేసుకుని "రంగం" వెళ్ళిపోయింది గౌరి.

మాణిక్యం కూతురు కులాసాగా ఆడుకుంటూందట. పిల్లకి అమ్మమ్మ పేరు పెడతానని మొగుడంటే నుత రామా పీల్లేదని పోట్లాడిందట.

వెంకట లక్ష్మమ్మగారు అర్ధర్నే ఎవరింట్లోనో ఉంటోందట.

వెంకట్రావుగారికి పక్షవాతం వచ్చింది. సత్యవతమ్మగారు చాలా నీరసించిపోయింది.

వీరేశలింగంగారు బ్రతికుండగా ఆయన నోటికి జడిసిన ప్రపంచం యిప్పుడు తన పని తాను సాఫీగా చేసుకుపోతోంది. హృదయాల్లో ఆర్ద్రత ఉన్నవాళ్లు మాత్రం చాటుకి తిరిగి కళ్లు తుడుచుకుంటున్నారు. బాల్యవివాహాలు జరుగుతూనే ఉన్నాయి. ఇనుక వీధి ప్రియులంతా రసికి వచోభిరాములై తమ వ్యావృత్తులు నిరాఘాటంగా సాగించుకుంటూనే ఉన్నారు. బల్లకిందనుండే చేతులు పైకే వచ్చి జేబులు నింపుతున్నాయి. విధవా పునర్వివాహాలు ఆశ్రీయాలా కావా అన్న సమస్య సమస్యలాగే ఉండిపోయింది. వివాహాలు మాత్రం క్రమంగా సన్నగిలాయి. గుంటూరులో ఏ ఉన్నవ లక్ష్మీనారాయణగారో బందరులో మరొకరో అలా చెల్లా చెదరుగా అక్కడక్కడ పరిస్థితులు సమకూడినప్పుడు ఒకటో రెండో పెళ్లిళ్ళు చేయించడం తప్పితే ఆ ఉద్యమాన్ని ఎవ్వరూ పుష్టివంతం చేయలేకపోయారు. చురుక్కుమనేట్లు కొరడా తిరగేసి నిద్రపదిల్చేవాడు లేకపోవడంతో తెలుగుదేశం మళ్ళీ ఆవులించి చిటికెలేసుకుంది! పంతులు గారి సమాధిమీద సాలీళ్లు గూళ్లు కట్టుకున్నాయి!

శాంతమ్మగారి కంటికి వైద్యం చేయించడానికి కావరం పట్నానికి మార్చారు. ఉన్న భూమి శాస్తా అమరకానికి యిచ్చారు. ఊరిమీద ఊరువచ్చి పడ్డట్లయింది గోపాల్రావుకి. తమ్ముడికి ఏదైనా ఉద్యోగ దొరికితే తనకి కూడా కొంత గుక్క తిప్పుకునే అవకాశం దొరుకుతుందని ఆశపడ్డాడు. శంకరం దరఖాస్తు పెట్టిన సబురిజిస్ట్రారు ఉద్యోగానికి ఏవిధంగా ప్రయత్నంచేస్తే పని సానుకూలం అవుతుందో చిన్న కిటుకు చెప్పాడు ముసలి గుమాస్తా. దానితో గోపాల్రావుకి ఆతనిమీద ఎక్కడ లేని గౌరవమూ వచ్చింది.

ఒకరోజున హఠాత్తుగా కామేశ్వరి పట్నంలో అడుగు పెట్టింది. అందరూ ఆశ్చర్యపోయారు. తండ్రికి పక్షవాతం వచ్చిందని తెలిసి చూడ్డానికి వచ్చిందట. తిరిగి వెళుతూ యిక్కడ దిగింది.

"మళ్ళీ యీ కళ్ళతో చూడగలుగుతానో లేదో అత్తయ్యా!" అన్నది.

శాంతమ్మగారు గుండెలికి హత్తుకుంది.

కామేశ్వరికి కళ్ళంట నీళ్లు వచ్చాయి.

"నువ్వూ మామయ్యగారూ పెద్ద వాళ్ళయిపోయారు. నాన్నతిన్న నాన్న పక్షవాతంతో బాధపడుతున్నాడు. అమ్మ యించెడు చాకిరీతోనూ సతమవుతూంది. ఇటువంటప్పుడుకూడా నాలాటిది బతికుండి కూడా ఉపయోగం లేకపోతోందత్తయ్యా! ఎన్ని ఆప్యాయతలూ, ఎన్ని అభిమానాలూ ఉన్నా యీ జీవితాలంటే అనిత్యప్తి పడడం తప్పితే ఎవరివల్ల ఎవరికీ ఉపకారం కలగటంలేదు."

"తప్పమ్మా! నువ్వలా అనుకోకూడదు. ఎవరి బాధ్యతలు వాళ్ళవి తప్పవు. మనకి ఏమిఉన్నా లేకపోయినా యీ అభిమానాలు మాత్రం చాలు! నువ్వింకా చిన్నదానివి తల్లీ! ఎవర్ని గురించీ ఏమీ బెంగపెట్టుకోకు. ఇవి మనుష్యులు తీర్చేవికావు. మీనాన్న వొళ్ళు పాడవడంకి నువ్వేవో కారణాలు ఊహించుకుంటున్నావు. కాని మనుష్యులు అనుభవించవలసినవాటన్నిటికీ అట్టడుగున ఒక్కరిజం ఉంది చెప్పమంటావా?"

"అత్తయ్యా!" దుఃఖాన్ని పట్టలేక ఆవిడ వొళ్ళోకి వాలిపోయింది.

మర్నాడే వెళ్ళిపోతానంది కామేశ్వరి. శాంతమ్మగారు యింకా నాలుగురోజులుండమని పట్టుపట్టింది. కాని ఆమె అత్తగారూ, మామగారూ వంచమినాడు కాశీ వెళ్ళడానికి ముహూర్తం పెట్టుకున్నారట. తను కూడా వాళ్ళతో వెళ్ళాలి. లేకపోతే నాలుగు మెతుకులు ఉడకేసిపెట్టే దిక్కు కూడా లేదు. ఈ రూపేణా కాశీ విశ్వేశ్వరుడి సన్నిధికిపోయే అదృష్టం కూడా దొరుకుతుంది.

స్టేషనుకి సైకిలు కావస్తూంది. మామయ్యగారి దగ్గరా, అత్తయ్య దగ్గిరా సెలవు తీసుకుంది కామేశ్వరి. లక్ష్మీదేవి వంటింట్లోనుంచి ఒక్కసారి బయటికివచ్చి మాట్లాడి మళ్ళీ పనిమానుకోడానికి వెళ్లిపోయింది.

ఆ ఆనంద సంధ్యవేళలో, యింటికివచ్చిన ముత్తయిదువులకి బొట్టు పెట్టి పంపించే అలవాటున్న శారద, చేతిలో ఉన్న మల్లుపంచె ఆమెకు అందిస్తున్నప్పుడు కన్నీరు ఆపుకోలేకపోయింది!

కామేశ్వరి బండెక్కి సైకి జరిగి కూర్చుంది. ఆమెని రైలు ఎక్కించి రావడానికి శంకరం కూడా వెళ్లాడు.

చీకటి బాగా మునురుకుంది. గతుకుల దారిమీద బండి వేగంగా పోలేకపోతూంది. కామేశ్వరి ముడిచిపెట్టుకుని కూర్చుంది. శంకరం భుజంమీద వేసుకున్న కండువా గాలి విసురికి పైకి లేస్తోంది. అతను చాలా సేపటి వరకూ మౌనంగా ఉన్నాడు.

మోకాళ్ళమీద చేతులు కప్పుకుని, మణికట్టుమీద ముఖం ఆన్చి కూర్చున్న కామేశ్వరి ఒక్కసారి తలపైకి ఎత్తింది.

"బావా!"

శంకరం ముఖం వెనక్కు త్రిప్పాడు.

"ఇందాకా అత్తయ్య ఒక మాటంది బావా! మనుష్యులు అనుభవించే వాటన్నిటికీ అట్టడుగున ఒక్క నిజం ఉంది చెప్పమంటావా, అంది. నాకు ధైర్యంలేక ఆవిడను చెప్పనియ్యలేదు. బ్రతుకులో కొన్ని కటువైన సత్యాల్ని మనస్సుతో సరిపెట్టుకోలేనని భయమేసింది బావా!"

శంకరం చిన్నగా నవ్వాడు.

"భయం కలిగేది నిజాన్ని తెలుసుకున్నప్పుడు కాదు కాముడూ! దాన్ని మన జీవితాలకు అన్వయం చేసుకున్నప్పుడు. అందుకే నీకు ధైర్యం తగ్గింది. అందుకే కొంతమంది అదృష్టవంతులు దాన్ని గురించి ఆలోచించరు".

"అలా ఆలోచించగల శక్తి వాళ్ళకి లేదనుకోకూడదా?"

"ఉన్నా లేకపోయినా నిజంగా వాళ్ళే ఎక్కువ సుఖంగా ఉంటారు కాముడూ! కారణం ఏమిటంటే, మనుస్సులు చాలా చెడ్డవి. అంటే, రామాయణంలో చాకలివాడి వంటివి. ఎదుటికివచ్చిన సంతోషాన్నీ, సుఖాన్నీ ఉన్నదున్నట్టుగా అందుకుని అనుభవించలేరు. నా ఉద్దేశంలో, మనిషికి యిన్ని సమస్యలూ, సందేహాలూ; దిగుళ్ళూ, కన్నీళ్ళూ రావటానికి కారణం అతిగా ఆలోచించటమే! ప్రపంచంలో ప్రతి ఒక్క వస్తువుకీ స్వతస్సిద్ధంగా ఉన్న విలువలు లెక్కకట్టుకుంటూ చూసుకుంటే, ఏ ఒక్కటీ మన పరీక్షకి నిలవలేదు. కొన్ని కొన్ని విలువలు మనం కల్పించుకున్నవే కాని వాటి మూల ధాతువులు పట్టి పనికిమాలినవి. ఈ భూమిమీదపడ్డ ప్రతి ఒక్క మనిషీ తన విలువలతో తాను మురిసిపోయేవాడే కాని, పూర్వ పరాలు చూసుకోగల ఓపిక లేనివాడు కనకనే మనకి యిన్ని చికాకులు! పిచ్చి కుదిరితే కాని పెళ్లి కాదన్నట్లు, యివి ఉన్నంతకాలం మనం సుఖపడడం నేర్చుకోలేం. మనం చుట్టూ ఉన్న వాళ్ళనే ఎందరినో చూస్తున్నాం. డబ్బుకి, శరీర సుఖానికీ మీనాన్న యిచ్చిన విలువ నీకు తెలుసు. సంప్రదాయం ఆత్మ గౌరవం, కఠిన శిక్షణా యివి మా నాన్న జీవితాన్ని అదుపులో పెట్టుకున్నాయి. ఇక మా అమ్మ, ప్రతి ఒక్క మనిషిమీదా వెర్రిగా ప్రేమ కురిపించడం తప్ప ఆవిడకి యింకేమీ లేదు. నాతో పోల్చుకుని చూసుకుంటే మా అన్నయ్య నాకంటె బలహీనుడే అయినా, పట్నం వచ్చాక వాడు చాలా లౌక్యం నేర్చుకున్నాడు అది నామీద కూడా ప్రయోగిస్తున్నాడు. వీళ్లలో ప్రతిఒక్కరూ జీవితంలో ఓడిపోయారు. నీమట్టుకి నువ్వు, జీవితంలో భరించరాని కష్టం ఒక్కటి రావడంతో నీ జాతకం చెడ్డదని గట్టిగా నమ్మావు. అందుకని, నీవల్ల ఎవరికీ ఏ ముప్పు వస్తుందోనని భయపడుతూనే రోజులు గడుపుకుంటూ మనస్సుని పండబెట్టుకున్నావు. ఇక నేను—మొండితనమూ, మంకుపట్టూ, అతిశయమూ వీటితో చిన్నతనంతా నిర్లక్ష్యంగా గడిపాను. పచ్చచెట్లూ, అందమైన పూలూ, చక్కని పరిసరాలూ వీటి మధ్య నున్నితంగా పెరిగిన నేను, ఎంతో కాలం వాటి నిలబెట్టుకోలేక పోయాను. నన్ను పెంచిన వాతావరణం, జ్ఞానంవచ్చీ రాకముందే నాకు ఆప్తులూ, కావలసినవాళ్ళూ అయిన వ్యక్తులమీద అసూయ అసహ్యమూ ద్వేషమూ, కసీ పుట్టించి నన్ను భయపెట్టాయి. అందుకని అన్నిటికీ తెగించి రెచ్చిపోయాను. నాకు అడ్డు వచ్చిన వాటిని, ఒక్కటొక్కటే వరుసగ్గుంటూ బయలుదేరాను. ఇక నాకు మిగిలిన విలువలు వాటి శిథిలావశేషాలు! కాని, నాకిప్పుడు ఒక్కటి అనిపిస్తుంది కాముడూ!....."

"చెప్పు బావా!" కళ్ళు ఓరగా పైకెత్తి ఆతని ముఖంలోకి తదేకంగా చూస్తూ అన్నది కామేశ్వరి.

"మనం అనుభవిస్తున్న వాటికి మనం ఎంతవరకూ కర్తలం అన్నది బ్రతికుండగా ఎవ్వరూ తెలుసుకోలేదోమో! తెలిసిచేసేవి కొన్నీ, తెలియక కొన్నీ, సంప్రదాయం పేరిట కొన్నీ గుడ్డి నమ్మకాలతో మనం ఎన్నెన్నో పనులుచేస్తూ ఉంటాంకదా, వాటికి పర్యవసానం ఏమిటి?"

"నేను మాత్రం ఏం చెప్పగల్ను బావా!" అని ఒక్క క్షణం ఊరుకుంది కామేశ్వరి.

"గుడ్డివో, చెడ్డవో ఏవో కొన్ని నమ్మకాలు లేకపోతే మనుష్యులు ఎలా బతగ్గలరు బావా! ఎప్పటికయినా మనస్సుని లొంగదీసి తృప్తినివ్వగలిగేవి అవే కదా! నమ్మకాలు దారాలయితే వాటిని బలంగా పేనుకుని, వాటి బలంతో పైధాన్ని దేనినో అందుకోవాలని ప్రతి ఒక్కరూ కాపత్రయపడుతూ ఉంటారు. చివరికి అవన్నీ తెగిపోయినా నిలబడేది ఒక్కటే బావా! అదే దేవుడిపై నమ్మకం. ఏవీ తనవి కాకపోయినవాడు అదొక్కటే మనిషిని చిరంజీవిని చేస్తుంది. ఇది జీవితం బావా! మనం బ్రతకాలి కనక బ్రతక్కా తప్పదు. నమ్మకాలు మారినా మన స్వభావాలు మారతాయా చెప్పు! స్వభావాల్ని బట్టి పనులు చేసున్నప్పుడు అనుభవాలు వాటితో రావా బావా?"

"కామూడూ.....!" నఖ శిఖ పర్యంత. వణించిపోయి, గుండె చిక్కబుట్టుకోలేక ఆమె చేతులు అందుకున్నాడు శంకరం.

"అమ్మ చెప్పినదానికి అర్థం నేనే తెలుసుకోలేకపోయాను కామూడూ! జీవితంలో చివరికి నువ్వే గెల్చావు!" తన ముఖాన్ని ఆమె చేతుల్లో పెట్టుకుని కళ్లు తడుపుకున్నాడు శంకరం.

స్టేషను దగ్గిర బండి ఆగింది. శంకరం టిక్కెట్టు కొని రైలు దగ్గరకి వెళ్ళాడు.

కామేశ్వరి రైలెక్కి కూర్చుని కిటికీలోనుంచి బయటికి చూస్తోంది. శంకరం గుమ్మందగ్గిర నిలబడి ఉన్నాడు.

గాలి చల్లగా వీస్తూతోంది. కండువా విప్పి భుజాలచుట్టూ కప్పుకుని కంఠానికి చుట్టుకున్నాడు.

"ఉద్యోగం మాట ఏం చేశావు బావా?"

"అన్నయ్య సబ్‌రిజిస్ట్రార్ పనిచేయిస్తానన్నాడు. కాని నాకు యిష్టంలేదు. ఎందుకో యీ వూళ్ళో ఉండడం నాకు బాగాలేదు. ఎక్కడికో దూరంగాపోయి ప్రశాంతంగా బ్రతకాలనుకుంటున్నాను. ఎక్కువ బాధ్యతలు నెత్తిన పెట్టుకోవాలనీ, పెద్ద ఉద్యోగాలు చెయ్యాలనీ నాకు దురాశలేదు. బ్రతకడానికి సరిపోయేటంత తెచ్చుకోగలిగితే చాలు! మనస్సు ఎదిగిన కొద్దీ మనిషి అవసరాలు కూడా తగ్గుతాయి కాముడూ!"

కామేశ్వరి అలా వినింటూ ఉంది.

"చాలా చిత్రంగా మారిపోయావు బావా!"

ఆతను నవ్వాడు. యింకా మాట్లాడబోతుండగా ఆమె రైలుదిగి క్రిందకి వచ్చింది.

"ఈ ప్రపంచంలో నేను చేసినదీ, చేయగల్గినదీ ఏదీ నాది కాకపోయినప్పుడు "నేను" అనేది కూడా మరచిపోవడం మంచిది కాదా కామూడూ!"

ఆతను ఆ మాటలంటూ ఉంటే కామేశ్వరి నేలకి వంగి, ఆతనికాళ్ళు కళ్లకి అద్దుకుంది.

స్టేషన్‌లో గంటకొట్టారు. బండి ఎక్కబోతూ కామేశ్వరి వెనక్కి తిరిగింది.

"అన్నట్టు చెప్పడం మరిచిపోయాను బావా! ఆ మధ్య గౌరి కనిపించింది. వాళ్ళాయనతో కలిసి బర్మా వెడుతోంది. ఇద్దరూ కలిసి మా యింటికొచ్చారు. అప్పుడు, నీకిమ్మని ఒక రూపాయి బిళ్ల యిచ్చింది. మాటలో కట్టియివ్వడం మర్చిపోయాను, ఒక్క నిముషం ఉండు బావా!" అంటూ లోపలికి వెళ్ళింది. మూటయిప్పి, వెతకటం ప్రారంభించేసరికి రైలు కదిలింది.

"పోనీ, మూట క్రిందకి పడేస్తా బావా" అంది, కిటికీలో తలదూర్చి.

"వద్దు కాముడూ! ఫరవాలేదు. అది నీదగ్గిరే ఉణ్ణియ్యి జీవితంలో విలువైనవి నేను చాలా పోగొట్టుకున్నాను!"

శంకరం అలా అంటూఉంటే కామేశ్వరి అతనివైపు చూడలేక చేతుల్లో ముఖం దాచుకుని కళ్ళు తడుపుకుంటూ ఉండగా, రైలు ప్లాట్‌ఫారం విడిచి వెళ్ళిపోయింది.

తనకు తానేమిగిలాడు శంకరం!

(పూర్తి అయినది)

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

25-12-1960 ఆదివారమునుంచి 31-12-1960 శనివారమువరకు

గ్రహగతి: మిథునములో కుజుడు - సింహములో రాహువు ధనుస్సులో రవి, బుధ, శని, గురులు - మకరములో 30 వరకు శుక్రుడు- కుంభములో కేతువు 30 నుంచి శుక్రుడు - మీన, వృషభ, మిథునములయందు చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని హాని, విఘ్నములు, దరిద్రదశ, కుటుంబపీడ సంప్రాప్తమవుతవి. 30 వరకు అవమానము 30 నుంచి సంతోషము. 31 వ తేదీ మంచిది. అశ్విని- ఆకస్మిక రాజసన్మానము, 27 బంధుదర్శనము, అమితాహార భక్షణము. భరణి- మహామహుల మైత్రి, 28 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. కృత్తిక- స్వాధికారాభివృద్ధి, 28 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కాని కలహము, విడువని వ్యయము, హాని, అనారోగ్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 30 వరకు స్త్రీ లాభము 30 నుంచి అవమానము. రోహిణి- ప్రయత్నముతో కార్యసాధనము, 29 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము. మృగశిర - వంచకులైన మిత్రులవల్ల మోసము, 25 ఇష్టమిత్రగోష్ఠి వింత వార్తలను వినుట, 29 బంధుదర్శనము శుభవార్తాప్రసంగము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సౌఖ్యము యెడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యము వెన్నంటి యుంటుంది. వ్యసనము, దండుగలు, కలహము, ఖేదము సంప్రాప్తమవుతవి. 30 వరకు భీతి 30 నుంచి స్త్రీలాభము. 25, 26 తేదీలు మంచివి. ఆర్ద్ర- కించిద్ధన లాభము, 25 బంధుదర్శనము ధన వ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి ధనకార్య ప్రయత్నము, 30 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. పునర్వసు- రాజకీయ వ్యవహారభీతి. 25 బంధుదర్శనము, ధనవిషయమై ప్రయత్నము, 26 ఇష్టమిత్రగోష్ఠి అన్య సహాయాపేక్ష, 30 బంధుదర్శనము, నాట్యదర్శనము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. ఆభరణప్రాప్తి యుండగలదు. శత్రువులు నశించిపోతారు. కాని కలహము, దుఃఖము, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి. 30 వరకు క్లేశము 30 నుంచి భీతి. 27, 28 తేదీలు మంచివి. పుష్యమి - రాజకీయ వ్యవహారాటంకము, 26 బంధుదర్శనము రాజజనసల్లాపము, ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము, 31 ఇష్టమిత్రగోష్ఠి శిల్పివిలాసము. ఆశ్లేష - మిత్రజనవశకార్యానుకూలత, 26 బంధుదర్శనము ధనలాభము, 27 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము, 31 బంధుదర్శనము, అన్యస్థల నివాసము.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. కాని దరిద్రదశ, చిత్తచాంచల్యము, పీడ, క్లేశము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 29, 30, 31 తేదీలుమంచివి. మఖ నష్టధనప్రాప్తి, 27 బంధుదర్శనము ఆప్రియవార్తాశ్రవణము. పుబ్బ- వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము, 28 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. ఉత్తర - నూతన కార్యనిర్మాణము, 28 బంధుదర్శనము చంచల మనస్సు.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని అనారోగ్యము, ధననష్టము, హాని, విడువని వ్యయము, లోకుల దృష్టిలో లేలికతనము సంప్రాప్తమవుతవి. 30 వరకు సుఖము 30 నుంచి క్లేశము. 25, 26, 31 తేదీలు మంచివి. హస్త- మిత్రజన సల్లాపము, 29 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము. చిత్త- అకారణ శత్రుత్వము. 25- ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి, 29బంధుదర్శనము, దేవతాభక్తి.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని వ్యయముకూడా ద్విగుణీకృతముగానే ఉంటుంది. ఆపద, క్లేశము సంప్రాప్తమవుతవి. 30 వరకు శుభము 30 నుంచి సుఖము. 25, 26, 27, 28 తేదీలు మంచివి. స్వాతి- విచిత్రవస్తులాభము, 25 బంధుదర్శనము ధనప్రాప్తి, ఇష్టమిత్రగోష్ఠి, శౌర్యము, 30 బంధుదర్శనము సంఘములో గౌరవము. విశాఖ- వ్యవసాయములయందు ఆసక్తి, 2[illegible] బంధుదర్శనము, ధనలబ్ధి, 28 ఇష్టమిత్రగోష్ఠి తొందరపనులు, 30 బంధుదర్శనము, జ్యోతిష విద్యాభ్యాససంగమము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని కూడా ఇనుమడించిరాయుంటుంది. భీతిన్నీ ఇనుమడించిరాయుంటుంది. విరోధము సంప్రాప్తమవుతుంది. 30 వరకు సౌఖ్యము, 31 నుంచి శుభము. 25, 26 లు తప్ప తక్కిన అన్ని తేదీలూ మంచివి. అనూరాధ- క్రయవిక్రయ మూలధనలాభము, 26 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కాని చింత. 31 ఇష్టమిత్రగోష్ఠి విశేష క్రీడాసక్తి. జ్యేష్ఠ- నూతన వ్యాపార ప్రయత్నము. 26 బంధుదర్శనము, ధనలాభము, 27 ఇష్టమిత్రగోష్ఠి ఉత్తాహము, 31 బంధుదర్శనము, సంగీత సరసల్లాపము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభమై ల

కథానిక :

పల్లెపిల్ల పంచాయతీ

సూర్యుడు పశ్చిమాద్రిని తల దాచుకోబోతూన్నాడు. పడమటి దిశన ఆకాశంలో అక్కడక్కడా పల్చగా వ్యాపించియున్న శ్వేతవర్ణం నీలవర్ణం మిశ్రితమైయున్న మేఘాలలో అరుణకిరణాలకాంతి మనోహరంగాఉంది. చిన్న జీతగాళ్ళు అప్పటిదాకా డొక్కలనిండా మేపుకొన్న పశువులను యీలలు వేసుకొంటూ ఉల్లాసంగా తోలుకొని వస్తున్నారు. పెద్దజీతగాళ్ళు, రైతులు అప్పటిదాకా భూమిదున్ని యింటికి పోదామనే ఆత్రంలో తమతమ అరకలకు కోళ్ళు వేసుకోసాగారు.

నాయుడుగారిచేలో అప్పటిదాకా కలుపు పీకిన రుక్మిగూడా చిన్న గడ్డిమోపు నెత్తిపై పెట్టుకొని గృహాభిముఖయై నడుస్తూంది.

కరణంగారి "ఊరిదాపు" చేను వద్దకు రాగానే ఒక వింత దృశ్యం పొడగట్టగానే నిశ్చేష్టురాలైపోయింది రుక్మి ఒక నిముషంసేపు.

కరణంగారిచేలోతూర్పువైపున్న జాని శాగాడివద్ద ఒక యువతీ-యువకుల జంటకూర్చొని కిలకిల లాడుకొంటూంది. ఆ యువతి ఎవరైఉంటుందో రుక్మికి లీలగాకూడా తెలియకొచ్చింది అయితే యువకుడు మాత్రం -కరణంగారి రెండోఅబ్బాయేనని పసిగట్టింది దగ్గరకొచ్చేకొంది అతని రూపు స్పష్టమవుతూంది. రూపం స్పష్టమయ్యేకొంది ఆలోచన గుర్రపుశ్వాం వదులవుతూంది రుక్మికి. అలా కళ్ళాం వదులయ్యేకొంది క్రోధంగూడా పరాకాష్ఠ సంధుకోసాగింది. తెల్లని విశాలమైన ఆమె నయనాల్లోఅస్తమించబోతూన్న భానుని అరుణిమంతా ప్రవేశించినదేమో అన్నట్లుగాఉంది ఉచ్ఛ్వాస నిశ్వాసలు అధికం కాజొచ్చాయి ఆ జవ్వనిలో ఉత్పెత్తుగానున్న ఆమె కుచద్వయం యవ్వనపు పొగరుచేత మలినపూరితమైవున్న నల్లని రవికెను చింపేయడానికి ప్రయత్నిస్తూంది. నడకలో విద్యుద్వేగం ప్రవేశించింది. అయినా అడుగులు తడబడుతూనే వున్నాయి - మనస్సు పరిపరివిధాల పోతూంది కాబట్టి.

"ఎదవనచ్చినోడు. మొన్న మొన్నటిదాకా తీయని కబుర్లుచెప్పి నన్ను వెళ్ళిచేసుకుంటానని కూడా మాటిచ్చాడు. విశ్వసరీన్ [illegible] నడుపుకున్నాడుగదా. పట్టమాటలు నెప్పాడా అని మోసపోయి నామర్యాదంతా మట్టిగల్చుకున్నాను. ఎదవ వచ్చినోడు, ఇప్పుడు యింకో కిలాడి ముండతో కులుకుతూ కూర్చున్నాడు. అసలు దాన్ని తగులుకోకపోతే అంత యిదిగా భుజమీదగూడా నెయ్యేసి ఎకసెక్కాలాడ్తూ కూకుంటాడా- ఏమో; ఇతడే ఈ కొత్తగా వచ్చిందే నా బుడ్డముండ. ఈగయ్యాళిగంప నా ఆస్తంన్నీ నట్టేట్లో కలిపేసింది. కాలేజీలోనే అది భరతయ్యనిమరిగుంటది. భరతయ్య దిండులో తప్పేముంది లే. మంచిపోగ్గాడు. తియ్య తియ్యటి కబుర్లుపెప్తాడు. ఏఆడదైనాకిష్టయ్యేను సూసిన గోపికలాగా ఆయనమీద యిరయిపోతది. అయినా నాకు మాటిచ్చి పరాయిదాని పక్కన ఎంత దిలాసాగా కూకున్నాడు. ఇవాళ తాడో-పేడో తేల్చుకోవాల్సిందే పీలైతే ఆ వంగినాసిముండని పారదోలాల్సిందే". అనుకొంటూ గాలిమహారులాలవచ్చినూతిదగ్గరనున్న యువతీ-యువకుల జంటముందు వాలింది. శల మీదనున్న గడ్డిమోపును విసురుగా ఎత్తి కిందపడేసింది. అకస్మాత్తుగా కాళ్ళు కదపరాపోయినట్లయితే మోపు యువకుని కాళ్ళపై పడేదే.

రుక్మి-నుదుటిపై అస్తవ్యస్తంగా జుట్టు కమ్ముకపోయింది తైలాన్నీ, కుసుమాలని దాదాపాక మాసంపండి చవిచూడని ఆమెజక కుచద్వయం మధ్యకొచ్చి వాలింది-నల్లని భుజంగంలా. బొడ్లో దోపుకొన్న కొడవలి పికి. మోకాళ్ళదాకేవున్న అతుకుల బొంతుకల ఎర్రని పరకటికి. నిప్పులు గక్కుతూన్నయనాలు, కెంపుఛాయిన దవడలూ-అసర దుర్గాదేవిలా ఉంది ఆసమయంలో ఆమె.

అంతభయంకరాకృతిని చూసి యువకుని అధరాలపై చిరునవ్వు తాండవిస్తూనే వుంది. ప్రక్కనున్న యువతిమాత్రం కొంచెం [illegible] జరిగిపోయింది. భయవిహ్వల అయినట్లుగా దృగ్గోచరమవుతూంది.

ఇందాకటినుండి మనస్సులో ఎంతగానో తిట్టుకుంటున్నా, యిప్పుడు మాత్రం యువకునిముందు బూతుమాటలు నోటినుండి రాజాలకపోతున్నాయి ఆ పల్లెపిల్లకు.- "ఏమయ్యా వగలమారోడా. నన్ను మోసం చేశావుకదయ్యా. నా ఆశలన్నీ నీ మీద పెట్టుకొంటే, మళ్ళీ నువ్వీ సిన్నదాని వల్లో సిక్కోపోయావా. అక్కడికీ యిరివరకే నీతో అన్నానాలేదా- యీ పేద పల్లెపిల్లకీ పెద్దకోటి పెద్దకులస్తులకీ ఎప్పటికీ పొత్తుకుదరదని. కానినువ్వే తేనెపల్కులు పల్కి, పరిచ్చలు కాగానే నన్ను పెళ్ళిచేసుకుంటానని చేతిలో చెయ్యేసి పెమాణంచేసి నా మానాన్ని కొల్లగొట్టి యిప్పుడిసిన్నారిసిలకతో కులుకుతున్నావా?- నువ్వసలు తడిగుడ్డలేసి గొంతులుకోసేరకానివి. అసలు మీపెద్దకులాల్లో ఉన్నచాదస్తమేయిది పైకి సెప్పేదొకటి- లోన సేసేదొకటి- ఇప్పుడు నాగతేం కాను? నీమీదే నమ్మకముంచుకొని నా మీద ఎన్నో ఆసలు పెట్టుకున్న మా జావను తుస్కరించానుగదా. ఎంత పాపిష్టిదాన్ని. ఇప్పుడటూయిటూ కాకుండా కెడిపోయాను - ఏవమ్మా తల్లీ! నాపాలిటికి సుప్పనాతిలా యేడనుంచి దాపరించావమ్మా తల్లీ!" అంటూ మెటికలు విరుస్తూ ఒక్కగంతులో యువతిముందుకు వాలింది కొట్టబొయ్యేదానిలా.

"అమర్‌జీ"

"ఆగవమ్మా ఆగు. ఎవరనుకున్నావో. ముందు దూరంగాపో. అత్తమీద కోపం దుత్తమీద చూపించినట్లుంది. నీకేమైనా తాహాత్తుంటే ఆయనమీద చూపించు. అంతేగాని నన్ను పల్లెత్తు మాటన్నావంటే-ఊరుకునే ఘటాన్ని కాదు" అనిందా యువతి క్రోధాన్ని ఖిన్నయిస్తూ.

"బానమ్మా. నిన్ననటానికి నేనెవరి నిలే నాబ గారమేమ్మంచిదికానపుడు" ఈ మాటలంటూడగానే నేత్రాలు జలపూరితాలయ్యాయి ఆపల్లెపిల్లకు. క్రమక్రమేణా కట్టతెగిన ప్రవాహంలా హృదయాంతరాళంలోంచి పెల్లుబికిన జలధిలాకన్నీరు ప్రవహించసాగింది ఎక్కిళ్ళుగూడా అధికమయ్యాయి.

ఆకస్మాత్తుగా ప్రియునిపాదాల పైబడి తన అశ్రుజలాలచే ప్రియుని పాదాలనుప్రక్షాళనచేయసాగిందిరుక్మి.

భరతయ్య హృదయం ద్రవీభూతమైంది. అయినా పైకి క్రూరంగా కన్పిస్తూ రుక్మి చేతుల్లోంచి తన పాదాలను విడదీసికొని నవయువతిప్రక్కకు జరిగి కూర్చున్నాడు. గంభీరంగా "పోవే. నువ్వెవరవో నాకుతెలియదు- ఎక్కడినుండి దాపురించిదిరా బాబూ యీపీడ. పో ముందు మాచేలోంచి" విసురుగు కనబరుస్తూ అన్నాడు ఆ మాటలను మనస్ఫూర్తిగానే వచ్చినట్లు భరచిన రుక్మి కన్నీరు తుడుచుకొంటూ పైకిలేచి-"పోతానుబాబూ. పోతాను. ఇప్పుడు నేను మిమ్మల్ని బతిమిలాడుకుంటున్నాను. నాపరువు మంటగల్పొద్దని మీ అయ్యగారిదోడు సెప్పి నన్ను మీ దాసీదానిగానైనా ఉంచుకునే ఏర్పాటు చేయండి. మీకు ఆజన్మాంతం ఋణపడివుంటాను మీరు యీఅమ్మగారినే సేసుకొనికులాసాగా ఉండండి. నేను మీకేమీ అడ్డురాను". అంది

అంతగా బ్రతిమాలినా భరతయ్య గారు-"పోవే, గొల్లముండా, నీకు నాకూ పొత్తేమిటి? అసలు నీముఖం నాకు చూపించకు" అని విదిలింపుగా అన్నాడు.

తిరిగి పాము పడగవిప్పి బుసకొట్టసాగింది పాములవాడు నెత్తిమీద "నాగస్వరపు" దెబ్బ అంటించగానే. "భరతయ్యగారూ, ఇప్పటిదాకా బతిమాలుతూ కూకున్నాను. ఇక మీరెడ్డ మాటలు యింటానికి నాలో ఓపిక లేదు. ఎందుకంటా, మీరింత శెమపడి డబ్బులెదజల్లి సదువుకోడం దయా-ధర్మాల్నీ, భయ-భక్తుల్నీ, ఏట్లో కలిపేదుకేనా మీరదువులు? మీకంటె సదువులేని మాపల్లెవాళ్ళమే నయం "మంచి మనిషికోమాట-మంచిగొడ్డుకోదెబ్బ" అంటారు. కానీ మీకే దేమీ ఎక్కట్టులేదు. మీరిపుడు నన్నుమరిసిపోయి మత్తెక్కిఉన్నారు. అయితే యిపుడు రోజులుమారినై అని గుర్తుంచుకోండి. పల్లెపిల్లల్లోగూడా గ్యానం ఎక్కువౌతూందని తెలుసుకోండి. ఇవ్వాళ్ల రచ్చబండకాడ పంచాయితీ పెట్టించి మిమ్మల్ని నావార్నిగా చేసుకోపోతే నా పేరే రుక్మిగాదు పాపం! పంచాయితీ పెసిడెంటుగారు చాలమంచోరు. నావైపుకే వారు తీర్పు యిస్తారని నాకు గట్టినమ్మకం. మీరు నాకు దక్కక పొయ్యారా, రేపీపాటికల్లా, యీ రుక్మి పీరిగే మిగిలుంటుంది" అని రుసరుసలాడుతూ ఉరగంలా జరజరా నడవసాగింది.

గగనంలో రిక్కలు మిణుకు మిణుకు మనసాగాయి దూరంగా, చేరికఉత్తరంగాఉన్న యీతచెట్లలోంచి గుడ్లగూబల భయంకర ధ్వని వినిపిస్తోంది నూతికిపైగా కాటి బొత్తతో వేసిన ఎతాం-తొర్రలోంచిపాలపిట్టలు వింతధ్వనిసలుగచేస్తునాయి కపోతి పక్షులు తమ ఆహారాన్వేషణకై కీచుకీచుమంటూ లైల్దేరాయి, ఇంకా పక్షులు ఊళ్ళోకి వస్తూన్నట్లుగా గంటలమోతలు సన్నసన్నగా వినిపిస్తూనే ఉన్నాయి. ఊళ్ళోని రామాలయం లోంచి బాకా మోతవిన్పించిన తర్వాత సన్నాయి - మోతగూడా చెవులబడ్తూనేవుంది.

విషాద మరణానికి పాల్పడిన

శ్రీమతి ఎలెన్ రాయ్

శ్రీ జాస్తి జవహర్లాల్

భారత దేశ చరిత్రలో పాతివ్రత్య గాథలకేం కొదువలేదు. అంచే పతివ్రతలు లేరనిగాదు. ఉన్నారని చెప్పటమే నా ఉద్దేశ్యం.

ప్రేమించినవాడిని పొందటంకోసం తపించి తపం చేసినవాళ్ళున్నారు. భర్త కుష్టురోగిఅయినా వేశ్యయింటికి మోసుకుపోయినవారున్నారు. భర్త బహుభార్యాలోలుడయినా సహించి సపర్యలుచేసినవారున్నారు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా నడిచి, పతివ్రతా నియమబద్ధులయ్యారు. కాని వారంతా పురాణాలలోని పాత్రలు. వారు మానవ"మాత్రు"లయినవారికి ఆదర్శంగా ఉండటంకోసం సృష్టించబడిన అతివాస్తవిక జీవులు. కాని వారికే ఆదర్శాన్ని చూపగల నైతిక సంపత్తిని ప్రదర్శించగలిగిన ఒకవ్యక్తి ఈ శతాబ్దంలోనేఉన్నదంటే ఆశ్చర్యం వేస్తుంది. అలాంటి వ్యక్తి శ్రీమతి ఎలెన్ రాయ్.

హోస్యోక్తి పలికినపుడు అందులోని భావాన్ని గ్రహించగలవారుండటం అవసరం. అలాగే విజ్ఞాన జ్యోతులు వెలిగించే ఒక ప్రజ్ఞావంతుడికి ఆవెలుగు నుగ్రహించి తనకు చేయాత నివ్వగల వారుగూడా అవసరం. యం. యన్. రాయ్ జీవితంలో ఆ అవసరాన్ని పూరించింది ఎలెన్ రాయ్.

కట్టుకున్న నేరానికి భర్తతో పడిగాపులుపడటంవేరు. అలాగాక ఒకవ్యక్తిలోని జ్ఞానసంపదకు మురిసిపోయి. అతని ఆదర్శాలు తన ఆదర్శాలతో ఏకీభవించినందుకు సంతసించి అతని సాన్నిధ్యంలో తాదాత్మ్యం పొందగల గటం వేరు. భావాసు ఐదరం తప్ప వారిద్దరిని కలిపినశక్తి వేరొకటిలేదు చంద్రకాంతిని గ్రహించగలిగిన చంద్రకాంతశిలలా అతనిలోని అసమాన మయిన ఆలోచనాశక్తిని, ధీశక్తిని గ్రహించగలించగలిగింది. ప్రకృతి సహజంగానే స్త్రీ పురుష స్నేహం ప్రేమగా పరిణతిపొందింది అది జర్మనీలో జరిగిన విషయం. ఒకరు భారతీయులు. ఒకరు అమెరికనులు. వారి కలయికజర్మనీలో. ప్రపంచం రెండవ ప్రపంచయుద్ధానికిసిద్ధమవుతున్న రోజులలో. ప్రేమకు ప్రపంచమంతా ఒక్కటే!

జర్మనీలో ఒక నాయకుడుగా గుర్తించబడినప్పుడే మాతృదేశంలో స్వాతంత్ర్య విప్లవానికి దోహదం చేయాలని కోర్కె కలిగింది యం. యన్. రాయ్‌కి. కాని బ్రిటిషు ప్రభుత్వము వేయికళ్లతో అతనికోసం ఎదురు చూస్తున్నదనిగ్రహించి వారించటానికి ప్రయత్నించిందిఆమె. తాను చేయదల్చుకున్నది ఎక్కడున్నా చేయవచ్చునని బోధించింది. కాని రాయ్ ఉద్దేశ్యం మార్చుకోలేక పోయాడు అతడు తన ఆదర్శానికి అంటిపెట్టుకున్నకొద్దీ అతనిలో ఆకర్షణపెరిగేది. అతడు జర్మనీ విడిచి భారత దేశము వచ్చినా మరచిపోలేకపోయింది.

భారత దేశంలో బ్రిటిషుప్రభుత్వం 12 ఏళ్ళ కారాగారవాసశిక్షవిధించింది రాయ్‌కి. అది తెలిసి కుమిలిపోయింది ఎలెన్. తాను అనుకున్నదానికంటే పెద్దవిపత్తు జరిగింది.

తన ఆదర్శంకోసం తాను చేసిన పనికి ఇంకొకరు నష్టపడటం ఇష్టంలేక ఎలెన్ ఇంకా తన ఆశ వదులుకొని వివాహంచేసుకోవలసిందని రాశాడు రాయ్ కాని ఆమె ఇష్టపడలేదు. రాయ్ శిక్ష తరువాత 6 ఏళ్ళకు తగ్గించబడింది. ఆతడు కారాగారంలోఉన్నాళ్లూ పరమేశ్వరుడికోసం పార్వతిలా పరితపించింది. తపస్సుచేసింది. నెలకొక్కసారిఅతనిదగ్గరనుంచి జైలు అధికారులద్వారా వచ్చేఉత్తరంకోసం ఎదురుచూసటం ఆమె జీవితమయింది అతడు కోరిన పుస్తకాలు, పత్రికలు సేకరించి పంపించటంతో తృప్తిపడసాగింది స్వాతివానకు ముత్తెపుచిప్పలా అతని విడుదలకోసం ఎదురుచూచింది. కాలంగడచిన కొద్దీ అతనిపట్ల ఆకర్షణ మరీ ఎక్కువయింది. తన జీవితానికి ఒక అర్థాన్ని చెప్పుకుంది. ఒక ఆదర్శం ఏర్పరచుకుంది అతడసమాన ప్రజ్ఞావంతుడు. విజ్ఞానఖని సహృదయుడు అతడే తన సర్వస్వం అనుకుంది. తనకు సుఖాలపై ఆశలేదు తన జీవితంలో కష్టాలనెదుర్కొనటానికి ఎప్పుడూ సిద్ధమే-కాని అతనితోనే జీవితాన్ని పంచుకోవాలి. అదే తన కోరిక.

ఆరేళ్లుగడిచి అతడు విడుదలయినాడు. ఆమె ఆనందం వర్ణనాతీతం. తన మాతృదేశాన్ని ఏనాడోవదిలింది తన రాజకీయ జీవితాన్నిగడిపిన జర్మనీగూడా వదిలి భారతదేశంవచ్చింది. ఇదే మెట్టినదేశంగా స్థిరపడింది. తన దేశంలాగానే ప్రేమించింది. దేశప్రజలలో ఒకటయింది. కాని అనుభవించినదేమిటి?...బలవన్మరణమా!

తన జీవితంలో అమూల్యమైన సమయంలో ఆరేళ్ళు ఒకభారతీయుడి కోసం తపించింది. అతనిజీవితమే తన జీవితంగాబ్రతికింది. అతనిఆశయంలో తన ఆశయాన్ని గుర్తించింది. అతని సాన్నిధ్యంలో తనుతానేగుర్తించింది తనుతానే మరచింది. అతని విజ్ఞానార్జనకు ఎంతగానో సహాయపడింది తానెంతో విజ్ఞానవతి అయింది. తాత్త్విక గ్రంథాలురచించింది. ఇంత విజ్ఞానవతి అయినా దురభిమానానికి లోనుగాక, తాను నిర్మించుకున్న ఆదర్శాన్ని మరువక ఏకాగ్రత చూపించింది.

యం. యన్. రాయ్ సంపాదించిన విజ్ఞానాన్ని సంకలనం చేయటం, ప్రపంచానికి ప్రసాదించటంఆమె తనప్రథమ కర్తవ్యంగా పెట్టుకుంది. అతడు వలికిన ప్రతిపలుకూ, అతని ప్రతిభావం "అక్షర"మై నిలిచేటట్లు కృషిచేసింది; చేస్తూనే మరణించింది.

ఇద్దరూవిజ్ఞానవంతులై ఒకేఆదర్శం కలిగినవారై అన్యోన్యంగా ఆదర్శప్రాయంగా గడిపిన దాంపత్యం అదితరుల తలలూ పెనవేసుకున్న జీవితాలవి. ఒకరినుంచి ఒకర్ని విడదీయలేని బంధంవారిది. లోకానికి ఒక జ్ఞానజ్యోతి యం. యన్. రాయ్ ఆ జ్యోతిని స్నేహపూరితం చేసింది ఎలెన్ రాయ్.

కాని ఇంతటి అన్యోన్య జీవితమయినా ఎక్కువకాలంసాగిదిగాదు 1937లో వివాహమైంది. కాని 1954 జనవరిలోనే శ్రీ యం.యన్. రాయ్ కన్నుమూశారు. ఆమె జీవితం వట్టిపోయినట్లయింది. తన ఆదర్శం నీరుగారినట్లయింది. చేష్టలు దక్కింది. నిస్పృహ చెందింది.

కాని మరణించినా యం. యన్. రాయ్ జీవితం అంతంకాలేదు. అతడు తన జీవిత కాలంలో చేసిన విజ్ఞానసంపార్జన ఆసమానం; విరామమెరుగని కృషి అనుపమానం; ఆవిజ్ఞానాన్ని ప్రపంచానికందించగల ఆర్థికస్తోమత లేకపోయింది. జీవితకాలమూ చాలకుండానే అయిపోయింది. ఆ మిగిలినపనిని పూర్తిచేయాలి. నిస్పృహలో నిదురించిన మనసును ఆఆదర్శం తట్టిలేపింది. అంతటి నిరాశలోనూ, నిస్సత్తువలోనూ ఆధారాన్ని కుటుంబంధాలపైన వేసుకుంది ఎలెన్ రాయ్ ఆ కృషి పూర్తిచేయకపోతే తనజీవితానికి అర్థమేమిటి? ఇన్నాళ్ళుచేసిన సేవలకు, త్యాగాలకు అర్థమేమిటి? అడుగుపెట్టిన చోట విప్లవంరేగిన ఆ చరితకారుని జీవిత చరిత్ర సమీకరించటానికి పూనుకొంది కానిఅది శేషిక పనిగాదు. దేశదేశాలలో ఉద్యమాలలో నాయకుడైనవాడతడు. అతని జీవితమంటే అన్నిదేశాల చరిత్రనూ స్పృశించాలి విదేశాలలోని విజ్ఞాన స్వరూపులంతా అతనికి మిత్రులే! నాయకులంతా అతనికి పరిచయస్తులే, ఆ స్నేహ సౌహార్దాలమీద ఆధారపడి కృషిచేస్తుంది. అమెరికన్ విశ్వవిద్యాలయాలు, భారతప్రభుత్వము ఆర్థిక సహాయంచేయటానికిఅంగీకరించాయి. తన వాకిజీవితం అనుకోకుండానే అయిపోయింది. తనబ్రతుకెన్నాళ్ళో తెలియదు కాని ఈ అతికాలంలోనే అతని రచనలన్నింటినీ ప్రచురించాలి అతని జీవితానికి అర్థమేమిటో ప్రపంచానికి చెప్పాలి. అతని విజ్ఞానాన్ని ప్రజలకందించాలి. అదే ధ్యాసతో హుటాహుటిగా విరామమెరుగక పని చేసింది.

కాని ఏకాకి బ్రతుకు తుణతుణము బరువవుతుంది. అడుగడుగునా అతని స్మృతులే అడ్డువస్తాయి. కాదనలేదు అతనికి తాను నిత్యంచేసే సపర్యలే చేస్తుంది. కాని ఎవరికోసం? స్వీకరించటానికి అతడు లేడు ఇంకెవరికోసం తనజీవితం? ...ఆమెకన్నీళ్లలో ప్రపంచము కరిగిపోతుంది కుటిలమైన ఈ ప్రపంచానికి వినపడని వ్యథ, కనపడని బాధ అంతా అనుభవించింది. కాని అతడు లేకపోయినా అతని ఆదర్శంకోసం తాను బ్రతకాలి. అతని జీవితాదర్శాన్ని తానైనాపూర్తిచేయటానికి ప్రయత్నించాలి. అందుకే బ్రతకాలి. అంతకుమించి తనకింకా ఏఆశా లేదు బ్రతుకుమీద.

తన జీవితభాగస్వామి వెళ్ళిపోయాడు. మరపురాని, మరువలేని ఆ మహితమూర్తి అయింటిలో అడుగడుగునా పలుకరిస్తాడు. అయిల్లే ఒక గ్రంథాలయం. ఒక తాత్త్విక విప్లవ కేంద్రం అక్కడి అలమారులలో ప్రతి పుస్తకాలలోనూ, పుస్తకాలలోనే ప్రతి పుటలలోనూ, అతని చూపుల చల్లదనం తగులుతుంటే. అయింటిలోని ప్రతి వస్తువు ఆ ధారాళత్వపు ఆదర్శాన్నీ అన్యోన్యతనే గుర్తుకుతెస్తుంది. కాని వాటిని అతి ప్రయత్నంమీద మరచి ఏకాగ్రతతో తన పనిలో మునిగి పోయింది. తపస్వినిలా సర్వసంగపరిత్యాగినిలా ఏకాగ్రత చూపింది

ఆరేళ్ళు తపస్సుచేసింది అతన్ని పొందటంకోసం. అతడు చనిపోయిన తర్వాత గూడా ఆతనికోసం ఆరేళ్ళు బ్రతికింది. డిసెంబరు 13వ తేదీరాత్రి బలవన్మరణానికి గురయింది. అది గూడా కర్తవ్యనిర్వహణలోనే!

జీవితంలో ఒకరికెగ్గునేయని ఆ తపస్విని మరణానికి కారణమేమిటో ఎవరి ఊహకు అందదు. విజ్ఞానగంధాలకాలయమయినఆగృహానికి తాత్త్విక పునరుద్ధరణకు కేంద్రమయిన ఆ భావనానికి నాశం తలపెట్టిన దుండగులెవరు? ఏకారణం కలిగి ఉంటారు?

అచ్చపుస్తకాలెక్కడయినా దొరకవచ్చు. కాని యం. యన్. రాయ్. రచించినఉద్గ్రంథాలు ప్రపంచంవెలుగు చూడటానికి ఎదురుచూస్తున్నాయి. అతనికి సంబంధించిన ఇతర ఫొటోలు కార్డులు, మైక్రోఫిల్ములు ఆమె సేకరించి తెచ్చుకున్నది. ఆమెకదే ఆస్తి ఇప్పుడు. అదే సర్వస్వం. దానిని రక్షించుకోవటానికే ఆమె ప్రాణాలు కోల్పోయింది బలవన్మరణానికి గురయింది.

యం. యన్. రాయ్ మరణించిన నాడు ప్రముఖులంతా ఎలెన్ రాయ్‌కి సంతాప సందేశాలు పంపించారు. ఇప్పుడుగూడా అందరికీ కలుగుతుంది సంతాపం. కాని సందేశాలుపంపకండి. ఎందుకని అడక్కండి. సందేశాలందుకోవటానికిమిగిలిన సంతానంలేదు. ఆ విజ్ఞానభావనమే వారి ఆస్తి. వారి తాత్త్వికకృషిఫలంలోనమ్మినస్నేహితులు, ఆప్తులు - వీరే వారి బంధువులు. విజ్ఞానధనులై, ఆదర్శప్రాయులైన ఆ దంపతుల అకాలమరణాలకు మీకు సంతాపం కలిగితే, ఒక్కసారి వారి రచనలు చదవండి. మాతృదేశాన్ని మరచి, మెట్టినభారతదేశంలో విజ్ఞాన సేవచేస్తున్న ఒక తపస్విని జీవితాదర్శాన్ని నిర్మూలించటానికి ప్రయత్నించి, ఆమెను బలవన్మరణానికిగురిచేసిన కార్యశూరులు-ఏనాటికయినా మానవుడు మనగలిరీరు అదిగాదని గుర్తించండి. మానవుని మంచితనంలో నమ్మి ప్రచారంచేసినవారిజీవితాలిలా మంటిపాలైతే - మానవజాతికే సిగ్గుచేటు గాదా!

కాన్పూర్ క్రికెట్ టెస్టు 'డ్రా' ఎందుకైంది?

కాన్పూరులో 16వ తారీకు నుండి ప్రారంభమయిన అయిదు రోజుల క్రికెట్ టెస్టు పోటీ "డ్రా"అయింది. ఈ పోటీ మొదటినుండీ చాల మందకొడిగా నడిచింది. క్రీడాసక్తులు పెదవులు విరిచారు. మొదటి రోజు పాకిస్తాన్ బ్యాటింగ్ ప్రారంభించింది. మొదటి 52 నిమిషములలోనే ప్రారంభపు బ్యాట్స్‌మెన్ హనీఫ్, ఇంతియాజ్ 21 పరుగులు మాత్రమే చేసి అవుటు అయ్యారు. వారిద్దరి నిష్క్రమణతో పాకిస్తాన్ జట్టుకు ఆశలు, నిరాశలయినవి. కాని వారి తర్వాత జె. బుర్కి, సయీద్ అహ్మద్ 80 నిముషములలో 64 పరుగులను చేశారు. ఆరోజు ఆట ముగిసే సరికి మూడు వికెట్ల నష్టానికి 170 పరుగులు చేశారు. రెండవ రోజు ఆట ప్రారంభమైన 20 నిముషములలోనే బుర్కి, మష్తాక్ ఏడు పరుగులు మాత్రమే చేసి అవుటు అయ్యారు. ఇంతటిలో పాకిస్తాన్ జట్టు ఏమాత్రమూ చలించలేదు; నిర్భయంగా ఆడి అందరూ అవుటు అయ్యేసరికి 335 పరుగులు చేశారు. పాకిస్తాన్ జట్టులో యస్. గని 70 పరుగులు చేసి ఔటు కాలేదు. భారతీయులు బ్యాటింగ్ ప్రారంభించారు. క్రిందటి టెస్టు పోటీలో అనతాశమిచ్చిన శ్రీ యమ్. యల్! జయసింహ (హైదరాబాదు)ను ఈసారి అవకాశమిచ్చి ప్రారంభంలోనే బ్యాటింగ్ కు పంపారు. వారికితోడు శ్రీ యస్. జె. కంట్రాక్టర్ (భారత జట్టు నాయకులు) నిలబడ్డారు. ఆరోజు ఆట పూర్తి అగుసరికి భారత్ 10 పరుగులు మాత్రమే చేసి ఎవ్వరూ ఔటు కాలేదు. మూడవరోజు ఆట ప్రారంభమైంది. భారతీయులు బ్యాటింగ్ లో విజృంభించలేదు. ఎట్లయిననూ నాల్గవరోజు కూడా బ్యాటింగ్ చేయవలెనని అనుకున్నారేమో! శ్రీ యమ్. యల్. జయసింహ బ్యాటింగ్‌లో ప్రతిభను చూపించలేదు. శ్రీ జయసింహ ఆరోజంతా బ్యాటింగ్ చేస్తూనేవున్నారు. మొత్తం 54 పరుగులు మాత్రమేచేయగల్గారు. ఆరోజు ఆట ముగియుసరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 159 పరుగులు మాత్రమే చేసింది. నాల్గవ రోజు బ్యాటింగ్ ప్రారంభమయింది. ఈ పోటీలో అందరి దృష్టి శ్రీ జయసింహపైనే పడింది. శ్రీ జయసింహ 99 పరుగులు చేసి ఔటు అయ్యారు. ఇంకొక్క పరుగు చేసే అవకాశము లభించలేదు. శ్రీ జయసింహను "ఔటు" కావించుటకు పాకిస్తాన్ వారు ఎన్నియో మార్పులు చేసి చూచారు. అవి అన్నీ నిష్ఫలము అయ్యాయి. శ్రీ మంజ్రేకర్ 52 పరుగులు చేసి ఔటు అయ్యారు. తర్వాత శ్రీ ఉ-మ్రిగర్ బ్యాటింగ్ కు వచ్చారు. భారత్ 223 పరుగులు చేసిన తర్వాత బంతి మార్చడం జరిగింది. ఆరోజు ఆట ముగియుసరికి భారత్ 7 వికెట్ల నష్టానికి 335 పరుగులు చేసి పాకిస్తాన్ స్కోరుకు సమానులయ్యారు. ఐదవ రోజుకూడా భారత్‌దే బ్యాటింగ్. విరామ సమయానికే భారత్ 404 పరుగులు చేసి అందరూ ఔటు అయ్యారు. రెండవ ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆరోజు ఆట ముగియుసరికి పాకిస్తాన్ 3 వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. అంతటితో ఆట "డ్రా" కావలసి వచ్చింది.

రంజీ ట్రోఫీలో మైసూరుచే ఆంధ్ర జట్టు ఓటమి

బెంగుళూరులో జరిగిన దక్షిణ మండల క్రికెట్ పోటీలో మైసూరు ఆంధ్రను ఓడించింది. మైసూరు మొదటి ఇన్నింగ్స్ 6 వికెట్ల నష్టానికి 410 పరుగులు చేసి విరమించారు. ఆంధ్ర జట్టు 143 పరుగులుచేసి, రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ కూడా ప్రారంభించారు. రెండవ ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 341 పరుగులు చేసి ఔటు అయ్యారు. అందు ఆంధ్ర జట్టులో శ్రీ వెంకట రమణమూర్తి 131 పరుగులు చేసి ఔటు కాలేదు.

సెంట్రల్ జోన్‌లో మధ్యప్రదేశ్, విదర్భా మధ్య పోటీ "డ్రా" అయింది. బెంగాల్ ఒరిస్సాను ఓడించింది. ఉత్తర మండల పోటీలో సాయుధ దళాల జట్టు ఉత్తర పంజాబ్‌ను ఇన్నింగ్స్ తేడాతో ఓడించింది. ఢిల్లీ జట్టు దక్షిణ పంజాబ్‌ను ఓడించింది.

ఆసియా టేబుల్-టెన్నిస్: జపాన్ ప్రతిభ

ఆయిదవ ఆసియా టేబుల్-టెన్నిస్ పోటీలు బొంబాయిలో పూర్తి అయినవి. అందు రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన జపాన్ ఆటగాడు శ్రీ ఐ. ఓగిమురా మూడింటిలో విజయం గాంచారు. ఈ విధముగా మూడు పోటీలను గెలవడం ప్రపంచ చరిత్రలోనే మొదటిసారి. అన్నింటిలోనూ కొంతమంది భారతీయ ఆటగాళ్లు పాదాంతిమవరకూ నిలబడగల్గారు. పురుషుల పాదాంతిమ పోటీలలో శ్రీ ఓగిమురా (జపాన్), శ్రీ జి. దివాన్ (భారత్)ను 21_15; 21-7; 21-12 గేములతోనూ శ్రీ యల్. డి. జోన్ (కొరియా), శ్రీ యస్. తాకర్‌సేను 21-19; 16-21; 21_19; 9-21; 21_13 గేములతోనూ ఓడించారు. స్త్రీల పాదాంతిమ పోటీలలో వై. మురకామి (జపాన్), ఇందిరా అయ్యంగార్ (భారత్)ను 21-14; 21-18; 21-19 గేములతోనూ కె. యమైజుమి (జపాన్), మీనా పరందేను 21-18; 21_14; 21-11 గేములతోనూ ఓడించారు. పురుషుల డబుల్స్‌లో శ్రీయుతులు తాకర్సే, కొడ్రేజి (భారత్) శ్రీయుతులు బి. ఆల్బెంటారా, డి. అగైసెన్ (ఫిలిప్పిన్స్)ను 16_21; 21_19; 2-11; 21 15 గేములతో ఓడించగా శ్రీయుతులు యస్. హోసినో, జి. షిబుతని (జపాన్) శ్రీయుతులు యస్. వి. రంగరాజ్, బి. యస్. భాంబట్టా. (భారత్)లను ఓడించారు.

అంతిమ పోటీల ఫలితాలు:- (పురుషుల సింగిల్స్) ఐ. ఓగిమురా (జపాన్) యల్. డి జోన్ (కొరియా)ను 22-20; 18 21; 21-13; 21_12 గేములతో ఓడించారు. (స్త్రీల సింగిల్స్) కుమారి కె. యమైజుమి (జపాన్) కుమారి వై. మురకామి (జపాన్)ను 21_10; 21-13; 21-19 గేములతో ఓడించారు. (పురుషుల డబుల్స్) ఐ. ఓగిమురా, టి. మురకామి (జపాన్), యస్. హోసినో, జి. షిబుతాని (జపాన్)లను 21-1"; 21-15; 21-14 గేములతో ఓడించారు. (మిక్స్‌డ్ డబుల్స్) ఐ. ఓగిమురా, కుమారి కె. మట్సుషుస్కి (జపాన్), టి. మురగక్, కుమారి కె. య

బల్గేరియన్ కథ:

ఒంటరితనం

రచన: స్పాస్ క్రాలెవ్స్కీ

నేను కూర్చున్న టేబిలు వద్దకి యిద్దరు మనుషులు వచ్చారు. "క్షమించండి. మేమిక్కడ కూర్చుంటే మీకేమైనా అభ్యంతరమా?" అన్నాడు వారిలో లావుగావున్నవాడు. వాడి మొహం కోలగా వుంది. మంచివాడిలా కనిపిస్తున్నాడు.

"లేదు, అభ్యంతరమేమీ లేదు, కూర్చోండి" అన్నాను.

వారు కూర్చున్నారు.

రెండవవాడికి వెడల్పాటి దవడలు, ఎర్రటి జుట్టూ వుంది. నా వైపు అదోలా చూశాడు. "నువ్విక్కడ లేకపోతే బాగుండును" అన్నట్టుగా వుంది ఆ చూపు.

లావుపాటివాడు ద్రాక్షపళ్ళు తెమ్మన్నాడు, వాడి స్నేహితుడు లెమ్నేడు పానీయం తెమ్మన్నాడు. వాళ్లిద్దరూ మాట్లాడుకుంటూ నిశ్శబ్దంగా వున్నారు. మాట్లాడడానికి ఏమీ లేదు కాబోలు. వాళ్లు హోటలుకు ఏదో పానీయాలు త్రాగి, ఎవరి మానాన వారు వెళ్లిపోదామనుకొచ్చినట్టు కనిపించారు. వెడల్పాటి దవడలవాడు నా వైపు మరొకసారి వింతగా చూసి, మళ్ళీ తన స్నేహితుని వైపు తిరిగాడు.

"నువ్వు నన్ను చాలా హింస పెట్టావు. పేసవి అంతా నిన్ను అనుసరించాను. నా చేతులు కాయలు కాసేయి. చూడు కావాలంటే" అంటూ అతడు తన అరచేతులు చూపించాడు

"నీ మట్టుకు నువ్వే హింస పెట్టుకున్నావ్, మనోల్" అన్నాడు రెండవవాడు చిరునవ్వు నవ్వుతూ, "నేను నీకెన్నోసార్లు చెప్పాను, విన్నావు కావు".

మొదటివాడు కళ్లు చిట్లించి ఏదో గొణిగాడు. ఏదో తప్పు చేసినవాడిలా చూశాడు.

మళ్లీ నిశ్శబ్దంగా వూరుకున్నారు. బయట పొగమంచు దట్టంగా వుంది. చినుకులుగూడా పడుతున్నాయి. రైలు స్టేషనులోవున్న యీ హోటలు తలుపులమీద, కిటికీ అద్దాల మీద వాన చినుకులు పడుతున్నాయి. అవతల నీటికి తడిసి తళ తళ మెరుస్తున్న రైలు పట్టాలు, వాటిమీద చచ్చిన పక్షి రెక్కల్లాగ సిగ్నల్ రెక్కలూ కనిపిస్తున్నాయి.

వెడల్పాటి దవడల మనిషి, లెమ్నేడ్ త్రాగడం పూర్తి చేసి "మీ ఆవిడతో ఏం చెప్పమంటావు?" అన్నాడు.

"చలికాలంలోకూడా నేనిక్కడే వుంటానని ఆవిడకు వుత్తరం వ్రాశాను. ఈ సంగతే చెప్పు" అన్నాడు రెండవవాడు. "మరొక గ్లాసు త్రాగుదామా?"

"చాలు. నాకు మరోద్దు. నేను వెళ్ళాలిక" అతడు లేచి నిలబడి, ఒక చేత్తో సూట్ కేసు తీసి, మిత్రుడికి కరచాలనం చేసి వెళ్లిపోయాడు.

మళ్లీ నిశ్శబ్దం. లావుపాటివాడు మరొక గ్లాసు పానీయం తెప్పించుకుని త్రాగాడు.

"బడి బయలుదేరడానికి యింకా గంట వ్యవధి వుంది. బహుశా వెళ్లి వెయిటింగు రూములో కూర్చున్నాడు గాబోలు" అన్నాడు హేళనగా.

"ఎందుకని?"

"తన్నుడబ్బు ఖర్చు పెట్టక్కర్లేదు, మరేమిటి"

"మీరిద్దరూ ఒకరికొకరు ఇటీవలే పరిచయమయారనుకుంటాను" అన్నాను నేను.

"ఇటివలా? కాదే. మా యిద్దరిదీ ఒకే గ్రామం. ఇద్దరం కలిసి చదువుకున్నాంకూడాను" అన్నాడతను.

"అయినా వాడు ఇలాగే వున్నాడు. ఒకసారి మా సహాధ్యాయునికి ఒకనికి ఒక ఓవర్ కోటు కొని ఇవ్వడానికై మా విద్యార్థులు అంతా విరాళాలు సేకరించారు. ఎందుకంటే, వాని తండ్రి క్రేక్ మెన్ గా పని చేస్తూ రైలు క్రింద పడి చనిపోయాడు. వీడు అనాథుడు అయాడు. అందరూ విరాళాలిచ్చినా మనోల్ మాత్రం యివ్వలేదు. మేము యిద్దరం ఒకేసారి వివాహాలు చేసుకున్నాము. వీడు మూడో పెళ్లి చేసుకుని, తిక్కిన డబ్బీ పదిలి వేశాడు. అకోక పెద్ద గాథ లెండి. గనులలోకూడా అలాగే అయింది."

"ఏమిటో! మీరు గని కార్మికులా???"

"త్రొత్తగా చేరాంలెండి, గత వసంతంలోనే చేరాము. మేమిద్దరము గ్రామం నుండి బయల్దేరి బస్సుమీద స్టేషనుకు వచ్చాము. "కొంచెం వేగం లేచి కాలినడక నుకు రావలసింది" అంటాడు వాడు, మేము గనుల వద్దకు వచ్చేసరికి చీకటి పడింది. అక్కడి అడివంతా విద్యుద్దీపాలతో కళ్ళు మిరుమిట్లు గొలిపింది. అంతటా పొగ, దబ్బుడు, లారీలు. కాని మనోల్ దిక్కులు చూడకుండా సూట్ కేసు పట్టుకుని మెల్లగా నడుస్తున్నాడు.

"మనం పరోటులులో ఒక చవక గది తీసుకోవలసింది. వింటున్నావా" అంటూ గొణుగుతూ నేవున్నాడు.

"సరే, నీకిష్టమైతే వెళ్లి ఇంటికప్పు మీద పడుకో అని కసిరేశాను" అన్నాడతను. ఇంకా ఇలా చెప్పుకు పోయాడు:

"మేము పని చేయడం ప్రారంభించాము. అబద్ధం చెప్పకూడదు. నేను గనుల్లో వున్నప్పుడు మొదట చాలా భయపడ్డాను. మీద నున్న భూమి నామీద విరిగిపడి, నేను నలిగిపోతానని నాకు భయమేసింది: బెదురుగా నాలుగు వైపులా చూసేవాడిని. బొగ్గు పొరల్లోంచి చుక్కలుగా పడే నీటి శబ్దం వినబడేది.

మా దళంలో ఒక బలశాలివుండేవాడు. "భయపడకండోయ్. నేను త్రొత్తగా వచ్చినప్పుడు మీలాగే" అనేవాడు. మనోల్ కష్టపడి పని చేసేవాడు. వాడికి రెండో ధ్యాస లేదు. కొన్నాళ్లయాక మా దళం ఒక సమావేశం జరిపింది. మనోల్ ను కూడా రమ్మన్నాను.

"నేనా, నాకు మీటింగులూద్దు, సాయంత్రంవరకూ యిక్కడేవుంటా" అన్నాడు. సాయంకాలం వేళల్లో మేము వార్తాపత్రికలు చదవటము ఆటలు ఆడుకోవడం చేస్తామని వాడికి తెలియదు. మనోల్ వేగం చక్కమీద పడుకుని మునుగుతన్నేవాడు. మా వల్ల నిద్రాభంగం జరుగుతూందని గొణిగేవాడు.

మేమిద్దరం గ్లానులలోని పానీయాలు త్రాగాము. అవతల అప్పుడే వచ్చిన పాసింజరు బండి లైట్లు మా కళ్ళమీద పడ్డాయి. కేకలు వినిపిస్తున్నాయి.

అతను కిటికీలోంచి చూస్తూ, ఆకస్మికంగా నవ్వి ఇలా అన్నాడు:

"ఒకసారి నేను మనోల్ మంచం క్రింద ఏముందో అని చూశాను. మేకులు, తీగలు, రకరకాల ఆకారాల్లో ఇనుప ముక్కలు. ఏమిటివన్నీ. వాడివన్నీ ఎక్కడెక్కడో ఏరుకొని వచ్చాడు. పాపం. వాడిని చూసి జాలిపడాలి. వాడెక్కడో యిల్లు కడుతున్నాడట. మంచిదే. కాని వాడు మామూలు మానవుడిలా వుండడేం? ఒకరోజు మనోల్ కు చాల కోపం వచ్చింది. మేము త్రొత్త పద్ధతిలో పని చేస్తున్నాం. మొదటి రోజునే వాడు దానికి ఒప్పుకోలేదు. మొండిపట్టు పట్టాడు. మా దళంలోనే వున్నాడనుకోండి. జీతం పుచ్చుకున్న రోజు వాడి మొహం చూడాలి. బహు జాగ్రత్తగా లెక్క పెట్టాడు. ఉద్రేకముతో ఆదోలా అయిపోయాడు. "నువ్వు నన్ను మోసం చేశావు" అంటూ వాడు షావసతి వదిలి, యింకో చోటికి వెళ్లిపోయాడు. ఆదీ వాడి తంతు".

అతను మరి మాటాడలేదు. అతని కళ్ళలో విచారం కనిపించింది నాకు. అతను అలాగే టేబిలుమీద చేతులు ఆనిచ్చి ఆలోచనలో పడ్డాడు.

"అతను ఇద్దరు భార్యలను పదిలేశాడని మీరన్నారుగదూ?" అన్నాను నేను.

"నిజమే. ఎలాంటి సంకోచము లేకుండా చేశాడాపని" అని మళ్ళీ నిశ్శబ్దంగా వూరుకున్నాడు. గ్లాసులోని పానీయం త్రాగేసి మళ్లీ ప్రారంభించాడు. "అతని మొదటి భార్య లతింకా, కా భార్యకు స్నేహితురాలు. వాళ్ళిద్దరూ అక్కచెల్లెళ్ళవలె వుండేవారు. ఆమె చాలా అందగత్తే. కాని పేద. ఆమె తండ్రి, గొర్రెలను కాసుకునేవాడు. మనోల్ ఆమె అందాన్ని చూసే మోహించి పెళ్ళి చేసుకున్నాడు. తరువాత గెంటివేశాడు.

"నా యింటికి ఏమీ తేకుండా వచ్చిన భార్య నాకక్కరలేదు" అనేవాడు. కుక్కను తరిమేసినట్టు తరిమివేశాడు. పాపం లతింకా నిర్దయపడిపోయింది; తరువాత జబ్బుపడి చచ్చిపోయింది".

"అంతేకాదు, అంతకుముందు ఆమె ఒకసారి నీటిలో పడి ప్రాణం వదుకోవాలని చూసింది. నేనొక రోజు సరస్సు వద్దకు వెళ్ళాను. అది ఏప్రిలు నెల. ఎండ గాడుపు జోరుగా వుంది. వచ్చిక బయలులో పూలు కనిపిస్తున్నాయి. ఒక స్త్రీ పరుగెత్తుకుంటూ సరస్సు వద్దకు రావడము చూశాను. ఇంకెవరు లతింకా! ఆమె నీటిలో దూకింది. ఇది ఆత్మహత్యాప్రయత్నమని గ్రహించి, నేను గబగబ వెళ్లి ఆమెను ఒడ్డుకు లాగాను. తరువాత గ్రామంలోకి తీసుకెళ్ళాను, ఆమె భయంతో వొణికిపోయింది. మేము ఎంతో ఆనందంగా వుండేవాళ్ళము.

మనోల్ రెండవ భార్య ధనికకుటుంబం నుండి వచ్చింది. అతనికి కొంత భూమిని తెచ్చి యిచ్చింది. కాని. సహకార సంఘం ఏర్పడగానే వాడి భూములన్నీకూడా సమష్టి క్షేత్రంలో కలిసిపోయాయి.మనోల్ కు యిదంతా ఇష్టం లేకపోయింది. ఆమెనుకూడా గెంటివేశాడు. పరిపాలక సంఘంవారు వాణ్ణి పిలిచి విచారించి శిక్షించారు. దీనితో వాడు మరింత మొండికెత్తి, మీటింగులకే రావడం మానేశాడు. వాడిదో పెద్ద గాథ ని చెప్పేనుగదండీ".

బయట వర్షం జోరుగా కురుస్తూంది. రైలు స్టేషనులో గంట మ్రోగింది. రైలుబండి శబ్దం చేసుకుంటూ మెల్లగా ప్లాట్ ఫారంమీదికి వచ్చింది.

నేను ప్లాట్ ఫారంమీదికి వెళ్ళాను. అతడు నాకక్కడే గాజు తలుపుల ప్రక్కనే కనిపించాడు. మనోల్, సూటుకేసు పట్టుకొని నిలబడ్డాడు. దేనికోసమో కోటు జేబులు వెతుక్కుంటున్నాడు.

ఇంజను మెల్లగా వెనక్కి వచ్చి, రైలుపెట్టెతో మెల్లగా ఢీకొన్నది. కొద్ది క్షణాలలో ప్రయాణీకులు బండి వైపుకు వచ్చారు. మనోల్ మెల్లగా నడుచుకుంటూ, చేతిలోని పెట్టెను అతి కష్టమీద మోస్తూ రైలుబోగీ వైపుకు వెళ్ళాడు. ఆ పెట్టెలో మేకులూ, తీగలూ వుండడంవల్ల అంత భారంగా వున్నదో లేక అతని హృదయ భారంవల్ల అలా నడుస్తున్నాడో తెలియదు,

నేను సిగ్నల్ రెక్కల వైపు చూశాను. పొగమంచులో కనిపించకుండా వున్నాయవి.

జె. సి. కుమరప్ప

(3 వ పేజీ తరువాయి)

గావించారు. వీటిమీద శాస్త్రగ్రంథములు వెలువరించాడు. "పై ది విలేజ్ మూవ్ మెంట్" అను పుస్తకం గాంధీగారి పవిత్రమైన గ్రామీణ అర్థశాస్త్రపు భూమికను తేట పరుస్తుంది.

ఢిల్లీ సత్యాగ్రహ సంరంభం దేశమంతటా దుమారం లేపుతూంది. గాంధీజీ ఇప్పుడో ఎప్పుడో అరెస్టు కాబోతారు. సెక్రెటరీ మహాదేవ దేశాయి ముందుగానే అరెస్టయి వున్నాడు. గాంధీజీ అనంతరం "యంగ్ ఇండియా" పత్రికకు సంపాదకత్వం వహించవలసిన సమస్య వచ్చి పడింది. అప్పటికే ఈ పత్రిక భారతీయుల హృదయ పీఠంలో స్థానమేర్పరచుకుంది. బాధ్యతాయుతమైన ఈ కార్యభారాన్ని జె. సి. కుమరప్పగారికి అప్పగిస్తూ గాంధీగారు ఎంతో ఉత్సాహాన్ని వెలిబుచ్చారు. క్రైస్తవ మత గురువుల వ్యతిరేకతలు ఒకవైపు, బ్రిటిషు నిరంకుశాధికారుల బెదిరింపులు మరొకవైపు ఆక్రమిస్తూ ఉండినప్పటికీ శ్రీ కుమరప్పగారు నిర్భయంగా వారికి ఖచ్చితమైన సమాధానం చెబుతూ యోగ్యతా పూర్వకంగా యీ పని నిర్వహించారు. ఈ సందర్భములో అనగా 1931 వ మొదటి సారిగా ఒకటిన్నర సంవత్సరం జైలుశిక్ష అనుభవించడం జరిగింది. శ్రీ కుమరప్పగారు బ్రిటిషు సామ్రాజ్యానికి నిర్భయపూర్వకముగా ఇచ్చిన సమాధానాలు గాంధీగారిని సైతం ఆశ్చర్యచకితుణ్ణి చేసివేశాయి.

నిజమయిన సత్యాగ్రహి

1937 నేతాజీ సుభాషుచంద్రబోసు అధ్యక్షుడ్రింద భారతజాతీయ ప్రణాళిక సంఘము ఏర్పాటు చేయబడింది. అందులో మెంబరుగా పాల్గొనవలసిందని కుమరప్పగారిని జవహర్ లాల్ నెహ్రూ ఆహ్వానించారు. కాని అనేక వ్యక్తుల కూడికతో వంచకజ్ఞాయంలాగా తయారయిన యీ సంఘం నుంచి సత్ఫలితాలు రాగలవనే నమ్మకము కుమరప్పకులేకుండేది. అందుచేత అందులో పాల్గొనడానికి నిరాకరించారు.

గాంధీజీ మరణానంతరం ఆయన పేరున ఒక స్మారక నిధిని ఏర్పాటు చేయాలనే సమస్యవచ్చిపడింది. ఇందుకోసం రాజేంద్రప్రసాదు భారతజాతీయ కాంగ్రెసు ప్రెసిడెంటు అధ్యక్షుడ్రింద ఒకసమావేశం ఏర్పాటు జేయడం జరిగింది. గాంధీగారికి అతి సన్నిహితులైన పదిమంది వ్యక్తులు ఈ సమావేశానికి ఆహ్వానింపబడ్డారు. శ్రీ కుమరప్పగారు సంఘ సమక్షంలో ఈ క్రిందిసలహానిచ్చారు. ఆర్థికరూపంగా నిధిని సేకరించే ఆచారం ఈకాలంలో వెనుకబడిపోయింది. ప్రభుత్వం ప్రజలదికనుక ప్రజాభిప్రాయం మేరకు నిర్ణీత పద్ధతులలో ప్రభుత్వమే డబ్బు ఖర్చుపెట్టగలదు. గాంధీజీ కార్యక్రమాలు ఆర్థికభావంతో ఎప్పుడూ వెనకబడిపోలేదు. ఉన్న ఇబ్బందులన్నీ సరైన వ్యక్తులు లేకపోవడంచేతనే కలుగుతున్నాయి. గాంధీగారి స్మారకాన్ని మనం సమకూర్చిపెట్టాలంటే స్నేహభావము, త్యాగము రూపుగట్టిన వ్యక్తులే మనం సేకరించాలి. ఈ వ్యక్తుల తేజోరాశి దేశమంతటా వ్యాపించి అహింసా సమాజమును స్థాపించడంద్వారా విశ్వశాంతిని సాధించగలదు. అందుచేత ముందుగా యీ నిధికి ముగ్గురు వ్యక్తులు కావాలి. మొదటివారు నెహ్రూ, యీయన కళాశాలవిద్యార్థులనుంచి కార్యకర్తల్ని తయారుచేయాలి. రెండవవారు పటేలు. ఈయన దేశీయసంస్థలలోనుంచి నిర్మాణ కార్యక్రమాలు అమలు జరపాలి. మూడవవ్యక్తి రాజకుమారి అమృతకౌరు. ఈమె స్త్రీజనంలో కార్యకర్తిసులను తయారుచేయాలి. కమిటీవారు ఈపని సాధ్యపడదన్నారు. అప్పుడు యీ ధనరూప నిధిని శ్రీ కృపలానీకి అప్పగించి కుమరప్ప వార్ధా వెళ్ళిపోయారు.

మాష్టర్సు మాష్టర్ - యజమానికి యజమాని- పూజ్య వినోబా భూదాన పదయాత్రా సందర్భంలో కృష్ణపురి చేరినప్పుడు శ్రీ జె.సి. కుమరప్ప కడసారికి అభ్యాగతుడుగా వెళ్ళాడు. అందులో జాతీయజీవితాన్ని స్మరింపజేసే చిత్రపటాలు ఎన్నోవున్నాయి. వినోబాజీ వీటిని పరిశీలిస్తూ పోతున్నాడు. ప్రక్కనే కుమరప్ప అనుసరిస్తూ వస్తున్నాడు. గాంధీజీ చిత్రం ఎదురుగా వచ్చింది. కుమరప్ప యీ చిత్రాన్ని చూపుతూ వినోబాజీతో ఈయన ఎవరో తెలుసా దిస్ ఈజ్ మై మాస్టర్ ఈయన నా యజమాని. అన్నారు. ప్రక్కనే ఒకరైతుచిత్రం వుంది. వెంటనే దాన్ని చూపుతూ హీ ఈజ్ మై మాస్టర్స్ మాస్టర్ ఆయన మా యజమానికి యజమాని నుమా అంటూ గంభీరమైన స్వరంతో వినిపించాడు.

విశ్వశాంతి సాధకుడు

విశ్వశాంతిని గురించి చెప్పకుండా శ్రీ కుమరప్పగారి జీవితవిశేషాలు సంపూర్తి కాజాలవు. బ్రిటిష్, జర్మనీ జపానులు తమ శాశ్వతహక్కులకోసం పోరాడటంతో మొదటి ప్రపంచ యుద్ధం ఆవరించింది. ప్రపంచమంతటావుండే స్నేహితులు తమ స్వాధీనమే కావాలనే కోరికమీద రెండవప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. ఈ విధంగా యుద్ధాలు మానవ మనుగడకు అనివార్యమనే భావం నాడు ఉండేది. మానవ కల్యాణం సాధించాలంటే వ్యక్తులు మొదలు దేశాలవరకు తమ ఆర్థికసంబంధాలను అహింసావిధానంలో రూపొందించుకోవాలి. పావురాలు ఎగురవేసినంతమాత్రాన, శాంతిపావురాలు వల్లించినంతమాత్రాన ప్రపంచశాంతి సాధించబడదు. జె.సి. కుమరప్పగారి సాధన ఈ అహింసా మార్గంలోనే నడిచింది. ఈయనచెప్పే మతము, రాజకీయము; అర్థశాస్త్రము ఇదే ఆశయాన్ని గర్భీకరించుకుని వున్నాయి.

మహాపురుషుల జీవిత విశేషాలు ఎంతచెప్పినా తేలేవికావు. ఆయన గుణవిశేషాలను బుద్ధి వైశారద్యాన్ని త్యాగదీక్షను, సేవానిరతిని, ధర్మపరతను, దృఢవ్రతమును వెలువరించే ఘట్టాలు అనేకమున్నాయి. ప్రొద్దు వాటారిన వీరి జీవితశాలంలా రక్తపోటువ్యాధి ఈయనను ఆక్రమించుకుంది. చాలా భౌతికబాధలు అనుభవిస్తూనే తన సేవా విపాసనతమైన జీవితాన్ని నెట్టుకువచ్చారు. ఈయన చరిత్రక సంస్మరణము భారతజాతికి భక్తి తర్పణము. మానవలోకము ఈ పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటింతురుగాక.

పొట్టిబావగారి చలి

మా బోండాంకి పొట్టిబావ చలి
ప్రహసనం విన్నాలని బుద్ధి
పుట్టింది. ఇదుగో—రెడీ—

× × ×

బావ: వవవవవ (వణుకుతూ) వవవవ! ఏమిచలీ! ఏమిచలీ!... దేముడు, పెట్టి పెట్టి యీ చలికాలం ఎందుకు పెట్టాడో!..... హాయిగా చలికాలంలో చలి లేకుండా, వానాకాలంలో గోడ్లన్నీ బురద కాకుండా, ఎండాకాలంలో నెత్తి కాళ్ళు మాడకుండా—ఎండల్లో చల్లగానూ, చలికాలంలో వెచ్చగానూ, వానాకాలంలో పొడి పొడిగానూ ఉంటే బాగుంటుంది.

మరదల: ఆవును, బావుంటుందిలే!

బావ: ఓహో మరదలూ! నువ్వెప్పుడొచ్చావూ?

మర: ఇప్పుడే. నువ్వు జేనితోనో బాధపడుతున్నావని ఎవరో చెప్తే వినివచ్చాను. ఏమిటి బావా నీ బాధ?

బావ: దాన్ని "చిలిబాధ" అంటారులే. దానికీ నీకూ సంబంధం లేదు. పో.

మర: అదేమిటి బావా! నన్ను పొమ్మంటావు!

బావ: మరేం లేదులే! నువ్వు ఆర్చే దానివా తీర్చేదానివా? అబ్బ ఎంత చలి!

మర: ఓ! తిన్నగావెళ్లి దుప్పటి కప్పుకొని పడుకో! దానికి అదే మందు.

బావ; దుప్పటి కప్పుకున్నా గాని, చలి దుప్పట్లోకే దూరుతోంది!

మర: అయితే నేనొక పని చెప్తాను అలా చేస్తావా?

బావ: చెప్పు మరదలూ, చెప్పు.

మర: చలి పోవడానికి నుమతీశతకంలో ఒక పద్యం వుందిలే- ఆ పద్యం ప్రయోగిస్తే చలి చచ్చి పూరుకుంటుంది.

బావ: అయితే ఆపద్యం ఏదో చెప్పు; కంఠతా పెట్టేస్తాను.

మర: కంఠస్థ పెట్టనక్కరలేదు బావా! ఇదుగో విను.

"చలి—చలి, చీమల చేతజిక్కి చావదె నుమతీ!

చలి, చీమల చేతుల్లోచిక్కి చచ్చిపోతుందని దాని అర్థం.

బావ: అంతే నన్నేమి చేయమంటావు?

మర: నువ్వేమీ చేయనక్కరలేదు నేనే నీ చలిని వదలగొడ్తాను. నువ్వు దుప్పటీ కప్పేసుకుని, ముసుగు వేసుకొని పడుకో. చలి ఆ దుప్పటిలోకి దూరగానే, నేను అంచులో కి చీమల్ని వదిలేస్తాను. అక్కడితో ఆ చలి చస్తుంది.

భావ: భేష్! మంచి ఆలోచనే..... వవవవవ, వవవవవ (ఒణుకు)

మర: అదుగో నువ్వు ఒణుకుతున్నావు. చలి వచ్చేస్తుంది. మంచంమీద దుప్పటి కప్పుకొని పడుకో. నేనిప్పుడే చలి మందు చీమల్ని తెస్తాను.

÷ × ÷

బావ: వవవవవ.....(తనలో) మా మరదల్ని ఊరికేఅంటూ వుంటాగాని, పాపం, దానిది ఉత్త జాలిగుండె. అదీగాక, చాలా తెలివైనది. నుమతీ శతకంలోని పద్యం చదివి అందులో చలికి మందు కనిపెట్టింది. వవవవవ (బిగ్గరగా) ఓకీ చలిగా! రారా! చూముకో! ఇహ నీ పప్పులు నాదగ్గర ఉడకవు.....వవవవవ.....

మర: ఏం బావా! పడుకున్నావా?

బావ: వవవవవ చలీ! చలీ!

మర: బావా! చలిమందు తెచ్చాను. దుప్పటీ పూర్తిగా తలమీద నుంచి కప్పుకో.

బావ: ఆఁ..... కప్పుకున్నాను.

మర: చలి ఇప్పుడే పోతుంది లే. ఇదుగో—నీ దుప్పటీలోనికి వదుల్తున్నాను యీ చీమల్ని ఈ చలి—చీములచేత జిక్కి చావదె నుమతీ

బావ: (చీములు కరిచిన బాధతో) బాబోయ్! బాబోయ్! చీములు కరిచేస్తున్నాయి! మంట!

మర: (పక పక నవ్వుతూ వుంటుంది)

బావ: బాబోయ్! మంట! మంట!

మర: ఆ! మంట పుట్టిందా? ఆ మంట లోనే చలి కాచుకో బావా!

బావ: ఛీ! పో!

× ÷ ÷

మా బోండాం యీ ప్రహసనం విని పక పకా నవ్వాడు. సరే మావాడి తెలివి తేటలు పరీక్షిద్దామని: "ఒకేబోండాం! నుమతీ శతకంలో అప్పు ఇచ్చువాడు ఎవరు రా?" అని ప్రశ్నించాను! వెంటనే వాడు "వైద్యుడు" అని జవాబిచ్చాడు!

*అన్నయ్య

వెనుకబడిన తరగతుల సమస్యలు కులతత్వపు సమస్యలు కావు

శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగము

మహబూబునగరము, డిసెం 23

భారత రాజ్యాంగచట్టములో వెనుకబడిన తరగతులవారిని రక్షించుటకై నిర్మింపబడిన సూత్రములను అమలు పరచటములో కేంద్రప్రభుత్వమువారు కులతత్వపుసాకుతో నిర్లక్ష్యంచేయుట తగదని వెనకబడినతరగతుల వారికార్యకర్తల సమావేశమును ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల వారి సంఘాధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఈ సమావేశము డిసెంబర్ 2 తేదీ సాయంకాలము అయిదు గంటలకు స్థానిక భారతటాకీసులో డి. సి. సి సభ్యులగు హసన్ మహమ్మద్ పైల్వాగారి అధ్యక్షతలో జరిగినది. శ్రీ గౌతు లచ్చన్నగారుఇంకా ఈవిధంగా అన్నారు; ఏ రాజకీయపార్టీలలో ఉన్నను వెనుకబడిన తరగతులవారు అంతా తమ సమస్యలను పరిష్కరించుకొనుటకై ఒక సంఘముగా ఏర్పడితమ అభివృద్ధికై కృషి సలుపుట ఈ నాడు ఎంతైన అవసరమనిఅన్నారు. తరతరాలుగా అన్నివిధాల వెనుకబడియున్న మనము ఈనాడు సమాజంలో సరియైన అస్థిత్వాన్ని పొందుటకై కృషిసలుపవలసియున్నది. మన సమస్యలపట్ల ప్రభుత్వము కులతత్వపు సాకుతో నిర్లక్ష్యము చేయుచున్నది మనసమస్యలు కులతత్వపు సమస్యలు కావు. ఇతర జాతులపైమనకుకక్ష కాని ఈర్ష్యాభావము కానిలేదు అనిలచ్చన్నగారు అన్నారు. సమభవిష్యత్తు గూర్చి వివరిస్తూ మహాబూబునగరం జిల్లాలో ప్రప్రథమంగా ఏర్పడుచున్న వెనుకబడిన తరగతులవారి సంఘాన్ని అన్నితరగతులవారు సహకరించి దాని అభివృద్ధికై పాటుబడవలయునని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వము తర్వాత సంఘస్వరూపము దానిపరిణామముగూర్చి శ్రీలచ్చన్నగారు విపులంగా ఉపన్యసించారు శ్రీ సత్తూరిరంగయ్య ముత్యాలచంద్రయ్యగారి ఉపన్యాసానంతరము అధ్యక్షపీఠమునుండి శ్రీ హసన్ మహమ్మద్ పహిల్వాన్ గారి ప్రసంగము గావింపబడి సంఘ కార్యకలాపాలకయి జిల్లాస్థాయిలో అడహాక్ కమిటీ ఏర్పడినది.

ఆచార్య కురుగంటి సీతారామయ్యగారి 71వ జన్మదినోత్సవము

గద్వాల, డిసెం 28

శ్రీయుత నరసింహాచారి బి. ఏ. తహశీలుదారు గద్వాలగారి అధ్యక్షతన బేసిక్ టీచర్సు ట్రైనింగ్ పాఠశాల భవనముల ఈ మధ్య శ్రీ శ్రీ ఆచార్య కురుగంటి సీతారామయ్య పంతులుగారి 71 వ జన్మదినోత్సవము గావింపబడెను. విద్యార్థులు,ఉపాధ్యాయ బృందము, స్థానిక విద్యావేత్తలు పండితులు అందున పాల్గొనిరి. శ్రీయుత కె. వాజేంద్రుడు ఎం. ఏ. యల్. యల్. బి స్థానిక న్యాయవాదియు కురుగంటి ప్రచురణ ఉపసంఘ కార్యదర్శిగారు కురుగంటి సీతారామయ్యగారి జీవితమును క్లుప్తముగా దెలియ జేయుచు శ్రీవారు ముక్కోటి అంధ్రలోకానికి అవసరమగు అమూల్య కావ్యరూపేణా గడించిన నిధికి ప్రతి ఆంధ్రుడు సమానభాగస్వామియగుయయ, తద్రవ్యమును అందరికిని అందుబాటులో నుండుటకు శ్రీవారి ఆముద్రణీయ గ్రంథావళిని ప్రచరించుబాధ్యత మనందరి పై ధృక్త ధర్మమనియు, గద్వాలలో నేర్పాటు జేయబడిన కురుగంటి ప్రచురణ ఉపసంఘమునకు అన్ని విధముల సహకరించి ప్రచురణలను త్వరలో ప్రతి సాహితీ ప్రియులకు అందజేయ వలయుననియు వారి సహాయముతో యితర పుస్తకములు కూడ ముద్రించుటకు వలయు సేవజేయ వలయునని వక్కాణించిరి గద్వాల ఉన్నత పాఠశాల తెలుగు పండితులగు శ్రీయుత లక్ష్మణాచార్యులుగారు శ్రీ కురుగంటి సీతారామయ్యగారి రచనలలో నిహిత కృతమైన వాఙ్మయ విశిష్టతను సాహిత్య పోకడలను దేశపాత్ర పోషకత్వమును గూర్చి సభికుల నుద్గ్రాతలుగాంచిరి. శ్రీయుత పండితులు అనంత రాఘవాచార్యులు గారు శ్రీ కురుగంటి వారి స్మరణలన్నియు ముద్రింపటకై కమిటీ తీసుకొనవచ్చు నిర్ణయముపై తమ సంతోషమును వెలిబుచ్చుచు ఈనాడు రెండవ ప్రచురణయగు "పద్దర్శనములు" అను గ్రంథమును ప్రచురించుట చాలముదావహముగా నున్నదని తెలిపిరి. శ్రీ అనంత రాఘవాచార్యులుగారు పద్దర్శనములవిశిష్టతను వ్యాఖ్యానించుచు వాఙ్మయానందమును బడయుటకు శాస్త్రపరిశోధన పఠనము ఎంతైనా అవసరమని ఉద్ఘాటించిరి శ్రీయుతకురుగంటికృష్ణమూర్తి బి కాం యల్. యల్. బి. గద్వాల నాయకు తహశీలుదారుగారున్నూ కురుగంటి ప్రచురణ కమిటీ కార్యదర్శిగారు ఈ నాడు రెండవ ప్రచురణ అయిన "పద్దర్శనములు" కూడా ప్రచురింపబడినను, పోష్టల్ ద్వారా పంపుటలో ఆ పొత్తము యింకను అందలేదనియు భాషామతల్లి సేవ జేయనలవర్చుకోవడము మానవాభ్యుదయ జీవితమునకు ముఖ్యావసరమనియు అందులకై స్థానిక విజ్ఞానులు భాషాభిమాను లందరును "సాహితీసమితు"లను ఏర్పాటు చేసుక తద్వారా భాషాభివృద్ధికేగాక తోడిసోదరులలో భాషాభిరుచిని కలిగింప జేయుటకు శక్తి వంచన లేకుండా కృషి చేయుట ఎంతో అవసరమని వక్కాణించిరి. సభాధ్యక్షులు తమ ప్రసంగమున శ్రీకురుగంటి సీతారామయ్యగారి ఆదర్శక జీవితమును అలవర్చుకోవటము భగవంతు డొసంగిన జీవితావకాశమును తోటిమానవుల అభ్యుదయమునకు పాటుపడడము మన జీవిత లక్ష్య సాధకములని నుడివిరి. బేసిక్ ట్రేనింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభివందనము లందజేయుచుతమవిద్యాలయమునుకమ్యూనిటి సెంటర్ గా భావించి దాని అభివృద్ధికి కృషిచేసి తద్వారా తోటిమానవుల మానసిక సామాజిక జీవితవికాసమును యినుమడింపచేయుటకు విద్యార్థులువిద్యావేత్తలు తప్పనిసరిపాటుపడవలసిన ఆవశ్యకతను వక్కాణించిరి. భాషామతల్లి సేవకై "సాహిత్య సమితి"ని నేర్పాటు చేయుటకుగాను శ్రీ లక్ష్మణాచార్యులగారిని కన్వీనరుగా సభవారు ఏర్పాటు చేసిరి.

మహాధ్వజం వంచిన

'నిన్న' భూమి, 'రేపు' నిచ్చెన 'నేడు' మనంకాలుంచినమెట్టు

"నిన్న నీనుంచి జారిపోయి గతంలో చేరిపోయింది. "రేపు" భవిష్యత్తు నుంచి వూడి ఇంకా నీ దరికి చేరలేదు. ప్రస్తుతం నీకున్నది వర్తమానమే- దాన్నే అనుభవించు - ఆనందించు" అచ్చు యివేఅక్షరాలు కాకపోయినా వాటిల్లోని భావంమటుకు అదే- యెక్కడ చదివానో జ్ఞాపకంలేదు. కాని అర్థంమటుకు మనసులో బాగా పట్టిపోయింది. ఆ మాటలు యెంత నిజం. అనిపిస్తుంది ఒక్కోసారి. కాని రేపు అనేదానిమీద ఆశ-నిన్న అనే దానినుంచి అనుభూతి మనకు లేకపోతే నేడు అనే వర్తమానంగూడా నిస్సారంగానే కాన్పించవచ్చు. నామటుకు నేను అంతే అనుకుంటాను. రేపుమీద నాకులోలేదంత విశ్వాసంవుంది. యేవో కొన్ని శక్తులవల్ల యీ రోజు నేను చేయలేకపోయిన పనిని పరిస్థితులుఅనుకూలించి రేపుగాని మరోరోజుగాని తప్పకుండా చెయ్యగలను అనే ఆశ మనకెప్పుడూ వుండితీరాలి. ఆఆశ లేకపోతే బ్రతుకు మహానీరసంగా తోస్తుంది ఇదేదో సిద్ధాంతంలాగా కన్పిస్తూందిక

రు. 6/- రిస్ట్ వాచ్

15 జువల్సు రిస్టు వాచ్ డైస్ సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు 1-25 అదనం.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency, (G. P.) P. O. A. T. Mill DELHI.

2 వ వారము

బి. వి. యస్. యస్. వారి

భక్తవిక్రమార్క

తా: ఎస్. టి. రామారావు, అంజలి, రేలంగి.

జగత్ టాకీస్

హైదరాబాదు.

ఆటలు: 2-30, 6-0, 9-30.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువర్ణసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్ఛను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నవ్వకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైదరాబాదు.

6 వ వారము

మంజీరా ఫిలిమ్స్:

చివరకు మిగిలేది

తెలుగు

సాగర్

హైదరాబాదు

ఆటలు: 2-30, 6-00 9-30.

—విజయ విడుదల

(Trupix)

నేడే చూడండి.

దేవదాస్

తా॥ నాగేశ్వరావు, సావిత్రి.

సుభాష్- ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-0, 9 30.

ఉదయశ్రీ విడుదల.

(Nima)

తెండరు నోటీసు

షక్కర్‌నగర్‌లోని మా ఫ్యాక్టరీనుండి "ఉన్నవి ఉన్నట్లు" పద్ధతిమీద

1. 10 మెట్రిక్ టన్నుల జి ఐ బైండింగ్ వైర్ 16 ఎస్.డబ్ల్యు.జి (2) వెయ్యి కట్టలు. (3) 97 బండిల్స్ నెట్టింగ్ వైర్ జి ఐ. 9 మెష్ 22" వెడల్పు, (4, 34 బండిల్స్ జి. ఐ. నెట్టింగ్ వైర్ 1 1/4 (హెక్స్) కొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వస్తువులన్నీ కొత్తవి 1, 2 అంశముల నమూనాలను మా కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. టెండరుదార్లు మిగతా వస్తువులనుగూడా మా షక్కర్‌నగర్ కార్యాలయమునందు పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. టెండర్ల వెంట డిపాజిట్ పైకం, నగదు రు. 500/- లేక మామూలు బ్యాంకు పేర "గుడ్ ఫర్ పేమెంట్" అని సర్టిఫై చేసిన చెక్కులను జతపరచి పంపవలెను. టెండర్లు 2-1-1961 సా॥ 6-00 గం॥ వరకు దిగువ వారికి అందజేయవలెను. ఏ కారణముచూపక ఏ టెండరునాగాని అంగీకరించుట నిరాకరించుటకు మేము హక్కు కలిగియున్నాము.

ఫతేమైదాన్ రోడ్ హైదరాబాద్-ఆం ప్ర. } సేల్సు అండ్ పర్చేజ్ ఆఫీసర్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

కోర్కెలు కొనసాగించును!

ఇప్పుడు మీరు విచారించనవసరములేదు. మీ సమస్యలు పరిపక్వమునకు వచ్చి కోరిన ప్రకారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ వేలికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన మనస్సు గల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు. ఎంతటి దూర ప్రదేశమునన్నున్న స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము వశీకరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుకొనుట మున్నగు విషయముల పరిష్కారమునకు తగియున్నది మరియు మీ వ్యవహారములు, పరీక్ష, వ్యాపారము మున్నగు జీవిత సమస్యల విజయవంతముగాచేయు వరప్రసాది. దుష్టగ్రహములు తొలగిపోవును. అదృష్టము మిమ్ముల వరించి జీవితాంతము వరకు సుఖముగా వుంచును. ప్రశాంతత, పురోభివృద్ధికి తోడ్పడు యీ ఉంగరము వెల రు. 1/15- ప్రత్యేకమైనది రు. 3/- మరియు ప్రత్యేకశక్తి గలది రు. 3/15- ఇది విద్యుత్ మెరుపువంటిది. కోర్కెల నెరవేర్చని యెడల డబ్బు వాపసు.

Raj Jyotishi Pt. Devdutt Shastri Tantrik [G. P. H.] JULLUNDUR CITY [Pb]

PHILLIPS ఫిలిప్స్ సైకిల్

స్నిగ్ధంగా శోభించే ఫిలిప్స్ సైకిల్ నేటి ఉత్సాహవంతులైన యువకుల అవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఫిలిప్స్ సైకిళ్లు అచ్చమైన టెంపరు ఉక్కుతో ఎంత చెడతొక్కినా తట్టుకనేటట్లు తయారైనాయి.

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

406.4 మీ (740 కిలోసై)

సోమవారం డిసెంబర్ 26

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15శాస్త్రీయ సంగీత్: 7-30 షేక్ దావూద్: తబ్లా, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8 45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 కె. ఆంజనేయులు: వీణ, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 బడే గులామ్ అలీఖాన్, 2-10 ఉ-వా, 2-20 యుగళ్ గాన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఆంగ్లంలో, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.88మీ(9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 కె. ఆంజనేయులు: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంధ్రదేశపు జానపద గేయాలు, ఉపద్రష్ట కృష్ణమూర్తి, 9-30 హైదరాబాద్ ఎ వలె. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

8 7.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 తిరుప్పావై: ఎమ్. బాల మురళీకృష్ణ, సప్తపది: ఎస్. గోపాలరత్నం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00అం-వా, 8-15హిం-వా, 8-30ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, వంటిట్లోదొంగ, హాస్యబాటిక, 1.00 లలిత సంగీతం, 1-30 విశ్వవిద్యాలయాలకు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 9-00 అం-వా, 9-15 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9-30 సంగీతోత్సవం, (మద్రాస్ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రసాయనిక పరిశ్రమల అభివృద్ధి

అభివృద్ధిమండలి సమావేశంలో శ్రీమనుభాయ్‌షా ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెంబరు 24

కర్బనిక రసాయన పరిశ్రమలకు సంబంధించిన పునర్నిర్మిత అభివృద్ధిమండలి ప్రథమ సమావేశాన్ని ఇక్కడ ప్రారంభిస్తూ, పరిశ్రమల మంత్రి శ్రీమనుభాయ్‌షా, ఈపరిశ్రమలు దేశపారిశ్రామిక ప్రగతిలో పరిముఖ పాత్రి వహించవలసి ఉందనీ వివిధ రంగాలలో ఈఉత్పత్తులకు గిరాకీ పెరగడం వల్ల నేమి, విదేశీ ద్రవ్యానికి కటకటగా ఉండడంవల్ల నేమి, దేశవాళీ ముడి సరుకుతో ప్రాథమిక కర్బనికరసాయనాలను తయారుచేసే పరిశ్రమలను పెంపొందించడానికి ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించవలసిన అవసరం ఏర్పడి దన్నారు.

ఆల్కహాల్ పరిశ్రమను గురించి ప్రస్తావిస్తూ ముఖ్యంగా గిరాకీ పెరగకపోవడంవల్ల దాని ఉత్పత్తి కూడా ఎక్కువ అభివృద్ధి కాలేదనీ ఈతాత్కాలికమైన చిక్కులు తొలగించడానికి ఆల్కహాల్ ఎగుమతులకు అవకాశం కల్పించడం జరిగిందని పారిశ్రామిక ఆల్కహాల్ ఎగుమతులవల్ల రు 82లక్షల విదేశీ ద్రవ్యం లభించిందనీ చెప్పారు. 1961 లో కూడా కొంత ఆల్కహాలు ఎగుమతి అవుతుందనీ, కాని 1962 వ సంవత్సరం మధ్యనుంచి స్వదేశంలో వాడకానికిపోగా ఎగుమతికి ఏమి మిగలక పోవచ్చునని అన్నారు

కార్మికుల ప్రభుత్వ భీమా పథకం

హైదరాబాద్, డిసెం 24

భారత ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ సాధక మంత్రిత్వశాఖ, కార్మికుల ప్రభుత్వ భీమా కార్పొరేషను జైరెక్టరు జనరల్ శ్రీ వి. ఎస్. రాజన్, కార్మికుల ప్రభుత్వ భీమా పథకం నిర్వహణను పరిశీలించి, యీ పథకం ఇతోధిక సామర్థ్యంతో అమలు జరగడానికి అవసరమైన చర్యలు గైకొనడానికై డిసెంబరు 21 వ తేదీ నుంచి హైదరాబాదులో పర్యటిస్తున్నారు. ఈ పథకం కింద చికిత్సాలయాలు, ఆసుపత్రుల నిర్మాణానికి, తృతీయ ప్రణాళికలో తలపెట్టిన ప్రకారం 500 లకంటె ఎక్కువ మంది భీమా చేయించేవారు వున్న ప్రదేశాలలో యీ పథకాన్ని అమలు పరచడానికి ఈయన తగు చర్యలు తీసుకుంటారు.

ఈ సందర్భంలో శ్రీ రాజన్ ముఖ్యమంత్రిని, కార్మిక మంత్రిని, ఇంకా ఇతర ఉన్నతాధికార్లను కలుసుకున్నారు. రాష్ట్రంలో ఈ పథకం అమలు జరుగుతున్న తీరును గూర్చి కార్మిక సంఘాల ప్రతినిధులు, హైదరాబాదు యజమానులు ఆయనను కలిసి చర్చలు జరిపారు.

ప్రస్తుతం యీ పథకం హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలోనూ విజయవాడ, గుంటూరు, మంగళగిరి, ఏలూరు, చిట్టివలస, నెల్లిపర్ల, విశాఖపట్నం, వరంగల్, నిర్మూర్- కాగజ్‌నగర్, ఆదోని, కాకినాడ పట్టణాలలోను అమల్లోనున్నది. ఈ ప్రాంతాలలో ఈ పథకం వల్ల సుమారు 65,000 మంది పారిశ్రామిక కార్మికులకూ వారి కుటుంబాలవారికి ప్రయోజనం చేకూరుతున్నది.

చిత్రాల నుంచి తొలగించిన బొమ్మల ప్రదర్శన

సినిమాటోగ్రాఫ్ చిత్రాల ప్రదర్శనకు వర్తించే నియమ నిబంధనల ప్రకారం చిత్రాల నుంచి తొలగించిన ఘట్టాలను సినిమాల మేనేజిమెంటువారు ఫొటోగ్రాఫులు, గోడబొమ్మలు పోస్టర్ల రూపంలో ప్రదర్శించటాన్ని నిషేధించారు అలాంటి నిషేధింపబడిన ఘట్టాలను ఫొటోగ్రాఫులు లేక పోస్టర్లుగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని ఏ సినిమాహాలు వద్దనైనా ప్రదర్శించిన యెడల, తగిన చర్య తీసుకునేందుకై ఆ విషయాన్ని పోలీసు కమీషనరు దృష్టికి కొనిరావలసిందిగా పుర ప్రజలకు విజ్ఞప్తి చేయటమవుతోంది.

వినిమయధరల సూచీ సంఖ్యలు

కార్మిక తరగతులకు వర్తించు వినిమయ ధరల సూచీ సంఖ్యలు 1960 నవంబరు నెలలో అంతక్రితం నెలలో కంటె హైదరాబాద్ నగరం, వరంగల్, నిజామాబాదు, కేంద్రాలలో వరుసగా 1, 2, 5 పాయింట్ల తగ్గుదలతో 203, 227, 232 పాయింట్లను సూచించాయి.

ప్లాస్టిక్ పరిశ్రమ పురోగతిని సమీక్షిస్తూ, దేశవాళీ ఆల్కహాలునుంచి పాలీ ఎథిలీన్‌ను తయారుచేయడము ప్రారంభం అయిందనీ, యీపరిశ్రమలో విదేశీ ద్రవ్యపుఖర్చును తగ్గించడానికి అనేక చర్యలను ఇదివరకే తీసుకోవడం జరిగిందనీ చెప్పారు. 1965-66 నాటికి 85,000 టన్నుల ప్లాస్టిక్ ముడిపదార్థాల ఉత్పత్తి సామర్థ్యాన్ని 74,000 టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. అవసరాన్నిబట్టి యీలక్ష్యాలను అభివృద్ధి మండలి పునః పరిశీలించవచ్చునని సూచించారు. అద్దకపు రంగులు, మధ్యమ ఉత్పత్తులు తయారీ విషయం ప్రస్తావిస్తూ, వస్త్రాలపై అద్దకానికి కావలసిన రంగులు, ఎమల్షన్ తయారీ దేశంలో ప్రారంభం అయిందనీ అద్దకపు రంగుల ఉత్పత్తి విలువ 1956లో రు. 2.63 కోట్లనుండి 1959 లో 10.6 కోట్లకు పెరిగిందనీ శ్రీషా చెప్పారు. ప్రభుత్వ రంగంలో ప్రాతిపదిక రసాయనాలు, మధ్యమ ఉత్పత్తుల తయారీకి ఒక ప్రాజెక్టు నెలకొల్పబడుతోందని అన్నారు.

బెంజీన్, అగ్జిలీన్‌లను అధికంగా ఉత్పత్తి చేయడం అత్యవసరం అన్నారు. మెథనాల్, ఫెనాల్, థాలిక్ అన్‌హైడ్రైడ్‌వంటి కొన్ని ఇతర ముఖ్య రసాయనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచడం అవసరం అన్నారు.

క్రిమి సంహారకౌషధాలు

వ్యవసాయోత్పత్తి ఎరువులపై నేగాక క్రిమి సంహారకౌషధాలపైన కూడా ఆధారపడి ఉందనీ అందువల్ల క్రిమి సంహారకౌషధాలను తగినంతగా ఉత్పత్తిచేయడం అవసరమనీ, మంత్రి వివరించారు. వివిధ రకాలక్రిమి సంహారకౌషధాల ఉత్పత్తిని పెంచడానికి అభివృద్ధిమండలి ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించగలదని ఆశిస్తున్నామన్నారు. వస్త్రపరిశ్రమకు రావలసినరసాయనాలవిషయం ప్రస్తావిస్తూ ఇందుకు సంబంధించిన కొత్తరసాయనాలను విరివిగా ఉత్పత్తి చేయడానికి ఏర్పాట్లు జరగాలని సూచించారు. రసాయన పరిశ్రమకు కావలసిన యంత్రాలు ఇంకా 10 రెట్లు అధికంగా ఉత్పత్తి అయేట్లు చూడాలని శ్రీషా ఉద్ఘాటించారు.

లేఖలు

సిద్దిపేటలో జూదరుల దౌర్జన్యం

ఆర్యా!

సిద్దిపేట మోండా మార్కెటు గంజిలో, తెల్లవారి 6- గంటల నుంచి రాత్రి 11-30 గంటలవరకు- మూడు ఆకుల జూదము బహిరంగముగా జరుగుచుండును. దీనివల్ల పేదప్రజలు ఎందరో నష్టపోవుతున్నారు. ఒక్క రూపాయి ఆకుపైన పెట్టితే అయిదు రూపాయలు వస్తాయని జూదరి, దలాలివాండ్లు, రైతులను మోసపుచ్చుతూవున్నారు. ధాన్యము అమ్ముకొనటానికి, కొనుక్కోపోవటానికి, వచ్చిన రైతులు ప్రతిరోజు యెన్నో రూపాయలు పోగొట్టుకొని పోతూవున్నారు. స్థానిక పోలీసువారు ఈ అక్రమాన్ని చూస్తూ పూరకుంటున్నారు. ఒక అమాయక రైతు ఈ మధ్య రు. 105-8 0 పోగొట్టుకొని, గంజిలో డ్యూటిపైన వున్న పోలీసువారితో, చెప్పుకుంటే, యేమి ప్రయోజనము లేకపోయినది- ఇట్టి అన్యాయాన్ని అరికట్టుమని స్థానిక కాంగ్రెస్ నాయకులతో చెప్పుకుంటే పోలీసువారితో చెప్పమంటారు. పోలీసువారితో చెప్పుకుంటే పై ఆఫీసర్ల ఆర్డర్ లేదు అని అంటారు. యిట్టి జూవ్యాబాజి కోటి పేదఅమాయక రైతులు నష్టపడుతున్నారు. ఇట్లు

బి. జాలయ్య.

(తాలూకా ముదిరాజ సంఘం కార్యదర్శి) సిద్దిపేట.

కుటుంబ నియంత్రణ

ఆర్యా!

19 వ తేదీన కుటుంబ నియంత్రణ దినోత్సవ సందర్భంగా సుల్తాన్ బజారు (హైదరాబాద్) లోని, ఐ ఎం. ఏ. హాలులో జరిగిన బహిరంగ సభలో మేయర్ శ్రీ దుర్గాబాయ్ "ముగ్గురికంటె ఎక్కువ సంతానంకలిగినవారిపై అదనపు పన్ను వేసి శిక్షించేటట్టు శాసనంచెయ్యాలని" ఉద్ఘాటించిరి. చదువుకొన్న వారి నుండి నిరక్షరాస్యులవరకు జనసామాన్యమంతా దీనిపై విస్తుపోయినారు.

భారత నీతి ననుసరించి కుటుంబ నియంత్రణ ప్రచార నినాదమే చెవికి ఎక్కక బాధపడేవారున్నారు. అయినా దేశ ఆర్థిక రాజకీయ పరిస్థితుల ననుసరించి, అమలు పెట్టేవారున్నారు. వారిని జూచి ఆదర్శమను కొన్న మరికొందరు అమలు పరచటములో ఆశ్చర్యము లేదు. కాగా ఈలాంటి దినోత్సవాలు జరిపి ప్రచారం గావించటము, దీనిని గమనించి అంగీకరించినవారు అనుసరించటము ఒక విధంగా సమంజసమే కాని ముగ్గురికంటె ఎక్కువ ఉన్నవారిని పన్ను శిక్షకు గురిజేసే సూచన ఆచరణ సాధ్యమసలేకాదు. ఇది ఎంత తప్పుడు విధానమో ఊహించలేము. గ్రామీణ ప్రాంతాలలో ఈ మాట వింటేనే మండిపోతారు. హోం మంత్రి శ్రీ నర్సింగ్ రావుగారు శ్రీఎస్.వి.అయ్యర్ లాంటివారు పైవిధానాన్ని ఆ సమావేశములోనే సమర్థించలేకపోయారు. ఇప్పటివరకు ప్రభుత్వం విధించే పన్నులకు అర్థమున్నా "స్త్రీ కాన్పు పన్ను మాత్రం" కసాయి పన్నుగా తయారవుతుంది. అది నియంత్రణకు సహాయపడకపోగా పన్ను వసూళ్ళకు మరొక పరకాష్ట సమస్యగా పరిణమిస్తుందని నా అభిప్రాయం. ఇట్లు

సి. తిరుమలరావు

సూర్యాపేట.

మానాజిపేట రైతు సంఘము

మహబూబ్‌నగరం, డిసెం 24

తేది 18-12-60 తాలూకా పనపర్తిలో చేరిన మానాజిపేట గ్రామములో గత నెల 28-11-60 రోజున స్థానిక రైతు సంఘము సభ్యులు సమావేశమై ఈ క్రింది తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులుగా యం. పుల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా యం. అనంతరెడ్డి, కార్యదర్శిగా జూనియర్ వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా యం. వెంకటరెడ్డి. సభ్యులు: జి. పాపిరెడ్డి, వెంకటరెడ్డి, జి. వెంకటరెడ్డి.

క్రిస్‌మస్ సంతోష సమయమున

మా ఖాతాదారులకు, అభిమానులకు శుభాభినందనలు

నూతన డిజైనులలో అనేక రకముల

రెడీమేడ్ డ్రెసెస్

స్త్రీ, పురుషులకు, పిల్లలకు తగిన సైజులలో అతిచౌక ధరకు లభించును.

ఇప్పుడు ధరలో 10 శాతం తగ్గింపుపై లభించుచున్నవి.

డ్రెస్ ల్యాండ్

48, బషీర్‌బాగ్, గాంధీ మెడికల్ కాలేజి ఎదుట, హైదరాబాద్- (ఆం. ప్ర.)

(దక్షిణ దేశములోకెల్ల ప్రసిద్ధిగాంచిన షోరూమ్)

(Bahar)

6 వ సంయుక్త వారము

ప్రతివారు పొగడుచున్న శ్రావ్యమైన సంగీతమును శంకర్ జైకిషన్ నూతన ఫక్కీలో అందించి యున్నారు.

మహోజ్వల సన్నివేశములతో గగుర్పాటు గల్పించు ఘట్టములతో శక్తిసామంత్ తన దర్శకత్వ నైపుణ్యము చూపియున్నారు.

సింగపూర్ పట్టణ వైభవముచూచి ఆనందించండి!

Eagle FILMS SINGAPORE

ఉచిత ప్రయాణపు పోటీకి కూపనులను థియేటర్ల వద్దపొందవచ్చును.

ఈగల్ ఫిలిమ్స్

సింగపూర్

తా: షమ్మీకపూర్, పద్మిని, మెరియామన్నడె, కె. ఎన్. సింగ్.

రాయల్ కృష్ణా హైదరాబాదు — అలంకార్ హైదరాబాదు — సికింద్రాబాదు

నేడు 8 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

—మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

9 వ సంయుక్త వారం

క్రిస్మస్ శుభాకాంక్షలు.

రిపబ్లిక్ ఫిలిమ్స్

కోహినూర్

అశోక్ హైదరాబాదు

జమ్‌ఖుద్ హైదరాబాదు — అజంతా సికింద్రాబాదు

నేడు 3 ఆటలు: 9-15, 6-15, 9-45 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

నైజాంలో భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్‌చే విడుదల.

7 వ సంయుక్త వారము

విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

తా: కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, కృష్ణకుమారి, మీనాకుమారి

రాహత్ — చిత్ర & లక్ష్మి

ముషీరాబాదు. — సికింద్రాబాదు — వరంగల్

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

తదుపరి మార్పు: ప్రభాత్- నిజామాబాద్.

త్వరలో: తీరందాజ్- కరీంనగర్.

—పూర్ణా రిలీజ్.

(Nima)

నేటి రాత్రి — నేటి రాత్రి

శ్రావ్యమైన సంగీతమువిని ఆనందించండి మీరు అభిమానించే ఇంపైన పాటలు గలవు.

ఎస్. పి. పిక్చర్స్:

జాలీనోట్

దేవానంద్, మధుబాల, పెంటెల్, మనోపురి, విపిన్ గుప్త, ఉష్రకాష్.

దిల్‌షాద్ హైదరాబాద్ — దీపక్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు, 4 ఆటలు: 12-00, 3-15, 6-15, 9-30.

నేడు, 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30.

మరియు రమేష్-నిజామాబాద్

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Trupix) —దూపం పిక్చర్స్ విడుదల.

ఇజ్రాయిల్ అణుబాంబును తయారు చేస్తే....

తమ మధ్య యుద్ధం ప్రారంభమైనట్లేనని ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్

కైరో, డిసెం 24

ఇజ్రాయిల్ అణు బాంబును తయారుచేయడం నిజమే అయితే "మామధ్య యుద్ధానికదినాంద" అని ఐక్యఅరబ్ రిపబ్లికు అధ్యక్షుడు నాసర్ అన్నారు.

దురాక్రమణ జరిగే స్థావరాన్ని బాము నాశనం చేయవలసి ఉంటుందన్నారు.

ఇజ్రాయిల్ అణుబాంబును తయారు చేస్తే ఐక్యఅరబ్ రిపబ్లికు కూడ ఒక బాంబును తయారు చేస్తుందని ఆయనన్నారు.

2 రోజుల గొప్ప వేలం

1960 డిశంబర్ 25 ఆదివారం, 26 సోమవారము ఉ॥ 11-0 గం॥

మదీనా బిల్డింగ్స్‌లో గల మదీనా వేలం హాలులో, క్రాకరీ, కట్లరీ, క్యూరియాసిటీ, డ్యూరిలు, కార్పెట్లు, గ్లాస్‌వేర్, ఫర్నిచర్, సోఫాలు, అలమరాలు, పెద్ద మొత్తంలో రంగూన్ టేక్ వుడ్ దూలములు, గ్యాలన్స్, రాట్టలుర్లు, తలుపులు, కిటికీలు, బ్లాక్ షీట్లు మరియు గృహాలంకరణ వస్తువులు ఫ్రెంచి ఆస్ట్రబూల్, చైనా, ఇంగ్లీషు క్రాకరీ, కంచు విగ్రహములు మార్బుల్ విగ్రహములు, చిత్తరువులు వేలమునకు గలవు.

మహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్
మదీనా ఆక్షన్‌హాల్.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి

మాబాబు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, ఎం. ఎన్. రాజం, నాగయ్య, కన్నాంబ, ఎం. సరోజ, కుటుంబరావు, లైలా లతీఫ్, హనీయిరాని (వండర్ చైల్డ్).

దర్శకత్వం టి. ప్రకాశరావు. సంగీతం టి. చలపతిరావు.

ప్రభాత్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. రామా వరంగల్.

ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥

మీ సీట్లను ముందుగా బుక్ చేసుకోండి!

—శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

30-12-1960 శుక్రవారము నుండి ప్రారంభం

"ఇంటి గుట్టు" చిత్రనిర్మాతలచే సమర్పించబడుచున్న మరొకత్రం.

ఇంపైన సంగీతముతో కడుపుబ్బ నవ్వించు కమ్మని కథావస్తువు.

సేవాకలర్‌లో అనేక సన్నివేశములు గలవు.

సంగీతా వారి

మామకుతగ్గ అల్లుడు

తా॥ సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ, పుష్పవల్లి, రమణాచారి, సి. ఎస్. ఆర్, బాలకృష్ణ, సరోజ.

సంగీతం: ఎమ్. ఎస్. ప్రకాష్. దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

సాగర్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్

మరియు లక్ష్మి-వరంగల్.

మనోహర్‌లో నూతనరేట్లు: రు. 3/-, 2-50, 2-00, 1-50, 1-00, 0-50 న. పై.

(Trupix) —విజయ విడుదల.

30-12-1960 శుక్రవారము నుండి విడుదల!

నిజాయితీకొరకు జీవితమునే త్యాగముచేసిన యువకుని గాథ!

రూప్‌కళా పిక్చర్స్:

శ్రీమాన్ సత్యవాది

తా: రాజ్‌కపూర్, షకిల, మహమూద్, నజీర్ హుసేన్, రాధాకిషన్.

దర్శకత్వం ఎస్. ఎమ్. అబ్బాస్. సంగీతం దత్తారామ్. నిర్మాత: మహిపత్ రాంషా.

జమ్‌ఖుద్ మహల్ హైద్రాబాద్. చిత్ర సికింద్రాబాద్. దీపక్ మహల్ హైద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

— మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

Edited Printed and Pubished by N. Narotham Reddy MA. or the Golkonda Publication Limited At the Golkonda Printing Prees Hyderabad (A. P.)

రాకపోకలు

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి 23వ తేదీ సాయంత్రము 5 గంటలకు కారులో బయలుదేరి హైద్రాబాదుజిల్లాలోని ధర్మసాగర్‌కు వెళ్ళారు. వారు అక్కడ విశ్రాంతి తీసుకొని డిసెంబర్ 27వ తేదీసాయంత్రము హైద్రాబాదుకు వస్తారు.

రాష్ట్ర శాసన సభాధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, డిసెంబరు 30వతేది ఉదయం 10-05 గం॥కు విమానంలో బయలుదేరి మద్రాసు వెళ్ళి అచ్చటినుంచి వివిధ రాష్ట్రాల శాసనసభాధ్యక్షులు, శాసన పరిషత్తు అధ్యక్షుల సమావేశానికి హాజరయ్యే నిమిత్తం బెంగుళూరు వెడతారు. తరువాత మైసూరుకుకూడా వెళ్ళి జనవరి 6వతేదీ సాయంత్రం 4-35 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

విద్య, రవాణా శాఖల మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు డిసెంబరు 24వతేదీ ఉ॥ 10-5 గంటలకు బయలుదేరి మద్రాసు వెళ్ళి అక్కడినుంచి తిరుమలై వెళ్లి ఆ మర్నాడు ఉ॥ 11 గంటలకు తిరిగి మద్రాసువస్తారు. అక్కడ జనవరి 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు విమానంలో బయలుదేరి బొంబాయి వెళ్ళి అక్కడినుండి భావనగర్ వెడతారు. జనవరి 9వ తేదీ ఉ॥ 9-55 గంటలకు హైద్రాబాదుకు చేరుకుంటారు.

ఆయుర్వేద వైద్యులకు ఇంజక్షన్ అధికారం

ఇవ్వాలని ఆయుర్వేద డాక్టర్ల సమావేశం విజ్ఞప్తి

సికింద్రాబాదు, డిసెం 24

ఆయుర్వేద డాక్టర్లు నిన్న సికింద్రాబాదులో సమావేశమై రోగులకు చికిత్స చేయడంలో ఆయుర్వేద వైద్యులు ఇంజక్షను ఉపయోగించడానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఆయుర్వేద ఇంజక్షన్ శిక్షణ కేంద్ర వ్యవస్థాపకుడు డా॥ డి. హనుమంతరావు యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఇంజక్షన్లు యివ్వడంలో విధించబడిన పరిమితులఫలితంగా గ్రామీణ ప్రాంతాలలోని ఆయుర్వేద వైద్యులకు నష్టం కలిగిందని అన్నారు. గ్రామాలలో చాల అరుదుగా లభ్యమయ్యే అల్లోపతి డాక్టర్లపై కంటే ఆయుర్వేద వైద్యులపై ప్రజలు ఎక్కువగా ఆధారపడతారు. ఇంజక్షన్‌లో ఆయుర్వేద మందును వాడటం ప్రాచీన అలవాటు. ఇంజక్షన్లు వాడే ఆయుర్వేద వైద్యులకు ఆ అధికారమివ్వాలనీ, అవసరమైతే వారికి స్వల్పకాలిక శిక్షణకోర్సును ఏర్పాటు చేయాలనీ అన్నారు.

పరీక్షా ఫలితాలు

[మొదటిపేజి తరువాయి]

తృతీయశ్రేణి (కంపార్టుమెంటల్)

11 15 19 20 21 22 52
60 61 65 67 69 70 72 121
126 136 138 144 156 157
158 163 164 186 199 220
222 226 230 231 232 233
234 236 237 238 241 242
243 276 286 291 301 303
305 313 316 317 318 320
322 379 400 401 405 407
410 421 422 423 424 425
428 429 432 447 448 454
458 459 460 468 487 492
494 495 497 518 519 521
579 583 591 592 593 594
618 621 622 625 626 627
628 727 746 750 758 769
774 777 792 794 814 821
822 855 863 875 876 892
893 944 949 951 952 953
954 957 958 960 961 967
968 971 974 975 999.
1002 1004 1055 1060
061 1062 1063 1065
1066 1068 1069 1074 1075
1076 1077 1080 1081
1083 1084 1087 1088
1092 1093 1094 1095
1117 1118 1136 1140
1142 1144 1156 1157
1158 1160 1162 1173
1174 1181 1184 1194
1195 1196 1197 1199
1200 1201 1203 1206
1208 1209 1230 1245
1246 1248 1249 1254
1257 1261 1262 1384
1385 1386 1449 1450
1453 1454 1521 1523
1530 1543 1545 1547
1549 1550 1572 1573
1578 1579 1590 1597
1680 1683 1689 1690
1692 1693 1701 1703
1704 1725 1728 1730
1740 1750 1751.

ఈ క్రింది నంబర్లుగల వారి ఫలితాలు నిలిపివేయబడినవి: 106 326 నుంచి 348 350 నుంచి 366 629 872 976 నుంచి 986 1159 1353 నుంచి 1358 మరియు 1502 నుంచి 1507.
49 198 598 599 1161
1286 1568 1570 1661
1691 1735 1738 1739
మరియు 1742.
525 1558.

బార్ కౌన్సిల్ ఫలితాలు

హైద్రాబాద్, డిసెం 24

హైద్రాబాద్‌లో నవంబరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ పరీక్షలలో యీ దిగువవారు నెగ్గినవారు:

రెండు పార్టుల్లో నెగ్గినవారు:
1 3 నుండి 6 8 నుండి 19 21 నుండి 23 25 26 28 29 31 నుండి 37 39 40 42 43 45 నుండి 54 57 నుండి 61 63 నుండి 84 86 నుండి 102 104 105 107 నుండి 116 118 నుండి 125 127 నుండి 130 133 నుండి 138 140 నుండి 142 144 146 నుండి 177 179 నుండి 184 189 191 192 194 నుండి 197 199 నుండి 209 211 నుండి 222 224 నుండి 226 228 నుండి 233 235 నుండి 247 251 252 254 నుండి 260 264 నుండి 267 269 270 272 273 275 నుండి 294 329 332 నుండి 334 మరియు 336

పార్టు 1 (సివిల్) లో నెగ్గినవారు:
7 24 27 30 44 62 85 106 139 178 185 నుండి 188 190 223 227 249 250 262 263 295 నుండి 305 330 331 మరియు 335.

పార్టు 2(క్రిమినల్)లో నెగ్గినవారు:
131 274 306 నుండి 308 310 నుండి 321 323 నుండి 328.

1 వ రాంకు పొందిన శ్రీ ఎస్. చిదంబరశాస్త్రి (35) కి శ్రీ జి. సత్యనారాయణ దంపతుల బహుమతి ఇవ్వబడింది.

2 వ రాంకు శ్రీ ఎం. రామకృష్ణ (167) కు, 3 వ రాంకు శ్రీ కె. వెంకట సత్యనారాయణ మూర్తి (277) కి వచ్చాయి.

సహకార గ్రంథాలకు బహుమతులు

హైద్రాబాద్, డిసెం 24

ఫీల్డ్ వర్కర్లకు, సహకారసంఘాల అధికారులకు, సహకార మార్గ అభిరుచిగల తదితరులకు ఉపయోగపడునట్టి సహకార ఉద్యమ ముఖ్య దృక్పథములను వివరించు గ్రంథములను, వాఙ్మయమును రచించుటకై ప్రోత్సాహ మిచ్చుటకు యీ క్రింది పేర్లపై రచింపబడు పుస్తకముల కాపీరైటును కొని రచయితలకు బహుమతులివ్వ భారత ప్రభుత్వం నిశ్చయించింది.

1. సహకార సేద్యము; 2. సహకార విక్రయ సంఘ నిర్వహణ, పని; 3. గ్రామ సహకార సంఘములందలి పద్ధతులు, లెక్కలనిర్వహణ; 4. వినిమయదార్ల సహకార సంఘములు; 5. గ్రామసేవకుల సహకారార్థం మార్గదర్శి; 6. విజయవంతమైన సహకార సంస్థల కథలు; 7. సహకార ఋణములవలని లాభములను చూపెట్టు నాటకము.

ఈ పథకములో పాల్గొనగోరు రచయితలు బహుమతి నిబంధనలను గది నెం. 465-ఎ కృష్ణాభవన్, న్యూఢిల్లీ నుండి తెప్పించుకొన వచ్చును.

పథకములో పాల్గొనువారు 1961 మార్చి 31 వరకు ఎంట్రీలను పంపవలెను.

పై వివరించిన పుస్తకాలను గూర్చిన సంక్షిప్త వివరము రచయితల కోరికపై అందజేయబడును.

ఎన్నుకోబడిన ప్రచురణకు రు. 1000 కి మించని బహుమతి యివ్వబడునని, స్వంత రచనలు మాత్రమే పంపవలయుననియు ప్రకటించినది.

ఓరియంటేల్‌పై దాడి చేయుటకు మైనింగ్ సైనికులు

మొబుటుకుసహాయార్థంసంసిద్ధత

బ్రాజావిల్లే, డిసెం 24

పూర్వపు బెల్జియన్ కాంగోనందలి దక్షిణ కసాయి ప్రాంతానికి చెందిన మైనింగ్ రాష్ట్రంనుండి సైనికులను స్టాన్లీవిల్లి ఓరియంటేల్ ప్రాంతముపై దాడి చేయనున్న కర్నల్ జోసెఫ్ మొబుటు సహాయార్థం పంపుటకు సిద్ధంగానున్నట్లు మైనింగ్ రాష్ట్రాధ్యక్షులు ఆల్బర్ట్ కాలోంజీ నిన్న తెలియజేశారు.

ఈ విషయమై తాను మొబుటుకు జాబువ్రాసినానని, యింకా యెట్టి ప్రత్యుత్తరము రాలేదని వారన్నారు. తన సైనికులు స్టాన్లీవిల్లి విజయాన్ని సాధించగలరని, ప్రస్తుత పరిస్థితులు అంతమైన తర్వాత కాంగోలో సంయుక్త ప్రభుత్వాన్ని యేర్పాటు చేయు యే ప్రభుత్వమున సైనాసరే సైనికులు అప్పగించబడగలరని శ్రీ కాలోంజీ చెప్పారు.

స్టాన్లీవిల్లిలో స్వాతంత్ర్య పాలనను నెలకొల్పుటకు అచటనున్న స్వాతంత్ర్య పాలనను అంతమొందించవలెనట యెంతవరకు సమంజసమోనని ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నించగా రక్షణ కసాయి కాంక్షించు స్వాతంత్ర్యం కాంగో భాగను కోరియని, కాని స్టాన్లీవిల్లి స్వాతంత్ర్యపాలన కమ్యూనిస్టు దురాక్రమణకు ఆధారము కాగలదని కాలోంజీ అన్నారు.

ఇథియోపియా తిరుగుబాటు దారుల పునః విజృంభణ

సోమాలిలాండ్, డిసెం 24

గత వారపు సైనిక తిరుగుబాటు అవజయానంతరం అడ్డిస్ అబాబా ఉత్తరాన పర్వతాలందు రక్షణ కల్పించుకొన్న ఇథియోపియా తిరుగుబాటు దారుల బలమైన ముఠా యొకటి మొన్న రాత్రి తిరిగి రాజధానిపై దాడిచేసి యింపీరియల్ రాజభవనము ద్వారాలవరకు చొచ్చుకు వచ్చారని నిన్న జిబౌటికి చేరిన సమాచారాలను బట్టి తెలియుచున్నది. రాత్రి చాలాసేపు కాల్పుల శబ్దంగూడ వినిపించిందట నగరపొలిమేరలలో రాత్రిపడు సమయమున టాంకులు తిరుగుచుండుట యీతిరుగుబాటునకు మొట్ట మొదటి సూచనయని గూడ తెలిసినది.

అంతర్జాతీయ మహిళా సమావేశ ప్రతినిధులు స్థానిక కాలమానం ప్రకారం 18 గంటల తర్వాత తమ హోటళ్ళను వదలి వెళ్ళగూడదని యిచట ఆదేశింపబడియుండిరి. చీకటి అలుముకున్నంతనే అమెరికా, బ్రిటన్ రాయబారి కార్యాలయాల సమీపమున కాల్పులు మొదలైనవి తిరుగుబాటుదారులు పురోగమించుకొలది యుద్ధం తీవ్రరూపందాల్చినది. మార్టార్లు 75 ఎమ్ ఎమ్ గన్నులు వారికి సహాయపడినవి. ఆ తర్వాత కొద్ది సమయంలోనే ఇథియోపియా మొదటి సైనిక జట్టు ఉధృతంగా కాల్పులు జరిపినది. మహిళా సమావేశ ప్రతినిధులు చాలామంది బసచేసిన గియాన్ హోటల్ భోజనాలయంలోకి తుపాకి గుండ్లురాగా వారంతా వంటగదికి వెళ్ళు మెట్లపై రక్షణపొందారు. అందుకొందరికి గాయాలు కూడ తగిలినవట.

హోటల్ పరిసరాల్లో 20 నర్వర గంటల తర్వాత కాల్పులు ఆగిపోయి నప్పటికి నగరంలో మాత్రం చాలా రాత్రి వరకు కాల్పులు సాగినవని తెలియుచున్నది.

జూదరులు, వారకాంతల అరెస్టు

సుల్తాన్ బజార్ పోలీసులు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ప్రతాప్‌సింగ్ నాయకత్వంలో కవాడిగూడ, అప్జల్‌గంజి, గౌలిగూడలలో దాడులు జరిపి 8 మంది జూదరులు, 7 గురు వ్యభిచారిణులు, ఐదుగురు దొంగసారా వ్యాపారుల్ని అరెస్టుచేశారు.



= వాణిజ్య వాసవారాలు. =

మెసర్స్ కల్యాణ్‌సూర్యనారాయణ

ఏజంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం 1412
హైద్రాబాద్, డిసెంబర్ 24

(క్వింటల్ ధరలు)

నానకరాలు	45-00	52-00
గర్కలు	40-00	42-00
పాలకుర్లు	47-00	50-00
24 నంబర్లు	63-50	66-00
బంగారుతీగెలు	60-50	65-20
గుజ్జులు	49-00	52-00
గొట్టెలియ్యం	39-50	42-00
కుసుమలియ్యం	57-50	58-50
దొడ్డిలియ్యం	45-00	47-50
వెంబర్లు	49-00	53-00
సాంబర్లు	6 -50	64-50
కొత్తసాంబర్లు	52-00	54-00
మూకలు	80-00	41-00
వరంగల్ సాం. పా॥	72-00	78-00
బన్నిగోధుమలు	52-00	60-00
కుస్మలు	58-05	59-84
కందులు పెద్దవి	48-00	47-00
కందులు చిన్నవి	47-00	44-00
మినుములు	42-00	50-50
సెనగలు	42-00	48-00
తెల్లం కొ॥	35-00	45-00
పెసళ్ళు కొ.	42-00	49-00
తెల్లజొన్నలు	40-00	47-00
పచ్చజొన్నలు	81-00	85-00
మిరపకాయలు	120-00	175-00
పసుపు	108-00	109-00
ఉల్లిగడ్డ కొ॥	20-00	29-00
చింతపండు కొ॥	45-00	58-00
నల్లవులువలు	85-00	85-00
తెల్లనువ్వులు	125-00	142-00
నర్దలు	87-00	89-00
పెద్ద కందిపప్పు	61-62	66-93
చిన్న కందిపప్పు	53-57	58-05
సెనగపప్పు	55-00	58-26
పెసరపప్పు	61-73	63-52
మినుపపప్పు	63-52	63-41
ఆముదాలు	59-64	61-62
లంకపిండి	41-08	42-87
ఇలాతిదాన చి॥ 1 కి	78-00	80-50
యెర్రనువ్వులు	121-00	125-00
యెర్ర జొన్నర్లు	49-00	51-00
అల్లం	50-00	55-00
యెల్లిగడ్డ	35-00	50-00
పల్కునూనె	200-00	
ధనియాలు	70-00	85-00
పల్లికాయలు	63-00	68-00
శర్బతిగోధుమలు	68-00	71-00
లంకపప్పులు	39-00	40-00
యెర్రగోధుమలు	42-00	46-00
పత్తిగింజలు	34-88	35-72
శర్బతీలు	68-00	60-00
లంకపప్పు	37-50	38-40

ఈ క్రారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినసరుకులు వంపచ్చును; తెప్పించుకో వచ్చును.

సికింద్రాబాదు బట్టలవర్తకుల సంఘం

సికింద్రాబాదు బట్టల వ్యాపారుల సంఘాధ్యక్షుడుగా శ్రీ రామ వెంకటేశం, సహకోశాధికారి, ఉపాధ్యక్షులుగా శ్రీ యూసుఫ్ మహమ్మద్, సలీకా నాగేంద్రరావు, జమ్నాదాస్ కర్మన్‌దాస్, కార్యదర్శిగా గుజ్జాల్ కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ఎల్. నరసింహారావు, కోశాధికారిగా శ్రీ వెంగటేశ్వరయ్య ఎన్నుకోబడిరి.

సెంట్రల్ రైల్వే ప్రకటన

ఇండియన్ రైల్వేల చట్టము 55 మరియు 56 సెక్షన్లను సవరించి, హైద్రాబాదు గూడ్స్ షెడ్‌లో వున్నట్టి పనికిరాని ఆహార ధాన్యములు చెడిపోయి, తీసుకొని వెళ్ళనట్టివి 8-1-1961 ఆదివారము ఉ॥ 10-0గం॥ బహిరంగవేలములో అమ్మబడును. వేలమునకుగల వస్తువుల రకము, పరిమాణము సరైనవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు మరియు వేలమునకు సిద్ధపరచబడిన వస్తువులను నిలిపివేయుటకు పూర్తి హక్కుగలిగి యున్నారు. వేలం అమ్మకమునకు గల వస్తువులను హైద్రాబాద్ గూడ్స్ షెడ్ వద్దవేలమునకు రెండు రోజులు ముందుగా పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

వేలమునకు వుంచబడినట్టి, చెడిపోయిన ఆహార ధాన్యములు మరియు పప్పుధాన్యములు పశువులు మరియు కోళ్ళ ఆహారమునకు మాత్రమే పనికి వచ్చును. మరియు అవి అదే వుపయోగమునకై అమ్మబడు చున్నవి

ఈ ధాన్యమును కొనేవారు హైద్రాబాదునందు అమ్మబడునట్టి చెడిపోయిన ఆహార ధాన్యములు, పప్పు దినుసులు, పశువులు లేక కోళ్ళ ఆహారమునకు మాత్రమే ఉపయోగించెదమని లిఖిత పూర్వకముగా వ్రాసి యివ్వవలెను.

13-1-61 శుక్రవారం గొప్పవేలం అమ్మకము

(1) సోమాజిగూడలో "లాల్ బంగ్లా" ఖాన్ మంజిల్ అని పిలువబడే ఒక అంతస్తు మరియు రెండంతస్తులబంగ్లా, అధునాతన సౌకర్యములన్నియు గలది. ఇందులో కొంత భాగమునకు రు. 400/- కిరాయి వచ్చుచున్నది, మిగతా పెద్దభాగంలో గృహాయజమాని నివసించుచున్నాడు. రిజిస్ట్రేషన్ సమయమున స్వాధీనము చేయబడును. ఇది ఉ. 10-0 గం. తుదివేలంలో అమ్మబడును.

(2) పాతాలిబండ మార్కెట్ వద్ద ఒకఅంతస్తు మరియు రెండస్తులపాక్కాటిన్ రూఫ్ గలది. సగభాగమునకు రు. 200/- కిరాయి వచ్చుచున్నది. మిగతాభాగము ఖాళీగా యున్నది. అది సా. 3-0 గం. తుదివేలంలో అమ్మబడును.

వివరములకు సంప్రదించండి:
మహమ్మద్, మహబూబ్.
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్ ప్రొప్రయిటర్, మదీనా ఆక్షన్‌హాల్

అమ్మకపు ప్రకటన

సెంట్రల్ చాందా డివిజన్, సౌత్ చాందా డివిజన్, రాజూరాబాద్ డివిజన్, ఈస్టు చాందా డివిజన్ మరియు వెస్టు చాందా డివిజన్ అడవులలోని టేకు ఆకు మరియు వన్య వృక్షముల అమ్మకమునకు ఏర్పాటు చేసిన 4-1-1961 తేదీని పొడిగించి 1-2-1961నుండి ప్రారంభించి దిగువ నుదాహరించిన క్రమము ప్రకారము ప్రతిరోజు ఉ॥11-0గం॥ మొదలు వెట్టబడును.

(1) సెంట్రల్ చాందాడివిజన్.
(2) సౌత్ చాందా డివిజన్.
(3) రాజూరాబాద్ డివిజన్.
(4) ఈస్టు చాందా డివిజన్.
(5) వెస్టు చాందా డివిజన్.

పైన పేర్కొనబడిన క్రమము ప్రకారము డివిజన్ వారీగా అమ్మకమునిర్వహించబడును, ఒకడివిజన్ అమ్మకము పూర్తయిన వెంటనే రెండవడివిజన్ అమ్మకము ప్రారంభించబడును. కాలుగుడువు మామూలుగా 3 సంవత్సరములు వుండును.

ఉద్దేశముగల పాటదారులు అమ్మకపు నిబంధనలు జహిర్ నామాలకొరకు సంబంధించిన డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్‌తో సంప్రదించవలెను.

డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
సెంట్రల్ చాందా డివిజన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
సౌత్ చాందా డివిజన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
ఈస్టు చాందా డివిజన్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
వెస్టు చాందా డివిజన్
సబ్-డివిజనల్ ఫారెస్టుఆఫీసరు
రాజూరా సబ్-డివిజన్, రాజూరా
చాందా తేది: 12-12-1960

సెంట్రల్ రైల్వే నోటీసు

ఛగ్‌వాన్ స్టేషను ఆధీనంలోని అక్లుజ్‌బాట్ ఏజన్సీద్వారా సాగుచున్న లోకల్ మరియు త్రూ బుకింగ్‌లకు చెందిన ఇన్ వర్డు మరియు బాట్ వర్డు సామాన్ల ట్రాఫిక్ 1961 జనవరి 1 నుండి తిరిగి ప్రకటించు వరకు నిలిపివేయబడును.

డిసెంబరు 26 సోమవారమునుండి 29 గురువారము వరకు ప్రతిరోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ

సంసారం

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, రేలంగి, లక్ష్మీకాంతం, సూర్యకాంతం

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్
(Nima)

4 వ సంయుక్త వారము

అంజలీ పిక్చర్స్:

ఋణానుబంధం

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ, గుమ్మడి, సూర్యకాంతం.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.

కమల్ ప్యారడైజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-0, 9-30.

మరియు

మార్కండేయ- వరంగల్
మోహన్- నిజామాబాద్

—ఈస్టుఇండియా విడుదల.

Trupix.

అజంతా సైకిళ్ళు

* గట్టిదనము,
* మన్నిక,
* సులభముగ నడుచుట,
* సరమైన ధరలు.

అన్నివిధముల అజంతా సైకిళ్ళు దొరుకుతాయి అయినవి.

తయారీచేయువారు:

బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీ

ఆఫీసు. ఉస్మాన్‌గంజ్ హైద్రాబాద్ ఫోన్: 4368. (ఆ-ప్ర)

ఫ్యాక్టరీ: మాస్‌రోడ్ నిజామాబాద్ ఫోన్: 177. (ఆ-ప్ర)

వివరములు తెలుసుకోండి.

(A. A.)

31-12-1960 శనివారము నుండి విడుదల

అద్భుతమైన అపరాధపరిశోధన గాథా చిత్రము.

నిగార్ స్టార్ ఫిల్మ్సు:

ఢిల్లీజంక్షన్

తా॥ షకిల, అజిత్, నిమి, మారుతి, మనోరమ, తిలోకి, మురాద్, టక్కు మరియు ప్రాణ్.

దర్శకత్వం: మహమ్మద్ హుసేన్. సంగీతం: కళ్యాణ్‌జీఆనంద్‌జీ.

లిబర్టీ బషీర్‌బాగ్. ప్రకాష్ మంగల్‌హాట్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

(Nima) —శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.